www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16
ప్రకాశం
గురువారం 17, ఆగస్టు 2017




పెళ్లికొడుకైన ఎమ్మెల్యే స్వామి

చాగొల్లుకు చెందిన లెక్చరర్ రాజేశ్వరితో తిరుమలలో వివాహం


కొండపి : కొండపి శాసనసభ్యుడు డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ఓ ఇంటి వారు కాబోతున్నారు. చాగొల్లు గ్రామానికి చెందిన లేళ్ల రాజేశ్వరితో ఆయన వివాహం పుణ్యక్షేత్రమైన తిరుమలలో గురువారం

మిగతా 15వ పేజీలో



నోళ్లు తెరిచిన బోర్లు

- బోరు బావులపై వీడని నిర్లక్ష్యం
- పశ్చిమప్రాంతంలో తవ్వి వదిలేసినవి 20వేలకు పైనే
- ఇష్టారాజ్యంగా తవ్వకం
- వాల్టా చట్టానికి తూట్లు
- పట్టించుకోని అధికారులు





కనిగిరి సమీపంలో తవ్వి వదిలేసిన బోరు

బోరు బావులపై అంతటా నిర్లక్ష్యం కొనసాగుతోంది. తవ్వి వదిలేసిన బోర్లను పూడ్చకపోవడంతో అవి నోళ్లు తెరుస్తున్నాయి. పసి ప్రాణాలను మింగేస్తున్నాయి. రాష్ట్రంలో ఇటీవల పలువురిని బోరు బావులు బలిగొన్నప్పటికీ అధికారుల్లో మాత్రం చలనం కరువైంది. దీంతో జిల్లాలో తవ్వి వదిలేసిన బోర్ల సంఖ్య పెరిగిపోతోంది. పశ్చిమప్రాంతంలోనే ఇటువంటివి 20వేలకు పైన ఉండటం ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలో గతంలో పలువురు చిన్నారులు బోరు బావులకు బలయ్యారు. అయినప్పటికీ అధికారుల నుంచి చర్యలు శూన్యమయ్యాయి.

- వివరాలు సెంటర్ స్ప్రెడ్‌లో..

నీటినీడలు

మోపాడు చెరువుకు ప్రత్యేక సప్లై చానల్ నిర్మాణం పూర్తిపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. దశాబ్దాల రైతుల కల కలగానే మిగిలిపోయే సూచనలు కన్పిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ కాలువ నిర్మాణానికి ఇప్పటి వరకూ వెచ్చించిన రూ. 8 కోట్లు వృథా కానున్నాయి. పద్నాలుగేళ్ల క్రితం ప్రారంభమైన పనులు నేటికీ పూర్తికాక పోగా, ముందు చేసిన పనులు శిథిలమవుతుండటం, తవ్విన కాలువ పూడిపోతుండటం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. మరో రూ. 1.50 కోట్లు ఖర్చు చేస్తే పనులు పూర్తయ్యే అవకాశం ఉండగా ఆదిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

- మోపాడు సప్లై చానల్ పూర్తిపై అనుమానాలు
- పద్నాలుగేళ్ల క్రితం ప్రారంభం
- రూ. 1.50 కోట్లకు లభించని మోక్షం
- పూడిపోతున్న పాత కాలువ
- పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో రైతులు

15 లో



అసంపూర్తిగా ఉన్న మోపాడు సప్లైచానల్



మట్టి విగ్రహం మహా శ్రేష్ఠం

- ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో పర్యావరణ హననం
- ప్రజల్లో పెరుగుతున్న చైతన్యం
- ఈ ఏడాది 5 అడుగుల మట్టి విగ్రహాలు తక్కువ ధరకే లభ్యం

2 లో

గ్రానైటు.. మారిన రూటు

- జోరుగా అక్రమ రవాణా
- ప్రభుత్వ ఖజానాకు గండి



7 లో



అప్‌గ్రేడ్ పోస్టులన్నీ పదోన్నతులతో భర్తీ

- ప్రభుత్వం ఉత్తర్వులు
- ఉపాధ్యాయ సంఘాల డిమాండ్‌కు సానుకూలత

16 లో

మట్టి విగ్రహం... మహాశ్రేష్ఠం

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలతో పర్యావరణం హననం

మట్టి విగ్రహాలపై ఏటేటా పెరుగుతున్న ప్రజా చైతన్యం

స్ఫూర్తినింపుతున్న కొన్ని సంస్థలు

ఈ ఏడాది 5 అడుగుల మట్టి విగ్రహాలు సైతం తక్కువ ధరకే లభ్యం



తయారవుతున్న మట్టి విగ్రహం

అసలు వినాయకచవితి పండుగ జరుపుకోవటంలోనే పర్యావరణం, ప్రకృతి పరిరక్షణ దాగి ఉన్నాయి. అందుకు గుర్తుగానే వినాయకుని పూజలో 21రకాల చెట్ల ఆకులతో పూజచేస్తాం. దీనినే ఏకవింశతి పత్రి పూజగా పిలుస్తాం. ప్రతి ఆకుకూ ఒక విశిష్టత ఉంది. ఒక ఆరోగ్య రక్షణ సుగుణం ఇమిడి ఉంది. రాను రాను మట్టి వినాయక విగ్రహాల స్థానంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు చేరాయి. అవి పర్యావరణానికి ఎంతో హాని చేస్తున్నాయి. ఇప్పటికే ఆ బొమ్మల తయారీకి వాడే వస్తువులతోపాటు రసాయనాల రంగులు కీడు చేస్తున్నాయి.

ప్రజల్లో చైతన్యం నింపేందుకు స్వచ్ఛంద సంస్థల కృషి

స్వచ్ఛంద సంస్థల కృషి క్రమేపి ఫలిస్తోందని చెప్పవచ్చు. కొన్నేళ్లుగా మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాల వాడకం పెరుగుతుండడమే ఇందుకు నిదర్శనం. వినాయకచవితి రోజున ఇంటిలో పూజించుకోవటానికి మట్టి విగ్రహాలను పలు స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా పంపిణీ చేయటం ఇటీవల చేస్తున్నాయి. గతేడాది వినాయకచవితి రోజున నగరంలోని వివిధ కూడళ్లలో స్వచ్ఛంద సేవా సంస్థలు వేలాది మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేసి ప్రజల్లో చైతన్య స్ఫూర్తిని నింపాయి. ఇళ్లలోనే కాకుండా దేవాలయ ప్రాంగణాల్లో, అపార్టుమెంట్లలో, పందిళ్లలో మట్టి వినాయక విగ్రహాల వాడకాన్ని ప్రోత్సహించి తద్వారా పర్యావరణ పరిరక్షణ చేసేందుకు సేవ్ ఫౌండేషన్, లయన్స్‌క్లబ్ ఆఫ్ ఒంగోలు ఉమెన్ సిటిజన్స్ సంయుక్తంగా 5 అడుగుల ఎత్తు ఉండే వినాయక విగ్రహాల తయారీని ఈ ఏడాది చేపట్టారు. వీటిని అతి తక్కువ ధరలకే పంపిణీ చేయనున్నారు. దీంతో ఈ ఏడాది చాలా చోట్ల పర్యావరణ గణపతి పూజలందుకోనున్నారు.

మట్టి బొమ్మల తయారీలో వాడే పదార్థాలన్నీ సహజమైనవే

చవితి రోజున మట్టితో చేసిన వినాయకుని పూజించటం ప్రకృతిపరంగా, శాస్త్రపరంగా మహాశ్రేష్ఠం. పూర్వకాలంలో ప్రతి ఊరిలో మట్టివినాయకులను తయారుచేసి అమ్మేవారు. కాలక్రమేణ రకరకాల రంగుల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వచ్చి చేరాయి. మట్టి వినాయకుడిని తయారు చేయటానికి ఎటువంటి రసాయన పదార్థాలను ఉపయోగించరు. కేవలం బంకమట్టిని జిగురు వచ్చేంత వరకు కాలితో బాగా తొక్కి ఆ మట్టిని వినాయకుని ఆకారంలో ఉండే ఒక అచ్చులో వేస్తే వినాయకుని మట్టి ప్రతిమ సిద్ధం అవుతుంది. ఇక పెద్ద సైజు విగ్రహాల తయారీలో బంకమట్టికి, ఇసుక, వరిగడ్డిని కలిపి దానితో కాళ్ల, చేతులు, తొండం మొదలైన భాగాలను విడివిడిగా చేస్తారు. అవసరమైన చోట వెదురుబద్దలను వాడుతూ బంకమట్టి వరి గడ్డి మిశ్రమంతో వినాయక విగ్రహాన్ని తయారు చేస్తారు. ఇందులో ఎటువంటి రసాయనాలు కలవవు. అందువల్ల ప్రకృతికి హాని కల గదు. ఈ విగ్రహాలు తేలికగా నీటిలో కరిగిపోతాయి.

-ఒంగోలు కల్చరల్

మట్టి విగ్రహం ఇలా..





విగ్రహం తయారీకి మట్టి కలుపుతున్న యువకుడు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

-మేడికొండ రచన, ప్రెసిడెంట్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఉమెన్ సిటిజన్స్



పర్యావరణాన్ని పరిరక్షించి మనం, మన ముందు తరాలు ఆరోగ్యకరమైన జీవనాన్ని గడిపేవిధంగా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఏటా పూజకు వాడుతున్న ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల పర్యావరణం త్వరగా దెబ్బతింటోంది. అందుకే మా క్లబ్ తరపున ఈ ఏడాది 5 అడుగుల మట్టి వినాయక విగ్రహాలను, 'సేవ్ ఫౌండేషన్' వారితో కలిసి తయారుచేసి అతి తక్కువ ధరకు పంపిణీ చేస్తున్నాం. అంతేకాకుండా ఇళ్లలో పూజించే చిన్న ప్రతిమలను సైతం ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకుని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి. మట్టి విగ్రహాలు కావల్సిన వారు ఒంగోలు నిర్మల్ నగర్‌లో కార్యాలయంలో సంప్రదించవచ్చు.

పుదీనా.. ఆరోగ్యానికి దివ్య ఔషధం

దంతాల తెల్లదనానికి ఉపయోగం

ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుంది

అద్దంకిటౌన్ : వంటలను ఘుమఘుమలాడించే సువాసనతో పాటు నోటికి కమ్మని రుచిని అందించే పుదీనాకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. వంటలకు మాత్రమే పరిమితం కాకుండా వివిధ రకాల జబ్బులను నివారించే దివ్య ఔషధంగానూ పనిచేస్తోంది. కూరల్లో వేసుకునే వివిధ ఆకుల్లో పుదీనాకు ప్రత్యేక గుణాలు ఉన్నాయని అప్పట్లోనే గ్రీకు, రోమన్ చరిత్రకారులు మొదటిసారి గుర్తించారు. రోమన్లు సువాసన కోసం పుదీనాను వంటల్లో ఉపయోగించడమే కాకుండా దాని రసంతో ఆహ్లాదాన్ని పొందేవారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తికి ఈ ఆకులు ఎక్కువ మేలు చేస్తాయని వారి నమ్మకం. ఏథేన్స్ దేశ ప్రజలు తమ శరీరం నుంచి వస్తున్న చెమట వాసనను నివారించేందుకు పుదీనా రసాన్ని స్ప్రేగా ఉపయోగించేవారట.



ప్రత్యేకతలు

పుదీనాలో ఎన్నో పోషకాలు ఉన్నాయి. దాని ఆకులు శరీరంలోని హానిచేసే క్రిములను నాశనం చేసేందుకు యాంటీసెప్టిక్‌గా పని చేస్తాయని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. దీనిలోని మెంథాల్‌ను తల, గొంతు నొప్పి, రుమాటిక్ నొప్పుల నివారణకు ఔషధంగా ఉపయోగిస్తున్నారు.

దుర్వాసనకు చెక్

పుదీనా ఆకులు కలిపిన నీటిని పుక్కిలించి ఉమ్మితే నోటి నుంచి వచ్చే దుర్వాసనను నివారించవచ్చు. వీటి ఆకులు నమిలితే పళ్ల చిగుళ్లు గట్టిపడటమే కాకుండా చిగుళ్లకు సంబంధించి వ్యాధులను అరికట్టవచ్చు.



లాభాలు

పుదీనా టీలో కొంచెం తేనె కలుపుకుని తాగితే అజీర్ణం కాని పదార్థాలు సులువుగా జీర్ణమవుతాయి.

కడుపునొప్పితో బాధపడుతున్న వారు మరిగించిన పాలలో పుదీనా ఆకులను వేసి పంచదార కలిపి తాగితే ఫలితం ఉంటుంది.

వేడి వేడి పుదీనా టీ తాగితే గొంతు ఇన్‌ఫెక్షన్ తగ్గుతుంది.

పుదీనా ఆకుల రసాన్ని రోజూ రెండు స్పూన్లు తేనెలో కలిపి పిల్ల లకు తాగిస్తే కడుపులో ఉన్న నులిపురుగులు చనిపోతాయి.

షుగర్ వ్యాధిగ్రస్థులు పుదీనా ఆకులను ఆహారంలో అప్పుడప్పుడు తీసుకుంటే బిటాకే రోటిన్లు అందుతాయి.

విటమిన్లు..

పుదీనా ఆకులలో సుమారు 5,480 మైక్రోగ్రాముల విటమిన్లు జిటా కెరోటిన్ రూపంలో ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు. కాల్షియం 200, గంధకం 0.84, భాస్వరం 0.62, మెగ్నీషియం 60, ఇనుము 15.6 మిల్లీ గ్రాములలో లభిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. విటమిన్ సీ 33 మిల్లీగ్రాములు ఉంటుంది. ఆకుల్లో ఉన్న పీచు పదార్థాలు మాంసకృత్తులను సులభంగా జీర్ణం చేస్తాయి.

అక్కా చెల్లెలు.. పతకాల ధీరులు

ఒకరు కడప, మరొకరు సికింద్రాబాద్ స్పోర్ట్సు స్కూల్లో విద్యాభ్యాసం

జిమ్నాస్టిక్, అథ్లెటిక్స్ పోటీల్లో పలు మెడల్స్ కైవసం

పెద్దనల్లకాల్వ గ్రామ ప్రతిష్ఠను ఇనుమడింపజేస్తున్న బంగారు తల్లులు



రంగ జయ చౌదరి

మారుమూల గ్రామం... పెద్దగా నాగరికత కూడా తెలియదు. అందునా అమ్మాయిలంటే కట్టుబాట్లు ఎక్కువే. అలాంటి పల్లె వాతావరణం నుంచి ఇద్దరు అక్కచెల్లెలు పలు క్రీడల్లో పతకాల పంట పండిస్తున్నారు. పోటీలు ఎక్కడ నిర్వహించినా పతకాలు వారి మెడలో అలంకృతమవుతాయి. అక్క రంగర్ఝూన్సీ చౌదరి అథ్లెటిక్స్‌లో, చెల్లెలు రంగజయచౌదరి రితమిక్ జిమ్నాస్టిక్‌లో బంగారు, వెండి, కాంస్య పతకాలు మొత్తమ్మీద 16 గెలుచుకున్నారు.

కంభం : మండలంలోని పెద్దనల్లకాల్వకు చెందిన అక్కాచెల్లెళ్లలో ఒకరు తెలంగాణలో మరొకరు నవ్యాంధ్రలో పలు క్రీడల్లో పతకాల పంటను పండిస్తున్నారు. చెల్లెలు రంగజయచౌదరి కడప జిల్లాలోని స్పోర్ట్స్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నారు. అండర్ 14 విభాగంలో రితమిక్ జిమ్నాస్టిక్ పోటీల్లో ఇప్పటి వరకు మొత్తం 10 మెడల్స్ సాధించగా అందులో 5 గోల్డ్ మెడల్స్, 3 వెండి, 2 కాంస్య పతకాలు సాధించారు. ఈ నెల 13న కాకినాడలో జరిగిన రాష్ట్ర రితమిక్ జిమ్నాస్టిక్ పోటీలో పాల్గొన్న రంగజయచౌదరి రెండు బంగారు, ఒక కాంస్యం, ఒక వెండి పతకాలు దక్కించుకున్నారు. అంటే ఆమె పాల్గొన్న నాలుగుపోటీల్లో నాలుగు పతకాలు సాధించి మన్ననలు అందుకున్నారు.

అలాగే తెలంగాణలోని సికింద్రాబాద్ స్పోర్ట్స్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న ఆమె అక్క రంగర్ఝూన్సీ చౌదరి ఇప్పటి వరకు 16 పతకాలు సాధించారు. అం దులో 10 గోల్డ్, 2 రజతం, 4 కాంస్య పతకాలు ఉన్నాయి. కాగా ఈనెల 12, 13వ తేదీల్లో హైదరాబాద్ గచ్చిబౌలీ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 200 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన కాకర్ల హరిష్మా చౌదరి కూడా అండర్ 16 విభాగంలో ఒక కాంస్య పతకం దక్కించుకున్నారు. గతంలో ఈ అమ్మాయి ఒక రజతం, ఒక కాంస్య పతకాలు సాధించారు. అలా వీరు తమ జన్మస్థలమైన పెద్దనల్లకాల్వకు పేరు ప్రఖ్యాతలు తెస్తుండడంపై రంగజయ చౌదరి, రంగర్ఝూన్సీ చౌదరిల గురువు, తండ్రి అయిన బొట్ల రంగనాయకులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



రంగర్ఝూన్సీ చౌదరి

గ్రానైట్ క్వారీ యజమానుల మధ్య వివాదం

- ఓ వ్యాపారి ఆత్మహత్య
- ఆలస్యంగా వెలుగులోకి మరణ వాంగ్మూలం
- దర్యాప్తునకు ఎస్పీ ఆదేశం

ఒంగోలు క్రైం : గ్రానైట్ క్వారీ యజమానుల మధ్య నగదు లావాదేవీల్లో జరిగిన వివాదం ఓ వ్యాపారి ఆత్మహత్యకు దారితీసింది. రావాల్సిన అప్పులు, చెల్లించాల్సిన బకాయిలు కోట్ల రూపాయలకు చేరడంతో మనస్తాపం చెంది ఉరేసుకున్నాడు. మార్చి 2వ తుదీర జరిగిన ఉదంతం ఒక్కసారిగా మలుపు తిరిగింది. ఆత్మహత్యకు పాల్పడిన వ్యాపారి కుటుంబ సభ్యులు ఆయన రాసిన మరణవాంగ్మూలాన్ని బయటికి తీసి ఎస్పీ సత్యఏసుబాబును ఈనెల మొదటి వారంలో కలిశారు. ఆయన ఆత్మహత్య కారణం ఇద్దరు గ్రానైట్ వ్యాపారులని మరణవాగ్మూలంలో పేర్కొనడంతో మరింత చర్చనీయాంశమైంది. మార్చి 2వ తేదీన ఒంగోలులో పూర్ణిమా రెసిడెన్సీ యజమాని పోలిశెట్టి సుబ్బరత్నం సాయిబాబాగుడి సమీపంలో తన నివాసంలో ఉరేసుకున్నాడు. అప్పట్లో మూడురోజుల పాటు ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం చేయకుండానే అయన కుమార్తెలు ఇతర దేశాలనుంచి వచ్చేంతవరకు ఉంచారు. ఆ సమయంలో మిగిలిన గ్రానైట్ వ్యాపారులకు మృతుడి బంధువులకు కొంత చర్చలు జరిగినప్పటికి ఆసమయంలో ఓ ప్రజాప్రతినిధి తనయుడు జోక్యమేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు.

వ్యాపారి మరణ వాంగ్మూలం...

"నాచావుకు ఇద్దరు గ్రానైట్ వ్యాపారులు కారణం" అంటూ ఆత్మహత్యకు పాల్పడిన పోలిశెట్టి సుబ్బరత్నం మరణ వాంగ్మూలంలో పేర్కొన్నారు. గతంలో గ్రానైట్ క్వారీ విషయంలో వ్యాపారుల మధ్య వివాదాలు వచ్చినప్పుడు తానే దగ్గరుండి ఒక భాగస్వామిని లెక్కలు చూసి బయటకు పంపించానని పేర్కొన్నాడు. అనంతరం తన విషయంలో ఇరువురు పలుకుబడి గల వ్యాపారులు తనను బయటకు నెట్టే ప్రయత్నంలో భాగంగా అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశారని, దీంతో ఒక రాజకీయ పార్టీ నాయకుడు, ఇరువురు గ్రానైట్ వ్యాపారులు మధ్యవర్తిత్వంతో తనకు రూ.15కోట్లు నగదు రావాలని, రాజీ పద్ధతిలో అప్పట్లో ఆ ఇద్దరు వ్యాపారులు ప్రాంసరీ నోట్లు కూడా రాసిచ్చినట్లు సూసైడ్ నోట్‌లో తెలిపాడు. తన భార్య అనారోగ్యంపాలై మృతి చెందడం, ఇరువురు కుమార్తెలు ఇతర ప్రాంతాలలో నివాసం ఉండడంతో తన వద్ద డ్రైవర్‌గా పనిచేసే వ్యక్తిపై ఆధారపడి జీవనం చేస్తున్నానని, కాలక్రమేణ ఆనోట్లు కనిపించక పోవడం నాకు నగదు ఇవ్వాల్సిన గ్రానైట్ వ్యాపారులు కాలయాపన చేయడం, నేను అప్పులు ఇవ్వాల్సిన వారు ఒత్తిడి తేవడం మొదలైందని దీంతో నేను ఆత్మహత్యకు పాల్పడుతున్నానని పేర్కొన్నాడు.

ఎస్పీని కలిసిన మృతుడి కుమార్తెలు

అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన ఒంగోలు వన్‌టౌన్ పోలీసులు మూసివేసే దశలో సుబ్బరత్నం కుమార్తెలు మాధురి, మంజుల ఎస్పీని కలిశారు. తన తండ్రి మృతి చెందినప్పుడు రాసిన మరణ వాంగ్మూలాన్ని అందజేసి న్యాయం చేయాలని కోరారు. దీంతో కేసు మలుపు తిరిగింది. కేసును తీసివేసేదిశలో ఉన్న పోలీసులకు తిరిగి దర్యాప్తు చేయాలని ఎస్పీ ఆదేశించడంతో వన్‌టౌన్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మృతుడి కుమార్తెలు ఇచ్చిన మరణవాంగ్మూలం ఆధారంగా దర్యాప్తు ప్రారంభించి సూసైడ్ నోట్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపాల్సి ఉంది. అనంతరం రాజీ యత్నం చేసిన వారిని కూడా విచారించి కేసులో నిజానిజాలు బయటకు తీయాల్సి ఉంది.

చట్టప్రకారం దర్యాప్తు చేస్తాం ...

చట్టపరిధిలో తాము దర్యాప్తు చేస్తామని ఒంగోలు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ వై.రామారావు తెలిపారు. మరణ వాంగ్మూలంలో పేర్కొన్న విషయాలపై కూలంకషంగా దర్యాప్తు చేస్తామని, ఆమరణ వాగ్మూలం మృతుడు రాశారా లేదా అనే నిర్ధారణ కూడా చేసుకోవాల్సి ఉందన్నారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య



నాగూర్‌వళి మృతదేహం

కంభం: మనస్థాపంతో ఓ యువకుడు ఆత్మహత్యచేసుకున్న సంఘటన బుధవారం తెల్లవారుజామున కంభంలో జరిగింది. యస్.ఐ రామానాయక్ కథనం ప్రకారం పట్టణంలోని సంగావీధిలో పూల వ్యాపారం చేస్తూ జీవిస్తున్న షేక్ నాగూర్‌వళి (22) ఏడాది క్రితం ఖాశింబీ అనే యువతిని ప్రేమించి పెద్దల అంగీకారంతో వివాహం చేసుకున్నాడు. అయితే ఇటీవల నాగూర్‌వలి సన్నిహితులు కొందరు తను ప్రేమించి వివాహం చేసుకున్న భార్య ప్రవర్తనపై చులకనగా మాట్లాడుతుండడంతో మనస్థాపం చెందిన నాగూర్‌వళి బుధవారం తెల్లవారుజామున 2గంటల సమయంలో భార్య ఖాశింబీ బాత్ రూంకు వెళ్ళిన సమయంలో ఇంట్లో దూలానికి ఉరివేసుకున్నాడు. ఖాశింబి బాత్‌రూం నుంచి వచ్చి చూడగానే దూలానికి ఉరివేసుకుని వేలాడుతున్న భర్తను రక్షించేందుకు ప్రయత్నించి చేతకాక బయటకు పరుగెత్తి ఏడుస్తూ బిగ్గరగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి దూలానికి వేలాడుతున్న నాగూర్‌వళిని కిందకు దించారు. అప్పటికే నాగూర్‌వళి మరణించాడు. ఎస్‌ఐ కేసు నమోదు చేశారు.

కొర్లమడుగులో చోరీ - రూ.2.05 లక్షలు అపహరణ

దర్శి : మండలంలోని కొర్లమడుగులో కోట్ల రమణారెడ్డి ఇంటిలో చోరీ జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. ఆయన నూతన గృహ నిర్మాణం కోసం రూ.2.05లక్షల నగదు నివాసం ఉంటున్న ఇంటిలో దాచుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో ఎవరు లేని సమయంలో తలుపులు తీసి నగదు అపహరించారు. రమణారెడ్డి మంగళవారం నగదు కోసం పెట్టె వద్దకు వెళ్ళగా ఖాళీగా ఉంది. సొమ్ము అపహరణకు గురి అయిందన్న విషయం తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్శి ఎస్‌ఐ ఎం.సుబ్రమణ్యం సంఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

16 మంది నిందితులకు జైలుశిక్ష

దర్శి : మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 16 మంది నిందితులకు దర్శి ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ పి. శ్రీనివాసరావు జైలుశిక్ష, జరిమానా విధించారు. నిందితులలో ఒకరికి 15 రోజులు, ఇరువురికి 10రోజులు, ఇరువురికి 7రోజులు, ఒకరికి 6 రోజులు, 9 మందికి 5 రోజులు, ఒకరికి 4 రోజులు జైలుశిక్ష, ఒక్కొక్కరికి రూ.100లు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయము
ఒంగోలు, ప్రకాశం జిల్లా.
ఆర్.సి.నెం. స్పెషల్ /E2/2017 తేది : 16-08-2017
అడ్మిషన్ నోటిఫికేషన్
శ్రీయుత కమీషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ఆంధ్రప్రదేశ్, అమరావతి వారి ఆదేశాల మేరకు 2017-18 విద్యా సంవత్సరమునకు గాను మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్స్ (స్త్రీ) ట్రైనింగ్ కోర్సుకు ప్రకాశం జిల్లా, ఒంగోలు నందు ఉన్న వివిధ ప్రైవేట్ మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్స్ (స్త్రీ) ట్రైనింగ్ కళాశాలలకు మహిళా అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ నందు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు ఆన్‌లైన్ నందు సమర్పించుటకు ఆఖరు తేది. **21-08-2017.** రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించుటకు మరియు పూర్తి చేసిన దరఖాస్తులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వారి కార్యాలయము, ఒంగోలు నందు సమర్పించుటకు ఆఖరు తేది. **04-09-2017.** దీనికి సంబంధించిన పూర్తి వివరములను కమీషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, అమరావతి వారి అధికార వెబ్ సైట్ http://cfw.ap.nic.in నుండి పొందగలరు.
సం/- డా॥ **జె. యాస్మిన్,** జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి, ప్రకాశం జిల్లా, ఒంగోలు



సిలిండర్లను సీజ్ చేస్తున్న అధికారులు

గ్యాస్‌సిలిండర్ల సీజ్

ఒంగోలు క్రైం : అక్రమంగా నిల్వ ఉంచిన 20 గ్యాస్ సిలిండర్లను విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్ అదికారులు సీజ్ చేశారు. బుధవారం నగరంలోని ఏనుగు చెట్టువద్ద నిర్వహిస్తున్న ప్రమీలా క్యాటరింగ్‌లో 20 గ్యాస్ సిలిండర్లు అక్రమంగా నిల్వ ఉంచారన్న సమాచారం అందుకున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ ఇన్‌స్పెక్టర్ బి.టి. నాయక్ ఆధ్వర్యంలో 15 ఇండేన్ గ్యాస్, 5 హెచ్.పి గ్యాస్ సిలిండర్లను సీజ్ చేశారు. అయన వెంట ఎస్సై వెంకట్రావు, డీటీ బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

బాల్య వివాహం అడ్డగింత

ధర్మవరం(అద్దంకి రూరల్): చైల్డ్‌లైన్‌కు వచ్చిన సమాచారం మేరకు బుధవారం మండలంలోని ధర్మవరం గ్రామం ఎస్సీ కాలనీలో జరుగుతున్న బాల్య వివాహాన్ని చైల్డ్‌లైన్ ప్రతినిధి బి.ప్రసాద్ అడ్డగించారు. 18 సంవత్సరాలు నిండకుండా ఆడపిల్లలకు వివాహం చేయకూడదని వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అంగన్ వాడీ సూపర్‌వైజర్ ఇ.రాణి, కానిస్టేబుల్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలు

కురిచేడు : రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలు అయిన సంఘటన బుధవారం కురిచేడు పొట్లపాడు రోడ్డులో జరిగింది. వినుకొండకు చెందిన వేముల లక్ష్మయ్య, పిచ్చమ్మలు కనిగిరి నుంచి వినుకొండకు తమ ద్విచక్ర వాహనంపై వెళుతున్నారు. కురిచేడు మండలం పడమర గంగవరం గ్రామానికి చెందిన గాజుల సత్యనారాయణ కురిచేడు నుంచి ద్విచక్ర వాహనంపై స్వగ్రామం వెళుతున్నారు. కురిచేడు పొట్లపాడు రోడ్డులో వేపచెట్టు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. లక్ష్మయ్యకు కుడి కాలు విరిగింది. తలకు గాయాలు అయ్యాయి. పిచ్చమ్మకు కుడికాలు విరిగింది. వీరిని వినుకొండలోని ప్రభుత్వ వైద్యశాలకు 108లో తరలించారు. గాయాలైన గాజుల సత్యనారాయణకు కురిచేడులోని ప్రైవేటు వైద్యశాలలో చేర్పించి చికిత్స చేయించారు.

చిన్నారి హత్యకేసులో నిందితుడు కోటప్పకొండ అడవుల్లో



షియోని కుమారి (ఫైల్‌ఫోటో)

కనిగిరి : చిన్నారీ షియోని కుమారి హత్య కేసులో హంతకుడు ఆచూకీ కోసం పోలీసులు గాలింపు ముమ్మరంగా సాగుతోంది. తాజాగా హంతకుడు గంటూరు జిల్లా కోటప్పకొండ అటవీ ప్రాంతంలో తలదాచుకున్నట్లు సమాచారం ఉండగా పోలీసు బృందాలు హంతకుడి కోసం అడవుల్లో గాలింపు జరుపుతున్నారు. హంతకుడు దొంగతనాలు చేసేవాడు కావటంతో తెలివిగా ఆచూకి బయట పడుతుందని సెల్‌ఫోన్ వినియోగించడం లేదు. దీంతో పోలీసులకు హంతకుడు ఆచూకీ కనుగొనడం ఇబ్బందిగా మారింది. నెల్లూరు జిల్లాకు చెందిన బ్రహ్మయ్య, పుష్పలు మండలంలోని కోదండరామపురంలో ఓ రైతు పొలంలో కూలీ పనులకు రాగా వీరి కుమార్తై చిన్నారి షియోని కుమారి అనారోగ్యానికి గురికాగా జూలై 20న పెద యిర్లపాడు ఓ ఆర్‌ఎంపీ వైద్యుని వద్దకు తీసుక రావడం, అక్కడ షియోనికుమారి కిడ్నాప్ గురై ఆపై హత్య గావింపబడిన విషయం తెలిసిందే. ఎస్పీ సీరియస్‌గా తీసుకోవటంతో పోలీసులు గాలింపు జరుగుతోంది. కనిగిరి సీఐ ఎం సుబ్బారావు ఆధ్వర్యంలో కనిగిరి, పామూరు పోలీసు సర్కిల్ పరిధిలోని పోలీసులతో బృందాలు ఏర్పాటు చేశారు. హంతకుడు గతంలో దొంగతనాలు చేసే వాడు కావటంతో అటవీ ప్రాంతాల్లోని తండాల్లో తలదాచుకునే అలవాటు ఉందని, పరి,చయాలు కూడా ఉండటంతో అటవీ ప్రాంతంలో తలదాచుకున్నట్లు తెలిసింది. అటవీ ప్రాంతంలో ఎక్కడున్నాడో సమాచారం పోలీసులకు అందినట్లు సమాచారం. రెండు,మూడు రోజులో హంతకుడు పట్టుబడే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

వ్యాపారిపై దాడి కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్



నిందితులతో సీఐ సూర్యనారాయణ

చీరాలటౌన్ : కూరగాయల వ్యాపారిపై దాడి చేసి అతని వద్ద నగదు లాక్కొని పరారీ అయిన కేసులో ఇద్దరు నిందితులను మంగళవారం రాత్రి చీరాల సీఐ వి.సూర్యనారాయణ అరెస్ట్ చేశారు. చీరాల వైకుంఠపురానికి చెందిన కూరగాయలవ్యాపారి ఇటీవల తెల్లవారుజామున మార్కెట్‌కు వస్తుండగా ఫైర్‌స్టేషన్ వద్ద ఆగంతకులు కొందరు ఆటకాయించి అతనినోట్లో గుడ్డలు కుక్కి రూ.4,500లు లాక్కొని పరారీ అయ్యారు. ఈ కేసులో మీసాల ప్రసాద్, అక్కల యుగంధర్‌రెడ్డి అనే ఇద్దరిని చీరాల దండుబాట ఎఫ్‌సీఐ గోడౌన్స్ వద్ద సీఐ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది అరెస్టు చేశారు. వీరి వద్ద నుండి రూ.2వేలు స్వాధీనపరచుకున్నట్లు పోలీసులు తెలిపారు.

భార్య ఆత్మహత్యాయత్నం

చీరాలటౌన్ : నిత్యం వేధిస్తున్న భర్త కారణంగా ఒక భార్య ఆత్మహత్యకు యత్నించిన సంఘటన వేటపాలెం పరిధిలోని శారదాకాలనీలో మంగళవారం జరిగింది. చీరాల అవుట్‌పోస్ట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శారదాకాలనీకి చెందిన చిన్నబ్బాయి తన భార్య జ్ఞానేశ్వరిను నిత్యం డబ్బులు ఇవ్వాలని వేధించేవాడు. అతను పెట్టే గృహహింస భరించలేక మంగళవారం ఆమె ఇంట్లో ఉన్న ఎలుకల మందు తిని ఆత్మహత్యకు యత్నించింది. బంధువులు ఆమెను వెంటనే చీరాల ఏరియా వైద్యశాలకు తరలించి ప్రాణాలు కాపాడారు. అవుట్‌పోస్ట్ పోలీసులు బాధితురాలి నుండి వివరాలు నమోదు చేసుకున్నారు.

మీ సేవలో... ఆంధ్రజ్యోతి
అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న
ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!
అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లలో ఏ నెంబరుకైనా
ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి
మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు,
పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న
యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు.
మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.
ఫోన్ నెంబర్లు :
బ్రాంచి మేనేజరు : 9985411481
ఏ.సి.యం. (సర్క్యులేషన్) : 9985411484

22న కంభం మండల సర్వసభ్య సమావేశం

కంభం : మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 22న ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాయలంలో ఎంపీపీ కొత్తపల్లి జ్యోతి అధ్యక్షతన జరుగుతుందని ఇన్‌చార్జ్ ఎంపీడీవో నేతాజీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీరాజ్, జాతీయ ఉపాధిహామీ పథకం, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యాశాఖ, విద్యుత్ శాఖ, ఇరిగేషన్ శాఖల సమస్యలపై చర్చించనున్నట్టు చెప్పారు. అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

నీరంతా వృథా

- రామన్నకతువ నుంచి పోతున్న వైనం
- పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు



రామన్నకతువ నుంచి వృథాగా పోతున్న నీరు



కాలువల నుంచి పక్కదారి పడుతున్న నీరు

రాచర్ల : మండలంలోని చినగానిపల్లె సమీపంలో నిర్మిస్తున్న రామన్నకతువ ప్రాజెక్ట్ నుంచి మూడు రోజులుగా నీరు వృథాగా పోతోంది. ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప నివారణపై చర్యలపై దృష్టిపెట్టడం లేదు.

నల్లమల అటవీ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు నెమలిగుండానికి వస్తున్న నీరు కాలువ ద్వారా రామన్నకతువకు చేరుతోంది. రామన్నకతువ పనులు ఇప్పటికే 70 శాతం పూర్తికాగా మిగిలిన 30 శాతం మందకొడిగా సాగుతున్నాయి. మట్టికట్ట పనులు సగం కాగా కాంక్రీటు పనులు పూర్తి కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో రామన్నకతువ ప్రాజెక్టుకు ఇప్పటికే 0.02 టీఎంసీల నీరు చేరింది. ఈ ప్రవాహం పెరగడంతో కాంక్రీటు పనుల దగ్గర నుంచి ఈ నీరు కిందికి జారుతోంది. ఈ నీరు ఆకవీడు, ఆరవీటికోట వెళితే ఆ గ్రామాల్లో చెరవులు నిండేవి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరంతా పక్కదారి పడుతోంది. ఆరవీటికోట, ఆకవీడు గ్రామాలకు చెందిన చెరువులకు సంబంధించి 800 ఎకరాల సాగు భూములు ఉన్నాయి. ఈ చెరువులు నిండితే ఆరుతడి పంటలకు నీరు అందడంతో పాటు, తాగునీటి సమస్య తీరేది. ఎవరూ పట్టించుకోకపోవడంతో ఈ రెండు గ్రామాల భూములు ఎడారిగా మారాయి. ఇప్పటికే ఆకవీడు పంచాయతీ పరిధిలోని ఆకవీడుతోపాటు ఆరవీటికోట, కొత్తూరు గ్రామాల్లో తాగునీరు లేక సంవత్సరం నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. రామన్నకతువ నుంచి వచ్చే నీరు ఈచెరువులకు కాలువల ద్వారా మళ్లిస్తే సమస్య తీరుతుందని గ్రామస్థులు చెబుతున్నారు. మండల స్థాయి అధికారులు కూడా దీనిపై దృష్టి సారించడం లేదు. ఈ విషయంపై ఆకవీడు సర్పంచ్ సూరా రామలక్ష్మమ్మ మాట్లాడుతూ గత సంవత్సరం ఎమ్మెల్యే సహకారంతో ఆకవీడు సప్లై చానల్ కాలువను బాగుచేయడం జరిగిందని, మళ్లీ రామన్నకతువ పనులు చేస్తున్న నేపథ్యంలో తురకవానిచెరువుకు వచ్చే కాలువ పూడిపోయిందన్నారు. ఇప్పటికైనా ప్రాజెక్టు ఇరిగేషన్ అధికారులు స్పందించి కాలువలు బాగు చేసినట్లయితే పంచాయతీలోని మూడు చెరువులు నిండుతాయని, లేనిపక్షంలో ఉద్యమిస్తామన్నారు.

అన్నాకు మద్దతుగా రాజీనామాలు

కంభం : కంభం పట్టణానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు టీడీపీకి రాజీనామా చేసినందుకు ఆయనకు మద్దతుగా తాము పార్టీని వీడినట్టు ఖాదర్‌వలి తెలిపారు. రాంబాబుకు పార్టీలో సముచిత స్థానం కల్పించకపోవడం అన్యాయమన్నారు. పార్టీ సభ్యత్వాలు అధికంగా చేసినా ఆయనను అధిష్టానం పట్టించుకోలేదని, కార్యకర్తలకు కూడా అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. తనతోపాటు మరో 50 మంది కార్యకర్తలు రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు.

ముందంజలో కోటయ్య గౌడ్

గిద్దలూరు : తిరుపతిలో రెండు రోజులుగా జరుగుతున్న ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో గిద్దలూరుకు చెందిన క్రీడాకారుడు కంచర్ల కోటయ్యగౌడ్ సింగిల్స్, డబుల్స్ విభాగంలో ముందంజలో ఉన్నాడు. 55 ప్లస్ ఏజ్ గ్రూపులో జరిగిన క్వాలిఫైడ్ రౌండ్స్‌లో చెన్నైకి చెందిన పున్నాచిపై 8-3, ముంబైకి చెందిన అనీల్‌బవాస్కర్‌పై 8-3 స్కోరు తేడాతో కోటయ్య గౌడ్ గెలిచి మెయిన్ డ్రాకు ఎంపికయ్యాడు. మెయిన్ డ్రాలో హైదరాబాద్‌కు చెందిన సత్యానారాయణ సింగ్‌ను 6-0, 6-4 సెట్ల తేడాతో ఓడించాడు. అలాగే డబుల్స్ విభాగంలో మచిలీపట్నంకు చెందిన రమేష్‌నాయుడుతో కలిసి ఒడిశా క్రీడాకారులతో ఆడిన తొలి మ్యాచ్‌లో విజయం సాధించాడు. మొత్తం మీద టోర్నమెంట్‌లో బుధవారం సాయంత్రం వరకు జరిగిన మ్యాచ్‌లలో ముందంజలో ఉన్నాడు.

హద్దురాళ్ల పెకిలింపు

బేస్తవారపేట : మండలంలోని పూసలపాడు రెవెన్యూ పరిధిలోని చెట్టిచెర్ల స్టేట్ హైవే రోడ్డు వెంబడి సర్వే నెంబర్ 42లో 4.50 ఎకారల్లో ప్రభుత్వ అనుమతి లేకుండ అక్రమంగా ప్లాట్లు వేయడంపై ప్యూర్ పీపుల్స్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు తోటకూరి దివాకర్ టౌన్ ప్లానింగ్ కమిషనర్ ఫిర్యాదు చేశారు. దీంతో 42వ సర్వే నెంబరులో ప్లాట్లకు రిజిష్టర్ చేయరాదని, అందులోని ప్లాట్లకు వేసిన బండరాళ్లను పెకిలించిలని జిల్లా అధికారుల నుంచి ఉత్తర్వులు అందాయి. బుధవారం గ్రామ కార్యాదర్శి శంకరరెడ్డి, సర్పంచ్ తిగిరెడ్డి భూపాల్‌రెడ్డి వెళ్లి రాళ్లను తీయించారు. అక్రమంగా వెంచర్లు వేసిన వారిపై చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

జిల్లా ఉత్తమ విద్యార్థులకు అభినందనలు

కొమరోలు : కొమరోలులోని ఎస్‌బీఎన్‌ఆర్‌ఎం ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో గత విద్యాసంవత్సరంలో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 10/10 గ్రేడ్ పాయింట్లు సాధించిన విద్యార్థులు ఎ.శివకుమార్‌రెడ్డి, పి.నాగశేషారెడ్డిలకు జిల్లా ఉత్తమ విద్యార్థులుగా అధికారులు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరిం చుకుని ఆగస్టు 15న ఒంగోలులోని సభా ప్రాంగణంలో మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ, జిల్లాకలెక్టర్ వినయ్‌చంద్ చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లు, ట్యాబ్‌లను అందించారు. అలాగే బీసీ బాలుర వసతి గృహంలో ఉంటూ నాగశేషారెడ్డి, శివకుమార్‌రెడ్డిలు విద్యను అభ్యసించడంతో జిల్లా ఉత్తమ బీసీ సంక్షేమ శాఖ అధికారిగా కొమరోలుకు చెందిన సంక్షేమ శాఖ అధికారి సోమశేఖర్‌కు కూడా అవార్డును పొందారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి, హెచ్‌ఎం సుబ్బారెడ్డి అభినందించారు.

గౌతులచ్చన్నకు ఘననివాళులు

గిద్దలూరు : స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతులచ్చన్న 108వ జయంతి సందర్భంగా బుధవారం గిద్దలూరు గౌఢ సంఘ ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గౌఢ సంఘ అధ్యక్షుడు డాక్టర్ జేవీ నారాయణ, యువజన సంఘ అధ్యక్షుడు పి.రవికుమార్‌రెడ్డి, కార్యదర్శి బాలరంగయ్య తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా నగదు అందజేత

కొమరోలు : మండలంలోని ఇడమకల్లు గ్రామానికి చెందిన గోపవరపు సుబ్రమణ్యం ప్రమాదవశాత్తు మంగళవారం మృతిచెందాడు. అతను చంద్రన్న బీమా సభ్యుడై ఉన్నందున భార్య మహాలక్ష్మికి బీమా నగదు రూ. 5 వేలును సర్పంచ్ ఎం.రాజేశ్వరి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో బీమా మిత్ర అరుణ పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

కొమరోలు : దాతలు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగపరచుకుని విద్యార్థులు చక్కగా చదవుకోవాలని రాజుపాలెం ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ శ్రీలక్ష్మి కోరారు. రాజుపాలెం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 60 మంది విద్యార్థులకు రాజుపాలెం సాంఘిక సేవాసంస్థ ఆధ్వర్యంలో బుధవారం బూట్లను, సాక్సులను పంపిణీ చేశారు.

పెన్నుల పంపిణీ

గిద్దలూరు : పట్టణంలోని బాలసదనం హాస్టల్‌లోని అనాథ బాలికలకు యువ ప్రగతిపథం స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షుడు సయ్యాద్ ఫరూఖ్, కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి తదితరులు బుధవారం పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేశారు.

ఆహారం అందజేత

గిద్దలూరు : పట్టణంలో బుధవారం జరిగిన ఒక వివాహ వేడుకలో పెద్ద ఎత్తున ఆహారం మిగిలిపోయినట్లు తెలుసుకున్న యువాకేర్ సేవాసంస్థ అధ్యక్షుడు షేక్ ఆరిఫ్‌వుద్దీన్ స్థానిక ఆటోవర్కర్స్ యూనియన్ సహకారంతో మధ్యాహ్నం పలు ప్రాంతాల్లోని పేదలకు ఆహారం వృథా కాకుండా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆటోవర్కర్స్ యూనియన్ నాయకులు బెంజిమన్, యువాకేర్ సంస్థ సభ్యులు చంద్రశేఖర్, జాఫర్, గోపాల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

తపాలా శాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

రాచర్ల : గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న తపాలా శాఖ ఉద్యోగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆల్ ఇండియా గ్రామీణ తపాలా శాఖ డివిజన్ అధ్యక్షుడు అబ్దుల్ ఆజాద్‌ఖాన్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం బుధవారం నుంచి త తపాల ఉద్యోగులు సమ్మె చేపట్టారు. ఆజాద్‌ఖాన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కె.ఎలిజబెత్‌రాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆజాద్ మాట్లాడుతూ 7వ పే కమిషన్‌తో ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని, పే కమీషన్ మంజూరై రెండు సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న వారికి న్యాయం జరగలేదన్నారు. ప్రతి ఉద్యోగికీ రూ. 18 వేల వేతనం ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో గ్రామీణ డాక్ సేవకులు ఆర్.మల్లికార్జునరావు, ఎన్.సుబ్రమణ్యం, పూజల వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, నాయక్, రామాంజనేయులు, షేక్ భాషా, కె.కరుణాకర్, షేక్ అబ్దుల్‌ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు : డిమాండ్ల సాధన కోసం పోస్టల్ సిబ్బంది బుధవారం నుంచి నిరవదిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామీణ పోస్టల్ సిబ్బంది సంఘ అధ్యక్షుడు పఠాన్ అబ్దుల్ ఆజాద్‌ఖాన్ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ జి.విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. స్థానిక పెద్దపోస్టాఫీసు ఎదుట ధర్నా నిర్వహించి, డిమాండ్ల సాధన కోసం నినాదాలు చేశారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

తెరచిన ఏటీఎంలు

- ఆంధ్రజ్యోతి వార్తకు స్పందన



ఏటీఎం వద్దకు నగదు కోసం వచ్చిన ఖాదాతారులు

కొమరోలు : నాలుగు రోజులుగా వరుస సెలవులు రావడం, 15 రోజులుగా ఏటీఎం కేంద్రాలను సక్రమంగా తెరవకపోడంపై మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమై కథనానికి అధికారులు స్పందించారు. కొమరోలులో బుధవారం ఏటీఎం కేంద్రాలను తెరచి నగదును ఉంచారు. దీంతో ఖాతాదారులు ఉదయం నుంచి ఏటీఎంల వద్ద బారులు తీరి నగదును తీసుకున్నారు.

గోడపత్రికల ఆవిష్కరణ

గిద్దలూరు : మున్సిపల్ కార్మికుల డిమాండ్ల సాధన కోసం ఈ నెల 22న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమం గోడపత్రికలను బుధవారం సీఐటీయూ నాయకులు స్థానిక కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిటూ నాయకుడు టి.ఆవులయ్య మాట్లాడుతూ 279 జీవో రద్దు, 151 జీవో ప్రకారం వేతనాల చెల్లింపు, సమాన పనికి సమాన వేతనం తదితర సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరసన కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎం.మురళి, ఐ.చంటి, పి.నరసింహులు, కె.బాలయ్య పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది

కంభం : మండలంలోని రావిపాడు, ఔరంగబాద్ గ్రామాల్లో బుధవారం పొలం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో ఎం.మీరయ్య మాట్లాడుతూ పత్తి పంటను ఆశిస్తున్న నల్లదోమ, రసంపీల్చు పురుగు నివారణకు పసుపు రంగు జిగురు అట్టలు ఎకరాకు 10 చొప్పున పెట్టుకోవాలన్నారు. ఒక లీటరు నీటికి ట్రైజోఫాస్ లేదా ప్రొపెనోఫాస్, 5 ఎంఎల్ లీటర్ వంట నూనె కలిపి ఆకుల అడుగు భాగాన పడేటట్లు పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రావిపాడు ఎంపీటీసీ సభ్యుడు నల్లం లక్ష్మీపుల్లయ్య ఏఈవో రామకృష్ణ, ఎంఈవో కవితాభాయి పాల్గొన్నారు.

ఆవోపా ఆధ్వర్యంలో విస్తృత సేవలు


కొమరోలు : ఆవోపా ఆధ్వర్యంలో పేద ఆర్యవైశ్యులకు విస్తృత సేవలను, సహాయ సహకారాలను అందిస్తున్నట్లు గిద్దలూరు ఆవోపా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు తెలిపారు. స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య పేద మహిళలు 27 మందికి బుధవారం చీరలను పంపిణీ చేశారు. వీటిని జొన్నలగడ్డ సుబ్బారావు సహకారంతో అందించినట్టు ఆవోపా నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఆవోపా నాయకులు వెంకటసుబ్బయ్య, శివపురం పీరయ్య, దేవాలయ అధ్యక్షుడు సముద్రాల బ్రహ్మయ్య, మరియాల శ్రీనివాసులు, సుబ్బయ్య పాల్గొన్నారు.

సినిమాలు

గిద్దలూరు

కృష్ణ	- నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	- ఫిదా
వెంకటేశ్వర	- లై
నటరాజ్	- జయ జానకి నాయక

ఆక్టోపస్ అదరహో



ఆపరేషన్‌లో శత్రువుల కదలికలను గుర్తించడం కీలకం. ఈ 'స్పాటర్'తో వారి కదలికలను గుర్తిస్తూ.. స్పాట్‌లో తమ కమెండోలకు వైర్‌లెస్‌లో ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తారు.



ఇవి పిల్లల బొమ్మలు కాదు. శత్రు స్థావరాల్లోకి వెళ్లి అక్కడి రహస్యాలు పసిగట్టే ఫైబర్ ఆప్టికల్ స్కోప్ నిఘా పరికరాలు.

•గురి తప్పదు



ఆక్టోపస్ వద్ద ఉన్న స్నిపర్ రైఫిల్‌ను పరిశీలిస్తున్న సీఎం. పక్కనే... ఆక్టోపస్ దళపతి సురేంద్ర బాబు. దీనికి అమర్చిన బైనాక్యులర్ కిలోమీటరు దూరంలోని లక్ష్యాన్ని కూడా చూపిస్తుంది.

•పట్టిందంటే ఫట్



ఈ జాగిలాలు వెరీ స్పెషల్. ఉగ్రవాదులపై విరుచుకుపడతాయి. పైగా... ఆయుధం పట్టుకున్న చేతినే తొలుత పట్టుకుంటాయి.

•తూనీగ.. తూనీగ





తూనీగలా రయ్యిమని దూసుకుపోతుంది. వ్యూహాత్మక ప్రాంతాలను చిత్రీకరిస్తుంది.



ఇది బాంబులను నిర్వీర్యం చేసే సిబ్బంది వాడే అత్యాధునిక సూట్. దీని బరువు 28 కిలోలు. దీనిని అరగంటకు మించి ధరించడం దాదాపు అసాధ్యం.

ఉగ్రవాదుల ఏరివేతలో ప్రత్యేక శిక్షణ పొందిన 'ఆక్టోపస్' సిబ్బంది వీరు. బుధవారం మంగళగిరిలో ఏపీ పోలీస్ ప్రధాన కార్యాలయం ప్రారంభం సందర్భంగా తాము వాడే అత్యాధునిక ఆయుధాలను, పలు విన్యాసాలను ప్రదర్శించారు. ఆక్టోపస్ చీఫ్ సురేంద్ర బాబు వాటి గురించి సీఎంకు వివరించారు.

•ఎటైనా ధూమ్‌ధామ్!



ఏ రైఫిల్ అయినా... సూటిగా ఉన్న టార్గెట్‌నే హిట్ చేస్తుంది. ఈ 'కార్నర్ షూట్' మోడల్‌తో ఆయుధంతో అటూ ఇటూ ఉన్న లక్ష్యాలనూ ఛేదించవచ్చు.



పంగులూరు మండలంలో రూ. 8 కోట్లతో సీసీ రోడ్లు

• ఎమ్మెల్యే రవికుమార్

పంగులూరు : మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో రూ. 8 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పంగులూరులో బుధవారం ఇంజనీరింగ్ అధికారులు, ఆయా గ్రామ నేతలతో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిచారని, త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని సూచించారు.

చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి టెండర్లు ఖరారు

మండంలోని చిన్న మల్లవరం, చందలూరు గ్రామాల్లో రెండున్నర కోట్లకు పైగా నిధులు వెచ్చించి 8చెక్ డ్యామ్‌లు నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. వీటికి టెండర్లు పూర్తయ్యాయని, వెంటనే పనులు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.శ్యామ్ ప్రసాద్, పీఆర్ఏఈ రామకుమార్, బాచిన శ్రీనివాసరావు, సర్పంచ్‌లు ఎ ర్రంగోపాలరెడ్డి, స్వయంపు ఆంజనేయులు, రావూరి రమేష్, జాగర్లమూడి సుబ్బారావు, బాచిన శ్రీనివాసరావు, రత్తయ్య, చిలుకూరి కోటయ్య, మాగులూరి రమేష్, రాజేష్ పాల్గొన్నారు.

వైద్య సదుపాయాలను సద్వినియోగ చేసుకోండి

అద్దంకి టౌన్ : ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అందించే ఉచిత పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బుధవారం అద్దంకిలోని శ్రీ భవ్య మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌కి నూతనంగా మంజూరైయిన ఎన్‌టీఆర్ వైద్య సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేలా పలు వైద్యశాలల్లో ఎన్‌టీఆర్ వైద్య సేవ కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభిస్తుందని తెలిపారు. అందుబాటులో ఉన్న వైద్యశాలోని ఉచిత సేవలను పొందాలని సూచించారు. కార్యక్రమంలో కరి పరమేష్, సందిరెడ్డి శ్రీనివాసరావు, వైద్యాధికారులు గొట్టిపాటి సత్యనారాయణ, డాక్టర్ శశికాంత్, డాక్టర్ రవీంద్రబాబు, డాక్టర్ మనోహర్, హాస్పిటల్ నిర్వాహకులు సతీష్, పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

బాల్య వివాహం అడ్డగింత

దర్శి : వెంకటచలంపల్లి వద్ద బుధవారం జరుగుతున్న బాల్యవివాహాన్ని దర్శి పోలీసులు అడ్డుకున్నారు. దొనకొండ మండలం గంగదేవిపల్లికి చెందిన అబ్బాయితో త్రిపురాంతకం మండలం కంకణాలపాడుకు చెందిన బాలికతో వివాహం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. వెంకటచలంపల్లి కొండపై ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయానికి వారు చేరుకున్నారనే సమాచారం దర్శి పోలీసులకు అందడంతో ఎస్ఐ ఎం.సుబ్రహ్మణ్యం తమ సిబ్బందితో అక్కడికి చేరుకోవడంతో బాల్యవివాహాన్ని అడ్డుకున్నారు. బాల్య వివాహాలు నేరమని వధూవరుల తల్లిదండ్రులకు, పెళ్ళి పెద్దలకు వివరించారు. బాలికకు 18 ఏళ్ల దాటిన తరువాత వివాహం చేసుకోవాలని సూచించారు.

జూదరుల అరెస్టు

సీయస్‌పురం : మిట్టపాలెం శివారు ప్రాంతంలో పేకాడుతున్న ఐదుగురిని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ 6 వేలు నగదు స్వాదీనం చేసుకున్నారు. ఏఎస్ఐ శ్రీనివాసులు జూదరులను అరెస్టు చేశారు.

ప్రతిభ కనబరిస్తేనే బహుమతులు



నగదును అందజేస్తున్న డిప్యూటీ డీఈవో

చీరాల రూరల్ : విద్యార్థులు ప్రతిభ కనబరిస్తే ప్రోత్సాహకాలు వాటికవే వస్తాయని జిల్లా ఉప విద్యాశాఖాధికారి సాల్మన్‌రాజు అన్నారు. స్థానిక విఠల్‌నగర్‌లోని ఎస్ఆర్ఆర్ఎం ఉన్నత పాఠశాలలో బుధవారం గత విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రతినిధి ఆరె.గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికతో పాటు తరగతి గదిలో ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తే మంచి ఫలితాలు సాధించగలరన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కె.వీరాంజనేయులు, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు శ్రీనివాసరావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

నంద్యాల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ సునీత

చీరాల : నంద్యాల టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతుగా సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తో కలిసి ఎమ్మెల్సీ పోతుల సు నీత ఎన్నికల ప్రచారంలో బు ధవారం పాల్గొన్నారు. టీడీపీ అభ్యర్థిని గెలిపించాల్సిన ఆవశ్యకతను వివరించారు.



ప్రచారంలో బాలకృష్ణతో ఎమ్మెల్సీ సునీత

పంపిణీకి సిద్ధంగా జింక్, జిప్సం, బోరాన్

బల్లికురవ : భూసార పరీక్షలు చేయించుకున్న రైతులకు నూరు శాతం సబ్సిడీపై జింక్, జిప్సం, బోరాన్ కొమ్మినేనివారిపాలెం గ్రామంలో పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఏవో బి.రవిబాబు తెలిపారు. రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సబ్సిడీపై బల్లికురవ మన గ్రోమోరులో మినుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

దాడి కేసులో నిందితుల అరెస్టు

పీసీపల్లి : గుదెవారిపాలెంకు చెందిన ఏనుగంటి లక్షమ్మపై దాడిచేసిన నిందితులను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. లక్షమ్మకు అదే గ్రామానికి చెందిన ఏనుగంటి వెంకటేశ్వర్లు బాకీ పడ్డాడు. ఈనెల 11న లక్షమ్మ, వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్ళి తనకు ఇవ్వాల్సిన నగదు ఇవ్వమని అడుగగా వెంకటేశ్వర్లు భార్య చన్నమ్మ కుమారులు శీను, వెంకటాద్రి లక్షమ్మపై దాడిచేసి గాయపర్చారు. ఈ మేరకు నలుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చినట్టు ఎస్‌హెచ్‌వో షేక్ గౌస్‌బాషా తెలిపారు.

ఔషధ ఫలం



క్రమం తప్పకుండా తీసుకుంటే 'పండు'ంటి జీవితం ● రోగ నిరోధక శక్తి పెరిగి సమస్యలు దూరం
మంచి శరీర ఛాయ వస్తుంది ● ఆకుకూరలతో ఎంతో మేలు

పండ్లతో సంపూర్ణ ఆరోగ్యం

'రోజూ ఓ యాపిల్ తింటే డాక్టర్ అవసరం రాదు' అంటారు నిపుణులు. యాపిల్ మాత్రమే కాదు. ఎన్నో పండ్లకున్న శక్తి అటువంటిది. ఒక్కో పండు ఒక్కోరకమైన ఔషధ గుణాలు కలిగి ఉండడమే ఇందుకు కారణం. శరీరానికి అవసరమైన పోషక శక్తి, రోగనిరోధక శక్తి అందించే పండ్లు ఆరోగ్య 'ఫల'దాతలు. అలాగే కూరగాయలు పోషకాహారమే కాదు రోగాలను అడ్డుకునే శక్తులు. జీర్ణప్రక్రియ నుంచి పలు రకాల ప్రయోజనాలు ఆకుకూరల వల్ల కలుగుతాయి. క్రమం తప్పకుండా నిర్దిష్ట పద్ధతుల్లో మంచి ఆహారంతోపాటు పండ్లు తీసుకునే వారికి సంపూర్ణ ఆయుష్షు ఖాయం.

ఒంగోలు: ప్రకృతికి మేలుచేసే శక్తి చెట్లకు ఉంది. అలాగే మనిషికి మేలు చేసే గుణం వాటికి కాసే కాయలు, పండ్లకు ఉంది. అలాగే కూరగాయలు ఔషధ ప్రదాతలు. ఒక్కో ఆకుకూర ఒక్కో ప్రయోజనాన్ని కలిగిస్తుంది. పచ్చదనం కేవలం ప్రకృతి కోసమే కాదు, మన కోసం కూడా. పచ్చదనాన్ని పరిరక్షిస్తే ప్రకృతిని పరిరక్షించినట్లవుతుంది. దానివల్ల మన మనుగడ కొనసాగుతుంది. అలాగే, మంచి పండ్లను క్రమం తప్పకుండా తీసుకుంటే ఆరోగ్యం సమకూరుతుంది. మన ఆయుష్షు పెరుగుతుంది. వివిధ రకాల పండ్లను తీసుకుంటే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఏ సీజన్‌లో లభించే పండ్లను ఆ సీజన్‌లో తీసుకోవడం అలవాటుగా మార్చుకోవాలని సూచిస్తున్నారు. ఈ రోజుల్లో గాలి, నీరు, ఆహారం అన్నీ కలుషితమే. ఈ కారణంగా మనిషి తనకు తెలియకుండానే ఎన్నో రోగాల బారిన పడుతున్నాడు. ఈ పరిస్థితి నుంచి బయటపడాలంటే పండ్లు తీసుకోవడం తప్పనిసరంటున్నారు.

● **జామ:** జామపండ్లు హార్మోన్ల హెచ్చు తగ్గులను నివారిస్తుంది. పచ్చి జామకాయ నోటి దుర్వాసనను పోగొడుతుంది. మధుమేహం నివారణకు ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే టానిస్ మాలిక్, ఆక్సాలిస్ ఆమ్లాలు శరీరానికి ఎంతో ఉపయుక్తం.

● **మామిడి:** మూత్రపిండాల్లో రాళ్లను కరిగించే శక్తి మామిడి పండ్లకు ఉంది. ఈ రోజుల్లో కిడ్నీ వ్యాధులు అధికం. కావున జాగ్రత్తలు తప్పనిసరి.

● **దానిమ్మ:** దానిమ్మ రసం క్రమం తప్పకుండా తీసుకుంటే పచ్చకామెర్ల నివారణకు దోహదపడుతుంది. ఒకసారి పచ్చకామెర్ల బారిన పడితే ప్రమాదం జీవితాంతం వెంటాడి ఉంటుంది. అందువల్ల వీరు దానిమ్మ రసం క్రమం తప్పకుండా తీసుకుంటే భవిష్యత్తు ఇబ్బందులు తొలగించుకోవచ్చు.

● **నేరేడు:** నేరేడు ఉదరకోశ వ్యాధులను, మధుమేహాన్ని అదుపు చేస్తుంది. మంచి నేరేడు పండ్లు తీసుకుంటే పేగుల్లో పేరుకుపోయి ఉన్న చెడును కరిగిస్తుంది. అలాగే, నేరేడు గింజల్లో జింబోలిస్ట్ అనే గ్లూకోనైట్ పదార్థం మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది.

● **ద్రాక్ష:** ద్రాక్షలో ఉండే బోరాన్, ఆస్ట్రియాలు, సోరాసిస్ రాకుండా కాపాడుతాయి. పైటో కెమికల్స్ కొలెస్ట్రాల్‌ను దరిచేరనివ్వవు.

● **అనాస:** అనాస పండులో ఉన్న బ్రుమలిన్ ఎంజైమ్ వల్ల కీళ్ల, కాళ్ల వాపులు తగ్గుతాయి.

● **యాపిల్:** రోజూ యాపిల్ తింటే హాయిగా నిద్రపడుతుంది. రాత్రి భోజనం తర్వాత నాలుగు యాపిల్ ముక్కలు తినడం అలవాటుగా మార్చుకోవాలి. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.

● **కమలా:** న్యుమోనియాకు చక్కని ఔషధం కమలా పండు.



● **పుచ్చకాయ:** పుచ్చకాయలో ఉండే లైకోపీస్ అనే పదార్థం గుండె, చర్మ సంబంధిత వ్యాధుల నుంచి కాపాడుతుంది.

● **సపోటా:** మల్లబద్ధకం వంటి ఇబ్బందికర సమస్యతో బాధపడే వారు సపోటా తినడం వల్ల ఉపశమనాన్ని పొందవచ్చును.

● **ఖర్జూరం:** మూత్ర సంబంధ వ్యాధుల నివారణలో ఖర్జూరం పాత్ర అనన్యసామాన్యం. మూత్ర సంబంధిత వ్యాధులను తగ్గించి మూత్రనాళాల పనితీరును మెరుగుపరిచి మూత్రం సాఫీగా సాగిపోయేలా సహాయ పడుతుంది.

ఆకుకూరల ప్రయోజనం ఇది

- ములగ కాడలు ఆకలిని పెంచుతాయి.
- టమాటాలు ప్రొటైట్ క్యాన్సర్ సోకకుండా కాపాడుతాయి.
- ఉలవలు ఊబకాయాన్ని తగ్గిస్తాయి.
- వాము దంత వ్యాధులు తగ్గించి నోటి దుర్వాసనను పోగొడుతుంది.
- ఉల్లి శ్వాస కోశ సమస్యలు తగ్గిస్తుంది.
- మొక్కజొన్న మూత్రపిండాల వ్యాధులున్న వారికి మంచి ఔషధం.
- క్యారెట్ జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది.
- బీట్ రూట్ రసం బీపీ సమస్యల నుంచి గట్టెక్కిస్తుంది.
- మునగాకు గ్యాస్ట్రిక్ అల్సర్‌లను దరిచేరనివ్వదు.
- కీరాదోసలో ఉండే సిలికాన్ సల్ఫర్‌లు శిరోజాలకు మేలు చేస్తాయి.
- ఆవాలను క్రమం తప్పకుండా తీసుకుంటే ఇన్సులిన్ అభివృద్ధి చెందుతుంది.
- అల్లం కడుపు ఉబ్బరాన్ని, మలబద్ధకాన్ని వదిలిస్తుంది.



- సజ్జలు ఎక్కువగా తీసుకుంటే పైల్స్ బాధ నుంచి ఉపశమనం కలుగుతుంది. మధుమేహ నియంత్రణకు దోహదపడుతుంది.
- గుమ్మడికాయలు మూత్ర సంబంధిత వ్యాధులను తగ్గిస్తాయి.

జిల్లాలో 6.1 మి.మీ. వర్షపాతం

ఒంగోలు కలెక్టరేట్: జిల్లాలో పలు మండలాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. బుధవారం ఉదయానికి గడిచిన 24 గంటల్లో 6.1 మి.మీ. వర్షపాతం నమోదైంది. పీసీపల్లిలో 72.0, ఎర్రగొండపాలెంలో 38.2, దర్శిలో 35.2, వలేటివారిపాలెంలో 35.0, పుల్లలచెరువులో 25.4, ఉలవపాడులో 25.2, కురిచేడులో 22.6, త్రిపురాంతకంలో 18.8, దొనకొండలో 16.8, కందుకూరులో 14.2, సంతమాగులూరులో 13.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. మరో ఏడెనిమిది మండలాల్లో 1.0మి.మీ. నుంచి 6.8 మి.మీ. వరకు వర్షపాతం నమోదైంది.

19న గిద్దలూరులో అవగాహన సదస్సు

ఒంగోలు కలెక్టరేట్: గిద్దలూరు తహసీల్దార్ కార్యాలయ అవరణలో ఈనెల 19న గిద్దలూరు ప్రాంత మాజీ సైనికులు, మాజీ సైనికుల వితంతువులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సైనిక సంక్షేమ శాఖ అధికారి ఎం.రజనీకుమారి తెలిపారు. ఈ సదస్సులో మాజీ సైనికుల సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడంతో పాటు సైనిక సంక్షేమ శాఖ ద్వారా అందించాల్సిన గుర్తింపు కార్డులు, ఎంప్లాయిమెంట్ రిజస్ట్రేషన్ వంటివి ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

డీఈవో అభినందనలు

ఒంగోలు విద్య: జిల్లా విద్యాశాఖలో ఉత్తమ సేవలందించి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పి.నారాయణ చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్న డీఈవో బి.విజయభాస్కర్‌ను స్కూలు అసిస్టెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జీఎస్ఆర్ సాయి బుధవారం కలిసి అభినందించారు. జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీలు, రేషనలైజేషన్ ప్రక్రియను విజయవంతంగా ముగించినందుకు అభినందనలు తెలిపారు. రేషనలైజేషన్‌లో పాఠశాలలకు కేటాయించబడిన కొత్త పోస్టుల వివరాలతో తాజా కేడర్ వివరాలను వెంటనే జిల్లా కజానా కార్యాలయానికి పంపించాలని కోరారు.

ఇంటర్ అడ్మిషన్ల గడువు పొడిగింపు

ఒంగోలు విద్య: ఇంటర్మీడియట్ నాల్గవ దశ అడ్మిషన్ల గడువును పొడిగిస్తూ ఇంటర్మీడియట్ విద్య కార్యదర్శి బి.ఉదయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆర్ఐవో పి.మనోహర్‌బాబు తెలిపారు. నాల్గవ దశ అడ్మిషన్లు గురువారంతో మొదలవుతాయి. ఈనెల 31తో గడువు ముగుస్తుందని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. పదో తరగతి సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైనవారు వినియోగించుకోవాలని కోరారు.

సుబాబుల్, జామాయిల్‌కు గిట్టుబాటు ధర కల్పించాలి

కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశం

ఒంగోలు కలెక్టరేట్: జిల్లాలో సుబాబుల్, జామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బుధవారం సుబాబుల్, జామాయిల్ కర్ర కొనుగోళ్ళపై మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుబాబుల్, జామాయిల్ కర్ర కొనుగోలుపై ప్రభుత్వం నిర్ణయించిన ధరలు సజావుగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం టన్ను సుబాబుల్ కర్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర మేరకు రూ.4వేలు, జామాయిల్ కర్ర టన్నుకు రూ.4200 ధర నిర్ణయించినప్పటికి రూ.2700 వరకు కొనుగోళ్ళు చేస్తున్నారని మార్కెటింగ్ శాఖ ఎడీ రఫీ ఆహ్మద్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఐటీసీ భద్రాచలం, ఏపీపీఎం రాజమండ్రి ప్రభుత్వ రంగ పేపర్‌మిల్లులు మాత్రమే కొనుగోళ్లు చేస్తున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ సుబాబుల్, జామాయిల్ కర్రకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రైవేటు భాగస్వామ్యంతో ప్ర భుత్వం 493 జీవోను జారీ చేసిందని తెలిపారు. ఈ జీవోను పకడ్బందిగా అమలుచేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. రెండు రోజుల్లో ప్రైవేటు వ్యాపారుల భాగస్వామ్యంపై ఉన్నతాధికారుల సమావేశం జరుగుతుందని ఆ తర్వాత ప్రభుత్వ అమలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జేడీఏ మురళీకృష్ణ, ఆర్‌టీవో సుబ్బారావు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

జనవరిలోగా అంగన్‌వాడీ భవనాలను పూర్తిచేయాలి

జిల్లాలో కొత్తగా మంజూరుచేసిన అంగన్‌వాడీ భవనాలు సంక్రాంతి నాటికి పూర్తిచేసి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బుధవారం మహిళా శిశు సంక్షేమశాఖ, పంచాయతీరాజ్ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2016-17 సంవత్సరానికి 482 అంగన్‌వాడీ భవనాలు మంజూరుచేసినట్టు కెప్పాడు. ఆగస్టు 31 నాటికి మంజూరైన అంగన్‌వాడీ భవనాల పనులు ప్రారంభించడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీర్లు అంగన్‌వాడీ భవనాల పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి మహిళా శిశు సంక్షేమ శాఖకు భవనాలను అప్పగించాలన్నారు. 144 అంగన్‌వాడీ భవనాలకు పంచాయతీ తీర్మానాలు లేవని, వెంటనే ఆసమస్యను పరిష్కరించాలని డీపీవో ప్రసాద్‌ను ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు నిర్మాణాలు పూర్తయిన భవనాల్లో కేంద్రాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో పీఆర్ ఎస్ఈ చంద్రశేఖరయ్య, ఐసీడీఎస్ పీడీ లక్ష్మీదుర్గ, సీపీవో కేటీ వెంకయ్య, డీపీవో ప్రసాద్, సీడీపీవోలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌చంద్

అర్హులైన ఎస్సీ మహిళలకు భూములివ్వాలి

జేసీ నాగలక్ష్మి ఆదేశం


మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి

ఒంగోలు కలెక్టరేట్: ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా భూమిలేని ఎస్సీ మహిళలకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకం కింద భూమిని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బుధవారం సాయంత్రం భూమి కొనుగోలు పథకంపై జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. భూమి కొనుగోలు పథకం కింద వ్యవసాయ భూమిని రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు కొనుగోలు చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. అందులో మూడు రకాల క్లాసిఫికేషన్స్ ఉన్నాయన్నారు. అందులో మెట్ట భూమి మూడు ఎకరాలు రూ.9 లక్షలతో, మాగాణి భూమి సింగిల్ క్రాప్ రెండు ఎకరాలు రూ.12 లక్షల వరకు, డబుల్ క్రాప్ మాగాణి భూమిని రూ.15 లక్షల వరకు వెచ్చించి కొనుగోళ్ళు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. భూమిలేని నిరుపేద ఎస్సీ మహిళలను గుర్తించి ఎంపిక చేపట్టాలని ఎస్సీ కార్పొరేషన్, డీఆర్‌డీఏ అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసే భూమిలో పంటలు పండించుకునే అవకాశం ఉన్న భూములను, భూగర్భజలాల లభ్యత వంటి భూములను పరిశీలించాలన్నారు. అందుకోసం ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జేసీ నాగలక్ష్మి ఆదేశించారు.

సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జయరాం, వ్యవసాయశాఖ జేడీ మురళీకృష్ణ, ఉద్యానవనశాఖ ఏడీ జెన్నమ్మ, డ్వామా ఏపీడీ మీరావ లి, డీఆర్‌డీఏ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు ఎల్ఎల్ఆర్ మేళా

ఒంగోలు క్రైం: ఆటో రిక్షా నాన్ ట్రాన్స్‌పోర్టు కలిగి ఏడాది పూర్తి చేసుకున్న 20 సంవత్సరాలు నిండిన వారికి ఎల్ఎల్ఆర్ ప్రత్యేక మేళా నిర్వహిస్తున్నట్లు ఉప రవాణా కమిషనర్ సీహెచ్‌వీ సుబ్బారావు, బుధవారం ప్రకటనలో తెలిపారు. 18న ఒంగోలు ఉపరవాణాశాఖ కార్యాలయంలో, 19న చీరాల, కందుకూరు, మార్కాపురంలలో, 21న దర్శిలో మేళా జరుగుతుందని తెలిపారు. ఎల్ఎల్ఆర్ మేళాకు వచ్చే ఆటోడ్రైవర్లు ఒరిజనల్ డ్రైవింగ్ లైసెన్సు, నకలు, లైసెన్సు జారీ చేసినప్పటి నుంచి ఏడాది పూర్తయి ఉండాలని తెలిపారు. అలాగే, ఆధార్ కార్డు, నకలు, అభ్యర్థి విద్యార్హత స్వీయ ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్టు సైజు ఫొటోలు రెండు, నివాస ధ్రువపత్రాలతో రావాలని తెలిపారు. రూ.260 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలి

పంగులూరు: మండలంలో గుర్తింపు కార్డులు ఉన్న కౌలు రైతులకు సత్వరమే పంట రుణాలు ఇవ్వాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాయని వినోద్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం స్థానిక ఎస్‌బిఐ మేనేజర్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ రుణాలు పొంది ఉంటే కౌలు రైతులకు రుణాలు ఇవ్వలేమని మేనేజర్లు చెప్పడంతో.. పంటను హామీగా తీసుకొని రుణాలు ఇవ్వాలని వినోద్ కోరారు.

AJC ఆంధ్రజ్యోతి ప్రతిరోజు క్లాసిఫైడ్స్

శ్రీనివాస క్యాండిల్స్

■ అప్పులు, పైనం అమ్మబడును. తయారైన క్యాండిల్స్ కొనబడును. రోజు వారి సంపాదన. సంప్రదించండి త్రివ్వకాలువ, విన్స్ హాస్పిటల్ ప్రక్కన, గుంటూరు జిల్లా, బాపట్ల. సెల్: 79976 69385

AJO-395276

ప్లాటు అమ్మబడును

■ ఒంగోలుటౌను, మంగమూరురోడ్డు, ప్రగతినగర్ శ్రీ అయ్యప్ప టౌన్ షిప్‌లో 20 గదుల డబుల్ బెడ్‌రూమ్ అమ్మబడును. సెల్ : 97053 52627

AJO

సబ్ డీలర్లు కావలెను

■ MC బ్రాండ్ పోడా, జీరా మసాలా & కూల్‌డ్రింక్స్ మార్కెట్ చేయుటకు జిల్లాలో సబ్ డీలర్లు కావలెను. సంప్రదించవలసిన సెల్ : 99516 71114, 99088 75915

AJO-381999

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 81421 30517

AJB-385950

ప్లాటు అమ్మబడును

■ ఒంగోలుటౌను, మంగమూరురోడ్డున రామచంద్ర మిషన్‌లోపల 27x50 కొలతలతో 19 గదుల స్థలములో నిర్మించిన ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును. (లే అవుట్ అప్రూవ్‌డ్). సెల్ : 97053 52627

AJO

LOANS

■ DHILLON HERE PURCHASE PVT. LTD. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (R.O.C. & RBI అప్రూవ్డ్) ద్వారా అప్పు రహిమం లోన్స్ తక్కువ వడ్డీతో పొందగలరు. బ్యాంక్ చెక్ చేసిన / సిబిల్ ప్రాబ్లమ్స్ వారికి కూడా లోన్స్ ఇవ్వబడును. Ph: 7087000606

AJH-281

WANTED

■ నూతనంగా ప్రారంభిస్తున్న మా బ్రాంచిలో ట్రైనీ మేనేజర్‌గా పనిచేయుటకు 26 సంలోపు యువకులకు అవకాశం కలదు. Q: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, నో ఫీజు, ఫ్రీ రూం, సెల్: 9652196179.

AJC-397144

శ్రీ లక్ష్మి తిరుపతమ్మ జ్యోతిష్యాలయం

■ జరిగింది, జరుగబోయేది, జరుగబోతుంది, ప్రేమ, కోర్టు, కుటుంబ ఏ సమస్యలు ఉన్న ముఖం చూసి జ్యోతిషం చెప్పబడును. సంప్ర : రాజు కోయదొర ట్రంక్ రోడ్, ఒంగోలు. సెల్: 97048 34306

AJB-0009

WANTED

■ హైదరాబాదులో ఉద్యోగాలు! తను విలేకరిగా ఉంటూ W.H.O వ్యాక్సిన్ అర్గానిక్ గ్రోత్ బూస్టర్ (అన్ని రకముల పంటలకు బలం మందు) ప్రమోటర్స్ కావలెను. అర్హత : 8వ తరగతి ఆపైన. జీతం : 8000 నుండి 16000/-. (+TA, DA) ఫోన్ : 7799266243

AJG-400655

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును స్పాట్ క్యాష్. సెల్ : 93999 82777

AJB-392172



పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్

ఓపెన్ స్కూలులో విద్యార్థుల నమోదు పెంచాలి

ఒంగోలు విద్య: ఏపీ ఓపెన్ స్కూలు సొసైటీలో 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించి 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల నమోదును పెంచాలని జిల్లా విద్యాశాఖాధికారి బి.విజయభాస్కర్ ఆదేశించారు. ఏపీ ఓపెన్‌స్కూలు సొసైటీ ఏఐ కోఆర్డినేటర్లకు బుధవారం స్థానిక డీఆర్ఆర్ఎం మున్సిపల్ హైస్కూలులో నిర్వహించిన ఒక రోజు అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు ఓపెన్‌స్కూలు ద్వారా ప్రభుత్వం సువర్ణ అవకాశం కల్పించిందని తెలిపారు. విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు స్టడీ సెంటర్ల కోఆర్డినేటర్లు కృషి చేయాలని కోరారు. ఓపెన్ స్కూలు సొసైటీ రాష్ట్ర కో ఆర్డినేటర్ పి.శైలజాలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో మధ్యలో చదువు మానుకున్నవారు, ఎక్కువ వయసున్న వారిని ఓపెన్‌స్కూలు ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో చేర్పించాలని కోరారు. జిల్లా కో ఆర్డినేటర్ బి.గోవిందయ్య మాట్లాడుతూ ఓపెన్ స్కూలు స్టడీ సెంటర్ల కో ఆర్డినేటర్లు అందరూ నిబంధనల ప్రకారం నిర్దేశించిన రికార్డులన్నింటిని సక్రమంగా నిర్వహించి విద్యార్థుల నమోదు పెంచాలని కోరారు. సమావేశంలో జిల్లాలోని స్టడీ సెంటర్ల కో ఆర్డినేటర్లు, ప్రధానోపాధ్యాయులు వైవెంకట్రావు, డి.అనూరాధ, అనుపమ, ఓపెన్ స్కూలు కార్యాలయ సిబ్బంది నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రేపు కొత్త పాఠశాలలకు భాషా పండితులు

ఒంగోలు విద్య: రీ కౌన్సెలింగ్‌లో కొత్త పాఠశాలలు కోరుకున్న తెలుగు, హిందీ, ఉర్దూ, భాషా పండితులందరూ శుక్రవారం కొత్త పాఠశాలల్లో విధులకు హాజరు కావాలని డీఈవో బి.విజయభాస్కర్ తెలిపారు. వరుసగా నాలుగు రోజులు సెలవులు రావడంతో ఆఫ్‌లైన్‌లో మాన్యువల్‌గా నిర్వహించిన భాషా పండితుల కౌన్సెలింగ్‌కు సంబంధించి ప్రస్తుతం వారు పనిచేస్తున్న పాఠశాల బదిలీ అయిన కొత్తపాఠశాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు. బుధవారం ఈ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. భాషా పండితులు బదిలీ ఉత్తర్వులు ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో గురువారం సిద్ధంగా ఉంటాయి. భాషా పండితులు ఈ ఉత్తర్వులను డౌన్‌లోడ్ చేసుకొని ప్రస్తుతం తాము పనిచేస్తున్న పాఠశాలల నుంచి గురువారం సాయంత్రం రిలీవ్‌అయి శుక్రవారం ఉదయం కొత్తపాఠశాలల్లో చేరాలని డీఈవో కోరారు. రిలీవర్ ఉన్నవారినే పాఠశాలల నుంచి రిలీవ్ చేయాలి. ఉన్న పాఠశాలల్లో ఆయా సబ్జెక్టుల్లో భాషా పండితులు ఒక్కరే పనిచేస్తూ వారు ఇతర పాఠశాలకు బదిలీఅయి వారి స్థానంలో కొత్తవారు ఎవరూ ఆ పాఠశాలను కోరకపోతే వారిని అదే పాఠశాలలో కొనసాగించాలని డీఈవో స్పష్టం చేశారు. హైస్కూలులో పనిచేస్తున్నవారైతే హెచ్.ఎం నుంచి రిలీవింగ్ తీసుకొని కొత్త పాఠశాలలో చేరవచ్చు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్నవారైతే తప్పనిసరిగా సంబంధిత ఎంఈవో నుంచి రిలీవింగ్ తీసుకొని కొత్త పాఠశాలల్లో చేరాలని డీఈవో సూచించారు.







నేనే రాజు నేనే మంత్రి
11:00AM, 2.00PM, 6.00PM, 9.00PM,
2:30PM, 6:30PM, 9:30PM
నక్షత్రం 2:20PM, 9.20PM
గౌతమ్‌నంద 11:10AM, 2:30PM, 6:10PM, 9:30PM
జయ జానకి నాయక 11-15 AM



గుంటూరు	: నాజ్ 2K A/c dts	వినుకొండ	: సురేష్‌మహల్ A/c dts
గుంటూరు	: టాలీవుడ్ 2K A/c dts	అద్దంకి	: V.N.S. పిక్చర్‌ప్యాలెస్ 2K A/c dts
గుంటూరు	: బాలభాస్కర్ 4K A/c dts	పొన్నూరు	: శ్రీలక్ష్మి A/c dts
గుంటూరు	: హరిహరమహల్ 2K A/c dts	రేపల్లె	: రాజ్యలక్ష్మి 2K A/c dts
	Screen-1	బాపట్ల	: విజయకృష్ణ dts
గుంటూరు	: వి. ప్లాటినమ్ మల్టీప్లెక్స్ A/c dts	ఒంగోలు	: వెంకటేశ్వర థియేటర్ dts
గుంటూరు	: కె.కె.ఆర్.సాయినివ్య 2K A/c dts	దాచేపల్లి	: రామకృష్ణ dts
ఒంగోలు	: గోరంట్ల కాంప్లెక్స్ 4K A/c dts	చిలుకలూరిపేట	: భాస్కర్ dts
తెనాలి	: సంగమేశ్వర సినిమాస్ 4K A/c dts	పర్చూరు	: భాస్కర్‌డీలక్స్ dts
తెనాలి	: పెమ్మసాని 2K A/c dts	పిడుగురాళ్ల	: ఎస్.ఆర్.టి. A/c dts
నరసరావుపేట	: లక్ష్మీనరసింహ A/c dts		మ్యాక్సీ / సెకండ్ షో
చిలకలూరిపేట	: విజయభాస్కర్ 2K A/c dts	తాడికొండ	: వి.ఎం. థియేటర్ dts
చీరాల	: శాంతి dts	క్రోసూరు	: వెంకటేశ్వర dts
మంగళగిరి	: వెంకటేశ్వర dts	ఇంకొల్లు	: అలంకార్ dts
సత్తెనపల్లి	: లక్ష్మి A/c dts	కర్లపాలెం	: తిరుమలవెంకటేశ్వర dts
పెదకూరపాడు	: జయలక్ష్మి dts	యద్దనపూడి	: జయలక్ష్మిమూవీల్యాండ్ A/c dts
మాచర్ల	: వెంకటేశ్వర A/c dts		

రేపటి నుండి గుంటూరు : స్వామిడీలక్స్ 2K A/c dts

సురేష్ మూవీస్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్

దినఫలాలు




అదృష్టసంఖ్యులు : 3, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.



మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి పోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పర్చూరు నుంచి అక్రమంగా తరలి వెళుతున్న గ్రానైట్ రాళ్ళు

● తనిఖీల్లో బయటపడుతున్న వైనం ● ఎలాంటి పత్రాలు లేకుండానే యథేచ్ఛగా రవాణా ● తూతూ మంత్ర చర్యలతో సరిపెడుతున్న అధికారులు ● ప్రభుత్వ ఖజానాకు కోట్లల్లో గండి

పర్చూరు: అక్రమ వ్యాపారానికి అలవాటు పడ్డ కొందరు రోడ్డు మార్చి మరీ గ్రానైట్ రాళ్ళను లారీల ద్వారా తరలిస్తూ కోట్లకు కోట్లు సొమ్ముచేసుకొంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అధికారులు తనిఖీలు జరిపినప్పుడు ఎంతో కొంత ముట్ట చెబుతూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీని చెల్లించకుండా గ్రానైట్ రాళ్ళను తరలిస్తున్నారు. ప్రతి రోజు పదుల సంఖ్యలో గ్రానైట్ రాళ్ల రారీలు సరిఅయిన పత్రాలు కూడా లేకుండా ఎలాంటి ప్రభుత్వానికి చెల్లించాల్సి సొమ్మును కూడా చెల్లించకుండా యద్దేచ్ఛగా రవాణా చేస్తున్నారు. దీంతో ప్రభుతా ఖజానాకు కోట్లరూపాయల నష్టం వాటిల్లుతుంది. అధికారుల ఉదాసీనతతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. బల్లికురవ, సంతమావులూరు మండలాల పరిధిలో ఉన్న గ్రానైట్ క్యారీల నుండి ముడి రాళ్ళను చిలకలూరిపేట - పర్చూరు మీదుగా ఒంగోలు, మద్రాసు, బెంగుళూరు వంటి ప్రాంతాలకు తరలిస్తున్నారు. గ్రానైట్ ముడి రాయికి ప్రభుత్వానికి 12% రాయల్టీ చెల్లించాల్సి ఉంది. కానీ కొందరు రాయల్టీని కూడా చెల్లించకుండా అక్రమ మార్గాలను ఎంపిక చేసుకొని, కొంతమంది కాసులకు కక్కుర్తి పడే అధికారు అండదండలతో వ్యాపారాన్ని నిర్వహిస్తూ లక్షల అదాయాన్ని సొమ్ముచేసుకొంటున్నారు. పట్టుపడినప్పుడు, పదోపరకో అధికారులకు ముట్టచెప్పుకొని తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు మాత్రం పెద్ద ఎత్తున గండి కొడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి, విస్తృతంగా తనిఖీలు జరిపి అక్రమ మార్గానికి చెక్‌పెట్టి ప్రభుత్వ ఖజానాకు ఆదాయం పెరిగేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




లారీలో పర్చూరు మీదుగా ఒంగోలు వైపు తరలి వెళుతున్న గ్రానైట్ రాళ్ళు

గ్రానైట్ అక్రమ రవాణాపై అధికారుల దృష్టి

గ్రానైట్ అక్రమ రవాణాపై అధికారులు దృష్టిసారించారు. వాణిజ్య పన్నులశాఖ ఆధ్వర్యంలో పర్చూరులో బుధవారం ఉదయాన్నే తనిఖీలు చేపట్టారు. గ్రానైట్ రాళ్ళతో వెళుతున్న మూడు లారీలను చీరాల ప్రత్యేక ఎసీటీవో లక్ష్మీకుమార్ తనిఖీలు చేయగా ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీతోపాటు, వేబిల్లు కూడా లేనట్లు గుర్తించారు. ఈసందర్భంగా ఎసీటీవో మాట్లాడుతూ చట్టప్రకారం వేబిల్లులు లేకుండా కూడా సరుకు చేరవేయరాదని, లారీ వద్ద నుండి బిల్లులు స్వాదీనం చేసుకున్నామని, వాటిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని పోయి చర్యలు తీసుకొంటామన్నారు.

వివాహానికి హాజరైన సినీ హీరో సంపూర్ణేష్‌బాబు

చదలవాడ (నాగులుప్పలపాడు): చదలవాడ గ్రామానికి చెందిన క్యారెక్టర్ ఆర్టిస్టు బండారు ప్రసన్నాంజనేయులు కుమారుడు రామాంజనేయులు, నాగజ్యోతిల వివాహం బుధవారం స్వగృహంలో జరిగింది. ఈ వివాహ వేడుకలకు సినీ హీరో సంపూర్ణేష్‌బాబు, ఈతరం ఫిలింస్ నిర్మాత పోకూరి రామారావులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం శ్రీరఘునాయక స్వామి ఆలయంలో పూజలు చేశారు.



సంపూర్ణేష్‌బాబుతో వధూవరులు, కుటుంబ సభ్యులు

'బోగస్ డిగ్రీ దారులను రక్షించే జీవో రద్దు చేయాలి'

కనిగిరి : వ్యవసాయ విద్యలో బోగస్ డిగ్రీ దారులను రక్షించే జీవో 64ను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తింగా వ్యవసాయ విద్యార్థుల ఆందోళనలో బాగంగా బుధవారం సీయస్‌పురం మండలంలోని శీలంవారిపల్లిలోని కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఆందోళన చేశారు. మూడు రోజులుగా రాష్ట్రంలోని వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని విద్యార్థులు సీఎస్‌పురం బస్టాండులో మానవహారం చేసి తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందిచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సెకండ్ సెమిస్టర్ మిడ్ పరీక్షను బహిష్కరించారు. జీవో నెంబరు 64తో ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ చేసిన విద్యార్థులకు తీరని నష్టం కలుగుతుందని విద్యార్థులు విమర్శించారు.బోగస్ డిగ్రీదారులను రక్షించేందుకు జీవో 64 విడుదల చేశారని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబరు 16లో మొదటి ఏడాది విద్యార్థులకే ఏవో, ఏపీవో ఇవ్వాలని ఉందని, జీవో నెంబరు 64లో బోగస్ డిగ్రీలు పెరిగి పోయే విధంగా ఉందని, దీంతో రైతాంగం నష్టపోతారని విమర్శించారు. రాష్ట్రం సాంకేతికంగా అభివృద్ది చెందదని అన్నారు.



ఆందోళన చేస్తున్న వ్యవసాయ విద్యార్థులు

అతిథిగృహం ప్రహరీ నిర్మాణానికి రూ.12లక్షలు మంజూరు

ఒంగోలుకర్నూల్‌రోడ్డు: ఒంగోలులో అర్‌అండ్‌బీ గెస్టుహౌస్ సుందరంగా మారనుంది. ప్రస్తుతం వున్న ఆర్‌అండ్‌బి గెస్టుహౌస్ దక్షిణం వైపు ప్రహరీ కొంతకాలంగా వర్షాలు తాకిడికి కూలిపోయింది. దానిస్థానంలో దక్షిణంవైపు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.12 లక్షలు మంజూచేస్తూ ఆర్‌అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రటరీ సుమితా ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల జిల్లాకు వచ్చిన ఆర్‌అండ్‌బీ శాఖమంత్రి ఆయ్యన్నపాత్రుడు ఆర్‌అండ్‌బీ గెస్టుహౌస్ నిర్మాణానికి సంబంధించి ఆంశంపై అధికారులతో చర్చించారు. ప్రస్తుతం ఉన్న 4గదులస్థానంలో 6 అతిథిగృహాలు నిర్మాణానికి ప్రతిపాదనలుతయారు చేయించాలని అధికారులను ఆదేశించారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
తర్లుపాడు బ్రాంచి, తర్లుపాడు పోస్ట్ & మండలం, ప్రకాశం జిల్లా

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తర్లుపాడు బ్రాంచి, తర్లుపాడు, ప్రకాశం జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: 1) శ్రీ భీమనబోయిన దొండులయ్య,** తండ్రి: పొట్టయ్య, సర్వే నెం.389/2, బిసి కాలనీ, తర్లుపాడు పోస్ట్ మరియు మండలం, ప్రకాశం జిల్లా-523332, **2) శ్రీమతి భీమనబోయిన కొండమ్మ,** భర్త: పొట్టయ్య, సర్వే నెం.389/2, బిసి కాలనీ, తర్లుపాడు పోస్ట్ మరియు మండలం, ప్రకాశం జిల్లా-523332, **(అకౌంట్ నెం: 31457304930)** వారు తేది.**16-03-2017** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.2,30,759/-** (అక్షరాల రెండు లక్షల ముప్పై వేల ఏడు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + **తేది.16-03-2017** నుండి వడ్డీ, కాస్ట్లు, ఇతర ఖర్చులు మొదలగునవి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.16-03-2017న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత ఋణగ్రహీత **తేది.27-03-2017న రూ.2,000/-** మరియు **తేది.24-05-2017న రూ.1,500/-** చెల్లించినారు.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.11-08-2017న** దిగువ పేర్కొన్న ఆస్తులను **లాంఛనాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.**16-03-2017** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.2,30,759/-** + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, కాస్ట్లు మరియు ఇతర ఖర్చులు మొదలగునవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తర్లుపాడు బ్రాంచి, తర్లుపాడు, ప్రకాశం జిల్లా** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పొదిలి సబ్ రిజిష్టర్ ఆఫీస్, తర్లుపాడు మండలం, తర్లుపాడు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెం.389/2లోని 75.5 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తి శ్రీ భీమనబోయిన దొండులయ్య, తండ్రి: పొట్టయ్య, నివాసం: తర్లుపాడు గ్రామం వారికి చెందినది. **(రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.147/2009, తేది.22-01-2009 ప్రకారం) హద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** శ్రీ భీమనబోయిన గాలెయ్య గారి స్థలం, **పడమర:** శ్రీ భీమనబోయిన పొట్టయ్య గారి స్థలం, **ఉత్తరం:** శ్రీ భీమనబోయిన చెంచయ్య గారి స్థలం.

తేది : **11-08-2017** — అధీకృత అధికారి
ప్రదేశం : తర్లుపాడు — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అద్దంకి టౌన్ బ్రాంచ్ (E-SBH), అద్దంకి పోస్ట్ & మండలం, ప్రకాశం జిల్లా

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అద్దంకి టౌన్ బ్రాంచి (E-SBH), అద్దంకి, ప్రకాశం జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ పరెల్ల వీరాంజనేయులు,** తండ్రి: లింగయ్య, డోర్ నెం.18-163, దామవారిపాలెం, అద్దంకి పోస్ట్ మరియు మండలం, ప్రకాశం జిల్లా-523201, హామీదారు : శ్రీ వేమూరి శ్రీనివాస రావు, తండ్రి: నరసింహం, డోర్ నెం.31-105, అభ్యుదయా నగర్, అద్దంకి పోస్ట్ మరియు మండలం, ప్రకాశం జిల్లా **(అకౌంట్ నెం:62277593752)** వారు తేది.**06-06-2017** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.9,62,601/-** (అక్షరాల తొమ్మిది లక్షల అరవై రెండు వేల ఆరు వందల ఒక రూపాయి మాత్రమే) + **తేది.07-06-2017** నుండి వడ్డీ, కాస్ట్లు, ఇతర ఖర్చులు మొదలగునవి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.07-06-2017న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత ఋణగ్రహీత **తేది.12-07-2017న రూ.30,000/-** చెల్లించినారు.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.10-08-2017న** దిగువ పేర్కొన్న ఆస్తులను **లాంఛనాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.**06-06-2017** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.9,62,601/-** + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, కాస్ట్లు మరియు ఇతర ఖర్చులు మొదలగునవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అద్దంకి టౌన్ బ్రాంచి (E-SBH), అద్దంకి, ప్రకాశం జిల్లా** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

ప్రకాశం జిల్లా, అద్దంకి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, అద్దంకి మండలం, అద్దంకి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, డోర్ నెం.18-141 సమీపంలో సర్వే నెం.1038లోని 90 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తి **శ్రీ పరెల్ల వీరాంజనేయులు,** తండ్రి: లింగయ్య, నివాసం: అద్దంకి వారికి చెందినది. **(రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.2145/2012, తేది.11-07-2012 ప్రకారం) హద్దులు: తూర్పు:** శ్రీ షేక్ జాన్ సాహేబ్ గారి ఇంటి స్థలం, **దక్షిణం:** పంచాయితీ బజార్, **పడమర:** పడమర దాడి సుబ్బారావు గారి ఇంటి స్థలం, **ఉత్తరం:** శ్రీ షేక్ మస్తాన్ గారి ఇంటి స్థలం.

తేది : **10-08-2017** — అధీకృత అధికారి
ప్రదేశం : అద్దంకి — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇష్టారాజ్యంగా బోరు బావుల తవ్వకం



కనిగిరి- హనుమంతునిపాడు రోడ్డు మార్గంలో తవ్వి వదిలేసిన బోరుబావి

- తవ్వి వదిలేసినవి 10 వేల పైమాటే
- వాల్టా చట్టానికి తూట్లు
- నిర్లక్ష్యంగా అధికార యంత్రాంగం

కనిగిరి : బోరుబావుల తవ్వకం ఇష్టారాజ్యంగా మారింది. తవ్వి వదిలేసిన బోర్లు, చిన్నారుల పాలిట మృత్యుపాశాలుగా మారాయి. వాల్టా చట్టానికి తూట్లు పొడిచి బోరు బావులు తవ్వుతున్న అధికార యంత్రాగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఎందరో చిన్నారులు బోరు బావుల్లో పడి రాలిపోతున్నారు. కనిగిరి ప్రాంతంలో తవ్వి వదిలేసిన బోరు బావులు 10 వేల పైనే ఉంటాయని అంచనా.

బోరు వేయటం అంటే మంచినీళ్ల ప్రాయంగా మారింది. అవసరం కోసం వేశారంటే నీరు పడని బోర్లను అలాగే వదిలేస్తున్నారు. జిల్లాలోని పశ్చిమప్రాంతం కరువు సీమ కావటంతో వ్యవసాయపరంగా లేదా తాగునీటి అవసరాలకు బోర్లను విచ్చలవిడిగా వేస్తున్నారు. ప్రధానంగా జిల్లాలోని కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, కంభం, ఎర్రగొండపాలెం, పుల్లల చెరువు తదితర ప్రాంతాల్లో బత్తాయి, నిమ్మతోటలు అధికంగా ఉండటంతో బోర్ల తవ్వకం విస్తారంగా సాగుతుంది. ఒక గ్రామానికి బోరుబండి వెళ్తే అవసరం ఉన్నా లేకున్నా బండి గ్రామానికి వచ్చిందని బోరు వేయించే పరిస్థితులు ఉన్నాయి.



కొత్తూరు వాగు పొలాల వద్ద బోరుబావి

తవ్వి వదిలేసిన బోర్లు 10 వేలకు పైనే...

కరువు పరిస్థితుల నేపథ్యంలో ఒక్కో రైతు కనీసం సగటున మూడు బోర్లు వేసి ఉంటారని అంచనా. నీరుపడితే బోరుకు మోటారు బిగించడం, పడకుంటే ఎవరు పట్టించుకుంటారులే అని అలాగే వదిలేస్తున్నారు. కొందరు రైతులు కేసింగ్‌పైపులను బయటకు తీసి అలాగే వదిలేస్తున్నారు. కేసింగ్ పైపులను తీసి వేసే సమయంలో బోరు గొయ్యి పెద్దదిగా మారి ప్రాణాలు మిగేదిగా మారుతుంది. ఇలా వదిలేసిన బోర్లు 10 వేలకు పైనే ఉంటాయని అంచనా. గ్రామీణ ప్రాం తాల్లో నివాసాలకు సమీపంలోనే పండ్లతోటలు, భూములు ఉండటంతో ఆటలు ఆడుకునేందుకు వెళ్లిన చిన్నారులు బోరు గొయ్యిల్లో పడుతున్న పరిస్థితి ఉంది.

బోర్లకు అనుమతి ఇలా...

బోరు కొత్తగా నిర్మించాలంటే ఎక్స్‌ఆఫిషియో కమిటీ ఉంటుంది. చైర్మన్, తహసీల్దార్, వైస్ చైర్మన్, ఎంపీడీవో, సర్పంచ్, ఇద్దరు ఎంపీటీసీలు సభ్యులుగా ఉంటారు. ఆర్‌డబ్ల్యూఎస్, అటవీ రేంజ్ అధికారి, పీఆర్ ఏఈలు సభ్యులుగా ఉంటారు. బోరు వేయాలంటే విధిగా ఈ కమిటీ అనుమతి తీసుకోవాలి. ఆ దాఖలాలు ఎక్కడ కనిపించలేదు. బోరు బావులు తవ్వాలంటే ముందుగా వాల్టా చట్ట నిబంధనలు మేరకు రెవెన్యూ అధికారుల అనుమతి విధిగా పొందాలి. జియాలజిస్టులు నీళ్ల పడవని నివేదికలు ఇచ్చినా, పాతకాలపు పద్ధతులతో బోరుబావులు వేయించడం, నీరు పడకుంటే వదిలివేయటం పరిపాటిగా మారింది. జిల్లాలో వాల్టా చట్టాన్ని అమలు చేస్తున్న పరిస్థితి ఏ ప్రాంతంలో లేదు. గ్రామాల్లో వీఆర్వోల ఎదుటనే విచ్చలవిడిగా వేస్తున్న తమకేందుకులే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు.

నిర్లక్ష్యంగా అధికారులు

పామూరు మండలం, బొట్లగూడూరులో తోటి పిల్లలతో ఆడుకుంటూ సమీపంలోని బోరుబావిలో పడి చిన్నారి కార్తీక్ మృతిచెందిన సమయంలో అధికారులు హడావుడి చేసినా ఆ తర్వాత పట్టించుకున్న పాపాన పోలేదు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా మంచాల, చిత్తూరు, గుంటూరు, కరీంనగర్ తదితర జిల్లాలో ఎందరో చిన్నారులు బోరుబావుల్లో పడి మృతిచెందిన ఘటనలు జరిగాయి. ఘటనలు జరిగిన సమయంలోనే హడావుడి చేస్తున్నారు. బోరుబావుల యజమానులకు అవగాహన కల్పించడం, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవటం కనిపించడం లేదు. కనీసం ఆ బోరు బావులను పూడ్చించాలన్న అలోచన లేకపోవటం విమర్శలకు తావిస్తుంది. ఇప్పటికైనా బోరుబావులపై రైతులు, అధికారుల్లో మార్పురావాలి.

రాళ్లు పెట్టి వదిలి వేస్తున్నారు

గిద్దలూరు : నీరు పడని బోరు బావి గుంతలను నిర్లక్ష్యంగా వదిలి వేస్తుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. నిర్లక్ష్యంగా వదిలి వేసిన బోరుబావుల గుంతలలో చిన్నారులు పడి మృత్యువాతకు గురవుతున్న విషయం విధితమే. వర్షాభావ పరిస్థితుల కారణంగా గిద్దలూరు నియోజకవర్గంలో డీప్ బోర్ల డ్రిల్లింగ్ నిత్యం పొలాల్లో, గ్రామాల్లో జరుగుతూనే ఉంటుంది. అందిన సమాచారం మేరకు గత ఆరు నెలలుగా ప్రతిరోజు 10కి పైగా డీప్‌బోర్ల డ్రిల్లింగ్ జరుగగా అందులో సగం బోర్లకు కూడా నీరు పడని పరిస్థితి నెలకొంది. నీరు పడకపోతే ఆ బోరు బొక్కలపై రాళ్లు పెట్టి నిర్లక్ష్యంగా వదిలి వేస్తున్నారు. భవిష్యత్తులో నీరు చేరుతుందేమోనన్న ఆశతో బొక్కను పూడ్చివేయకుండా కేసింగ్ పైపు తీసివేసి బొక్కపైన రాళ్లు ఉంచుతున్నారు. కాలక్రమేణ రాళ్లు పక్కకు పడిపోయి బొక్క కనిపిస్తుండగా సమీపంలో పిచ్చిమొక్కలు పెరిగి చాలాసార్లు రైతులు అటుగా వెళుతూ కాళ్లు పెట్టి కిందపడిన ఘటనలు అనేకం ఉన్నాయి. అయితే పెద్దవారు కావడంతో బొక్క లోపలికి పడిపోలేక చిన్నపాటి దెబ్బలతో సరిపోతున్నది. చిన్నారులు అయితే లోపలికి పడిపోయే ప్రమాదం ఉంది. బేస్తవారపేట లాంటి మండలాలలో నిమ్మ, బత్తాయి తోటలలో నీరు పడక ఒక్కొక్క పొలంలోనే మూడు నాలుగు బోర్లు వేస్తున్నారు. నీరు పడకపోతే రాళ్లు పెట్టి వదిలివేస్తున్న దృశ్యాలు ఎక్కువగా కనిపిస్తాయి. తాగునీటి సమస్య పరిష్కారానికి గ్రామాలలో ఇటీవల డీప్‌బోర్లు వేస్తున్నప్పటికీ భూగర్భజలాలు అందక చుక్కనీరు పడని పరిస్థితి నెలకొనగా చాలాచోట్ల రాళ్లు పెట్టి వదిలి వేస్తున్నారు. అదృష్టవశాత్తు ప్రమాదాలు జరుగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నప్పటికీ కుక్కలు, పందులు లాంటి జంతువులు రాళ్లను పక్కకు తోసిన సందర్భాలలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. బోర్లు వేసిన యజమానులు నీరు పడకపోతే కేసింగ్ పైపు అలాగే ఉంచి పైన క్యాప్ ఏర్పాటు చేయడమే కాకుండా దానిపై చిన్నపాటి కట్టకం కడితే అవసరమైనప్పుడు కట్టడం తొలగించి బోరు ఉపయోగించుకునే వెసులుబాటు ఉంటుంది. ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉండవు. అందిన సమాచారం మేరకు నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో 400కు పైగా బోర్లకు రాళ్లు పెట్టి వదిలివేసినట్లు తెలిసింది. తోటలలో ఇలా వదిలివేసిన బోర్లు ఎక్కువగా ఉన్నాయి.



గిద్దలూరు ప్రాంతంలో తవ్వి వదిలేసిన బోరుబావి



దోర్నాల మండలం తిమ్మాపురం పొలాల్లో వదిలేసిన బోరు, తర్లుపాడు మండలం నాగెళ్లముడుపులో నీరు పడక వదిలేసిన బోరు

మృత్యు కుహరాలు


- బోరు బావులపై వీడని నిర్లక్ష్యం
- ప్రమాదం జరిగినప్పుడే చర్యలు

మార్కాపురం: నీటి కోసం తవ్వుతున్న బోరు బావులు పిల్లల ప్రాణాలను బలిగొంటున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడో ఒక చోట ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు హడావుడిగా అధికారులు బోరు బావుల పూడ్చివేతకు ఆదేశాలు ఇవ్వటం తప్ప ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదు. వందల అడుగుల లోతుకు బోర్లు తవ్వి నీరు పడక పోవటంతో వదిలేస్తున్న బోరు బావులు చిన్నారుల ప్రాణాలను బలిగొంటున్నాయి. గతంలో ఒకసారి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చర్యలు తీసుకొని ఖాళీగా ఉన్న బోరుబావులను మూసివేయాలని మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఆ సమయంలో ఇళ్ల మధ్య ఉన్న నిరుపయోగ బోర్లను అధికారులు మూసివేయించారు. ప్రస్తుతం మార్కాపురం డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో నివాసాల మధ్య బోర్లు తవ్వి నీరు పడకపోతే వదిలి వేయకుండా పూడ్చివేస్తున్నారు. కానీ, పొలాల్లో వేసిన బోర్లు మాత్రం అలాగే వదిలివేస్తున్నారు. గత రెండేళ్లుగా వర్షాభావ పరిస్థితుల కారణంగా డివిజన్‌లో పంటలను కాపాడుకునేందుకు అధిక సంఖ్యలో రైతులు బోర్లను తవ్వారు. ఈ ఏడాది డివిజన్‌లో దాదాపుగా 6 వేలకు పైగా వ్యవసాయ బోర్లు తవ్వినట్లు అంచనా. అయితే పుల్లలచెరువు, ఎర్రగొండపాలెం, దోర్నాల తర్లుపాడు మండలాల్లో నీరు పడకుండా ఉండిపోయిన బోర్లు అధికంగా ఉన్నాయి. త్రిపురాంతకం మండలంలో ఎక్కువగా బోర్లు తవ్వినప్పటికీ కొద్ది బోర్లు మాత్రమే నీరు పడకుండా ఉన్నాయి. కాగా ఈ మండలాల్లో పొలాల్లో వేసిన బోర్లలో నీరు రాని వాటిని రైతులు అలాగే వదిలేస్తున్నారు. కొందరు కేసింగ్ పైపులను తొలగించి మొక్కుబడిగా పైన మట్టిని కప్పివేయటంతో ఇవి ప్రమాదకరంగా మారాయి.

మరి కొందరు బోర్లలో నీరు పడకపోయినా వర్షాకాలంలో నీరు రాకపోతాయా అని కేసింగ్ పైపులను ఉంచి వదిలేస్తున్నారు. వాల్టా చట్టం తీసుకొచ్చినప్పటికీ ఎక్కడా ఇవి అమలు కావటం లేదు. రైతుల అవసరం, అధికారుల ఉదాశీన వైఖరి కారణంగా విచ్చల విడిగా బోర్లు తవ్వేస్తున్నారు. ఈ కారణంగా నీరు రాని బోర్లన్నీ పొలాల్లో మృత్యు కుహరాలుగా కనిపిస్తున్నాయి.

మొక్కల పెంపకంతో ఆహ్లాదం

- సుందరంగా ముండ్లమూరు పోలీస్‌స్టేషన్
- ఎస్సై కృషితో పచ్చదనం-పరిశుభ్రత



మొక్కలకు నీరు పెడుతున్న ఎస్సై బాలరంగయ్య

ముండ్లమూరు : పోలీసుస్టేషన్ మొక్కలతో ఆహ్లాదకరంగా మారింది. ఉద్యానవనాన్ని తలపిస్తుంది. ముండ్లమూరు ఎస్సై బాలరంగయ్య రాజమండ్రి సమీపంలోని కడియం నర్సరీ నుంచి పలురకాల మొక్కలు తెప్పించి ఆవరణలో పెంచుతున్నారు. ఆర్‌కే ఫ్రాన్స్, టైకాస్, క్రొటాన్స్, మెట్ట తామర, గోల్డెన్ బుష్, స్టార్ లైట్, ఫైన్ యాపిల్, రెడ్‌బుష్ తదితర మొక్కలతో పాటు గ్రాస్ లాన్‌ను పెంచారు. ప్రత్యేక శ్రద్ధ కనపరిస్తూ ప్రతిరోజు మొక్కలకు ఎస్సై స్వయంగా నీటిని పెడుతూ సుందరంగా తీర్చిదిద్దారు.

అక్కడకు వచ్చిన వివిధ గ్రామాలకు చెందిన వారికి మొక్కల పెంపకంపై ఆసక్తిని రేకెత్తిస్తూ వారివారి గ్రామాల్లో మొక్కలు పెంచాలని ప్రోత్సహిస్తున్నారు. ఎస్సై తన సర్వీసు కాలంలో ఎక్కడ పనిచేసినా కూడా ముందుగా పచ్చదనం-పరిశుభ్రతకే ప్రాధాన్యత ఇస్తుంటారు. జిల్లాలో ఏ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసినా మొక్కలు నాటి పెంచి పోషించడం ఆయన అభిరుచి. దర్శి డీఎస్పీ రాంబాబు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

ఆహ్లాదం కోసం

ఎస్సై పి.బాలరంగయ్య, ముండ్లమూరు



పనిచేసే చోట పచ్చని మొక్కలు ఉంటే ఎంతో ఆహ్లాదాన్ని ఇస్తాయి. తీరిక సమయంలలో వాటి ఆలనాపాలన చూస్తూ గడపడం ఆనందాన్ని ఇస్తుంది.



పచ్చదనంతో స్టేషన్ ఆవరణలో ఆహ్లాదంగా తయారైన గార్డెన్

చెక్‌డ్యాంలకు జలకళ

దొనకొండ : ప్రజలకు తాగేందుకు, రైతులకు వ్యవసాయం నిమిత్తం భూగర్భజలాలను పెంపొందించుకొవాలనే ధ్యేయంతో ప్రభుత్వం నీరు- చెట్టు కార్యక్రమాల్లో బాగంగా చేపట్టిన చెక్‌డ్యాంలకు నేడు జళకళతో సంతరించుకున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో నీరు-చెట్టు కింద చెక్‌డ్యాంల వద్ద చేపట్టిన పూడిక తీత పనులు, ఉపాధిహామీ పథకం ద్వారా రైతువారీ కుంటల నిర్మాణం పనులు చేపట్టారు. ఇటీవల వారం రోజులుగా మండలంలోని అన్ని ప్రాంతాల్లో అడపాదడపా భారీగా వర్షం కురుస్తుండటంతో చేపట్టిన పనులు సఫలీకృతమయ్యాయి.కురిసిన వర్షాలకు కుంటలకు, చెక్‌డ్యాంలకు నీరు చేరుకొని నిల్వవుండగా ఎండిన బోర్లకు నీరుచేరటం, పశువుల దాహర్తి తీర్చేందుకు ఎంతో ఉపయోగకరంగా మారాయి. ప్రభుత్వం మంచి ఉద్దేశంతో కోట్ల రూపాయల ఖర్చుతో చేపట్టిన పనులు రైతులకు ఎంతో ప్రయోజనకరంగా మారాయని పలువురు రైతులు తెలుపుతున్నారు.



దొనకొండ వద్ద చెక్‌డ్యాంకు చేరుకున్న వర్షపునీరు

బోర్లకు సమృద్ధిగా నీరు అందింది

శృంగారపు నాగసుబ్బారెడ్డి, రైతు, ఎన్.ఎన్.పల్లె



నీరు-చెట్టు పథకం ద్వారా చెరువులు, చెక్‌డ్యాంల వద్ద చేపట్టిన నీటి కుంటల నిర్మాణ పనుల వలన ప్రస్తుతం కురిసిన వర్షాలకు నీరు చేరింది. దాంతో బోర్లకు సమృద్ధిగా నీరు చేరింది. రైతులు వారి పొలాల్లో సైతం కుంటలు తవ్వుకుంటే భవిష్యత్‌లో ఎంతో మేలు జరుగుతుంది. పంటల దిగుబడి ఆశించిన మేరకు పెరుగుతుంది.

ఏకరూప దుస్తులు అందేదెప్పుడో!

- విద్యార్థులకు అందని యూనిఫాం దుస్తులు
- విద్యాశాఖ నిర్లక్ష్యంతో ఇబ్బందులు

బల్లికురవ: కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యార్థులకు ఏకరూప దుస్తులు (యూనిఫాం) అందించేలా చర్యలు చేపట్టిన ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో మాత్రం ఆచరణ జరగడం లేదు. పాఠశాలలు తెరిచి రెండు మూడు మాసాలు దాటుతున్నా అందించే చర్యలు మాత్రం లేవు. దీంతో విద్యార్థులు సాధారణ దుస్తుల్లోనే పాఠశాలలకు వస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో గత ఏడాది ఉన్న కొద్దో గొప్పో యూనిఫాంలు అందించిన విద్యార్థులకు ఉపయోగపడటం లేదు. అందరు డ్రస్సు కోడ్ లేకుండానే వస్తున్నారు. ప్రతిఏటా విద్యా సంవత్సరం చివరలో యూనిఫాం అందించి ఉపయోగం లేకుండా చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. విద్యాశాఖ నిర్లక్ష్యం వలనే ఇలాంటి పరిస్థితి తలెత్తుతుందని వారు ఆరోపిస్తున్నారు. జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 2999 ఉన్నాయి.

వీటిలో 4.70 లక్షల మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. ప్రతి విద్యార్థికి పాఠశాల పునః ప్రారంభం రోజునే రెండు జతల యూనిఫాం అందించాల్సి ఉంది. కానీ, ఇంతవరకు ఎక్కడా పంపిణీ చేయలేదు. దీంతో విద్యార్థులు యూనిఫాంలు లేకుండానే పాఠశాలలకు వస్తున్నారు. కొందరు గతంలో ఉన్న యూనిఫాం వేసుకుని వస్తుండగా కొందరు రంగు రంగుల దుస్తులు ధరించి వస్తున్నారు.



దీంతో విద్యార్థుల మధ్య తారతమ్యం బయటపడే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం ఈ ఏడాది అయినా సకాలంలో విద్యార్థులకు యూనిఫాంలు అందించే చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పాఠశాలల్లో నిధులు ఉండి కూడా యూనిఫాం అందించలేక పోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇంతవరకు యూనిఫాం ఇవ్వలేదు

మాలపాటి అనుదీప్‌కుమార్, 10వ తరగతి విద్యార్థి, బల్లికురవ



పాఠశాల తెరిచి రెండు నెలలు దాటుతున్నా ఇంతవరకు యూనిఫాం ఇవ్వలేదు. గత ఏడాది ఇచ్చినవి ఉంటే వారానికి రెండురోజులు వేసుకుని వస్తున్నాను. గతంలో కూడా కొలతలు సరిగ్గా లేవు. వెంటనే యూనిఫాంలు అందించే చర్యలు చేపట్టాలి.

యూనిఫాం లేకపోతే మందలిస్తున్నారు

జంద్రాజుపల్లి జాషువ, 9వ తరగతి, విద్యార్థి బల్లికురవ



యూనిఫాం వేసుకురాకపోతే ఉపాధ్యాయులు మందలిస్తున్నారు. గత ఏడాది ఇచ్చినవి చినిగిపోయాయి. ఈ ఏడాది ఇంతవరకు అందించలేదు. అధికారులు స్పందించి యూనిఫాంలు అందించాలి. మా తల్లిదండ్రులు కూడా యూనిఫాం సొంత డబ్బులు వెచ్చించి కుట్టిస్తామని చెబుతున్నారు.

ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రాలేదు

బి.వీరరాఘవులు, ఎంఈవో బల్లికురవ



విద్యార్థుల యూనిఫాం గురించి ఇంతవరకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. గత ఏడాది కూడా చివరిలో వచ్చాయి. ఇప్పటికే ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశాం. యూనిఫాం లేని విద్యార్థులను మందలించవద్దని ఉపాధ్యాయులకు తెలియజేశాం.

'ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన' ముఖ్య ఉద్దేశం?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 2020, 2024, 2028 ఒలింపిక్స్‌ల్లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?
ఎ) పుల్లెల గోపిచంద్ బి) వీరేన్ రస్కిన్హ
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా

2. భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కాలే

3. కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?
ఎ) ఊహురు కెన్యాట్ట బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమ్ కెన్యాట్ట డి) మవాయి కిబాకి

4. 2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13

5. కేంద్ర సెన్సార్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహాలని డి) అదూర్ గోపాలకృష్ణన్

6. 2017లో లండన్ వేదికగా జరిగిన 'ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్' జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?
ఎ) నీరజ్ చోప్రా బి) దవింద్‌సింగ్ ఖాంగ్
సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్

7. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?
ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9

8. పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను 'నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్' ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?
ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ

9. పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే 'ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన(పిఎంబిజెపై)' కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?
ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యాన

10. 2017 నవంబరు 28న జరిగే 'ప్రపంచ భాగస్వామ్య సదస్సు'కు ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
సి) మద్రాస్ డి) హైదరాబాద్

11. మసూమా ఎబ్టేకర్, మౌలావర్ధి అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?
ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్

12. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సేథి
సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్

13. కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం 'ఈ-శక్తి' అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?
ఎ) స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బి) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
డి) నేషనల్ బ్యాంక్ ఫర్ రూరల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్

14. 'BIMSTEC'కి సంబంధించి సరైనది?
ఎ) బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్
బి) 1997 జూన్ 6న ప్రారంభం
సి) సభ్యదేశాలు - బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్, శ్రీలంక డి) పైవన్నీ

15. 2017 ఆగస్టు 8న 'BIMSTEC' దేశాలు తమ తొలి విపత్తు నిర్వహణ విన్యాసాలను ఏ నగరంలో ప్రారంభించాయి?
ఎ) థింపు(భూటాన్)
బి) జయవర్ధనపుర కొట్టె(శ్రీలంక)
సి) న్యేపిడా(మయన్మార్)
డి) న్యూఢిల్లీ(ఇండియా)

16. అయోధ్య వివాదానికి సంబంధించి అన్ని కేసుల పరిశీలనకు సుప్రీం కోర్టు ఇటీవల నియమించిన ముగ్గురు జడ్జీల కమిటీకి నేతృత్వం వహిస్తున్నది?
ఎ) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ కురియన్ జోసఫ్
డి) జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్

17. 2017కి గాను UEFA సూపర్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్
బి) యునైటెడ్ మాంచెస్టర్స్ క్లబ్
సి) బార్సిలోన క్లబ్ డి) మిలాన్ క్లబ్

18. 2017 ఆగస్టులో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' సందర్భంగా 'గజయాత్ర' ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. 'ఏనుగుల దినోత్సవం' ఎప్పుడు?
ఎ) ఆగస్టు 16 బి) ఆగస్టు 9
సి) ఆగస్టు 8 డి) ఆగస్టు 12

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



19. అంగారక గ్రహంపై మేఘాల దృశ్యాలను చిత్రీకరించిన 'క్యూరియాసిటీ' రోవర్ ఏ దేశానికి చెందింది?
ఎ) జపాన్ బి) రష్యా సి) ఇండియా డి) అమెరికా

20. 2017 అక్టోబరు 19 నుంచి 29 వరకు రష్యా, భారత్ సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) వరుణ బి) గరుడ సి) ఇంద్ర డి) మిత్రశక్తి

21. పదవికి రాజీనామా చేసిన గురుదీప్‌సింగ్ సప్పాల్ స్థానంలో నియమితులైన రాజ్యసభ టి.వి. నూతన సిఇఒ?
ఎ) సూర్యప్రకాశ్ బి) వెంపటి శశిశేఖర్
సి) శోభాసేన్ డి) మృదులాసిన్హా

22. 2017 ఆగస్టు 9, 10 తేదీల్లో 'ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్'ను నిర్వహించిన నగరం?
ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
సి) అలహాబాద్ డి) కోల్‌కతా

23. 'భారత్-ఆసియాన్ దేశాల యువసదస్సు'కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) భోపాల్(మధ్యప్రదేశ్)
బి) మాండలే(మయన్మార్)
సి) కంపాంగ్ చామ్(కంబోడియ)
డి) సిసిలి(ఇండోనేషియా)

24. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇటీవల రూపొందించిన మూకీ(సంజ్ఞలు) భాషలో 'జనగణమన'కు దర్శకత్వం వహించింది?
ఎ) మధుర్ బండార్కర్ బి) అభిషేక్ చాబే
సి) గోవింద్ నిహలాని డి) అలంక్రిత్ శ్రీవాస్తవ్

25. 2017 ఆగస్టులో భారత కోస్ట్‌గార్డ్ దళం ప్రవేశపెట్టిన తీరగస్తీ నౌక?
ఎ) ఐఎన్ఎస్ మిత్ర బి) ఐఎన్ఎస్ మౌర్య
సి) ఐఎన్ఎస్ శౌర్య డి) ఐఎన్ఎస్ సుచిత్ర

26. 2017కి గాను 'ద హ్యూగో అవార్డు' పొందిన నవల 'ద ఒబిలిస్క్ గేట్' రచయిత?
ఎ) ఎన్.పి.ఉల్లేఖ్ బి) నోరా.కె.జెమిసిన్
సి) జేవియర్ మోరో డి) అనురాధ రాయ్

27. 2017 నవంబరులో జరగాల్సిన అండర్ 19 క్రికెట్ ఆసియా కప్ ఆతిథ్య వేదికను బెంగళూరు నుంచి ఎక్కడికి మార్చారు?
ఎ) శ్రీలంక బి) మలేషియా
సి) బంగ్లాదేశ్ డి) పాకిస్థాన్

28. కుష్ఠు వ్యాధి నివారణ కోసం పోరాడి ఇటీవల మరణించిన 'రూత్‌ఫౌ'ని ఏ దేశంలో మరో 'మదర్ థెరిసా'గా వ్యవహరిస్తున్నారు?
ఎ) పాకిస్థాన్ బి) కజకిస్థాన్
సి) శ్రీలంక డి) నేపాల్

29. కజకిస్థాన్ రాజధాని ఆస్తానా వేదికగా ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మహేశ్వరి చౌహాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) ఆర్చరీ బి) బాక్సింగ్ సి) టెన్నిస్ డి) షూటింగ్

30. 'దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన'లో భాగంగా కేంద్రం ప్రారంభించిన 'ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన' ముఖ్య ఉద్దేశం?
ఎ) అసహాయ వర్గాలకు పెన్షన్ అందించడం
బి) వ్యవసాయ రంగంలో ఉచిత ట్రాక్టర్లు అందించడం
సి) గ్రామీణ ప్రాంతాల్లో రవాణా స్వయం సహాయక సంఘాలు నిర్వహించడం
డి) బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ పరపతిని పెంచడం

31. ఎడిస్ ఈజిప్ట్ ద్వారా సంక్రమించే జికా వైరస్ క్యూలెక్స్ దోమల ద్వారా సంక్రమిస్తుందని ఏ దేశ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడించాయి?
ఎ) కెనడా బి) సెనెగల్ సి) పెరూ డి) బ్రెజిల్

32. SATH(సస్టైనయిబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్) కార్యక్రమంలో భాగంగా 'నీతి ఆయోగ్' ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) కర్ణాటక బి) అసోం సి) హర్యాన డి) ఉత్తరప్రదేశ్

33. SATH కార్యక్రమంలో భాగంగా 'నీతి ఆయోగ్' విద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) బీహార్ బి) ఒడిశా సి) జార్ఖండ్ డి) మధ్యప్రదేశ్

34. ఏ కార్యక్రమం 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మోదీ నూతన భారత నిర్మాణం కోసం 'సంకల్ప్ సె సిద్ధి' అనే ప్రచారానికి పిలుపునిచ్చారు?
ఎ) చంపారన్ ఉద్యమం
బి) క్విట్ ఇండియా ఉద్యమం
సి) సహాయ నిరాకరణ ఉద్యమం
డి) శాసన ఉల్లంఘన ఉద్యమం

35. ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురిలో లేనివారు?
ఎ) స్మృతి ఇరాని బి) అహ్మద్ పటేల్
సి) శంకర్ సింఘ్ వాఘేలా డి) అమిత్‌షా

36. ఇటీవల మరణించిన కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత అజ్మీర్ ఎం.పి. సన్వర్‌లాల్ జాట్ ఏ పార్టీకి చెందినవారు?
ఎ) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సిపి)
బి) భారతీయ జనతాపార్టీ(బిజెపి)
సి) ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్ఎల్‌డి)
డి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సి)

37. ఆసియా సొసైటీ నుంచి 2017కి గాను 'ఆసియా గేమ్ చేంజర్స్ అవార్డు'కి ఎంపికైనది?
ఎ) నరేంద్ర మోదీ బి) రవీంద్ర జడేజా
సి) జాక్ మా డి) దేవ్ పటేల్

38. 17 దేశాలు పాల్గొన్న 'హర్ట్ ఆఫ్ ఆసియా' 8వ సమావేశానికి 2017 ఆగస్టులో ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) ఆస్తానా(కజకిస్థాన్) బి) ఇస్తాంబుల్(టర్కీ)
సి) బాకు(అజర్‌బైజాన్) డి) న్యూఢిల్లీ(ఇండియా)

39. ప్రపంచ యువజన దినోత్సవంగా ఆగస్టు 12ని ఐక్యరాజ్య సమితి ఎప్పటి నుంచి నిర్వహిస్తుంది?
ఎ) 2000 బి) 1975 సి) 2002 డి) 1989

40. భారత్‌లో తొలిసారి 'విపత్తు నిర్వహణ సంస్థ'ను రైల్వే శాఖ ఏ గ్రామంలో ఏర్పాటు చేస్తుంది?
ఎ) హెజ్జాల(బెంగళూరు) బి) బికనూర్(తెలంగాణ)
సి) యలమంచలి(ఆంధ్రప్రదేశ్)
డి) గుర్‌గామ్(హర్యాన)

41. 2016 గణాంకాల ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వెలువరించిన నివేదిక ప్రకారం 2021 నాటికి ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న నగరం?
ఎ) ఢిల్లీ(ఇండియా) బి) హనోయ్(వియత్నాం)
సి) టోక్యో(జపాన్) డి) ముంబై(ఇండియా)

42. యు ట్యూబ్‌కు పోటీగా 2017 ఆగస్టు 10న ఫేస్‌బుక్ ప్రారంభించిన చానల్?
ఎ) బీ మై ఐస్ బి) విర్గో సి) వాచ్ డి) లిటిల్ వండర్

43. ఒలింపిక్ పతకం సాధించే సత్తా కలిగిన క్రీడాకారుల సహాయం కోసం ప్రారంభించిన 'టార్గెట్ ఆన్ ఒలింపిక్ పోడియం'లో చోటు పొందిన అతి పిన్న వయస్కుడు(15 ఏళ్లు) శపథ్ భరద్వాజ్ ఏ క్రీడాకారుడు?
ఎ) బ్యాడ్మింటన్ బి) స్విమ్మింగ్
సి) బాక్సింగ్ డి) షూటింగ్

44. భారత్‌తో సహా 80 దేశాలకు వీసా రహిత ప్రవేశానుమతి ఇస్తున్నట్లు ప్రకటించిన దేశం?
ఎ) సౌదీఅరేబియా బి) టర్కీ సి) ఫిజి డి) ఖతార్

సమాధానాలు

		13) డి	21) బి	29) డి	37) డి
		14) డి	22) ఎ	30) సి	38) డి
1) సి	7) బి	15) డి	23) ఎ	31) డి	39) ఎ
2) బి	8) డి	16) బి	24) సి	32) సి	40) ఎ
3) ఎ	9) సి	17) ఎ	25) సి	33) ఎ	41) ఎ
4) డి	10) డి	18) డి	26) బి	34) బి	42) సి
5) ఎ	11) ఎ	19) డి	27) బి	35) సి	43) డి
6) బి	12) బి	20) సి	28) ఎ	36) బి	44) డి

ఉద్యోగాలు

ఎన్‌హెచ్‌ఎఐ

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఎఐ)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 18
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: బిఇ/ బిటెక్(సివిల్) ఉత్తీర్ణతతోపాటు రోడ్ & హైవే వర్క్స్‌లో ఏడాది అనుభవం ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.50,000
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Chief General Manager(Tech) & Regional Officer, Chennai
National Highways Authority of India Regional Office - Chennai
SRI Tower, 3rd Floor, DP - 34(SP), Industrial Estate, Guindy, Chennai, Tamil Nadu - 600032 **వెబ్‌సైట్:** www.nhai.org

ఆర్మీ వార్ కాలేజ్

మధ్యప్రదేశ్, మహౌలోని ఆర్మీ వార్ కాలేజ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 10
పోస్టులు: ఎల్‌డిసి 3, సివిలియన్ మోటార్ డ్రైవర్ 2, కుక్ 1, సూపర్‌వైజర్ 3, ఫాటిగ్‌మన్ 1
అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్/ ఇంటర్ ఉత్తీర్ణత + నిమిషానికి 30 పదాల టైపింగ్ వేగం+ ఏడాది అనుభవం ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 27
చిరునామా: The Presiding Officer, Civilian Direct Recruitment(Scrutiny of Applications) Board, Junior Command Wing, Army War College, Mhow, Madhya Pradesh - 453441

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64

2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5

3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27

4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం

5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం

6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బోర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ

7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్

8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అసోం డి) పశ్చిమ బెంగాల్

9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు

10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ

11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు

12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950

13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ

14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్

15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక

16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ



17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు

18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983

19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68

20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002

21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ

22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు

23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి

24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి

25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్

27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో

28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్

29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి

30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్‌వాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున

31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్

32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) ఝుం

33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు

34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప

35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు

36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ

37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప

38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్

39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్

40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి	7) బి	13) డి	19) సి	26) సి	33) డి	40) ఎ
2) డి	8) సి	14) బి	20) బి	27) డి	34) సి	
3) సి	9) సి	15) డి	21) ఎ	28) బి	35) సి	
4) డి	10) డి	16) బి	22) బి	29) ఎ	36) బి	
5) డి	11) సి	17) ఎ	23) డి	30) సి	37) బి	
6) సి	12) డి	18) సి	24) డి	31) డి	38) సి	
			25) సి	32) ఎ	39) డి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియొమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజీఎన్‌టీయు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజీఎన్‌టీయు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలి

త్రిపురాంతకం: మాత, గోమాత, భూమాత, మఠమందిరాలు, ధర్మగ్రంథాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి యక్కలి రాఘవులు అన్నారు. బాలాత్రిపురసుందరీదేవి అమ్మవారి ఆలయం సమీపంలోని ఆనంద నిలయంలో బుధవారం పరిషత్ ఆధ్వర్యంలో ప్రఖండ శిక్షణ వర్గ కార్యకర్తల సమావేశం జరిగింది. కార్యక్రమంలో వీహెచ్‌పీ దక్షిణప్రాంత మహిళా ప్రముఖ్ సమత, సాయిరెడ్డి, వెంకటరెడ్డి, ధనుంజయరావు, కెవి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ ట్యాంకుతో తీరనున్న నీటి కష్టాలు

- నిర్మాణానికి ప్రతిపాదనలు
- అనుమతులు రాగానే పనులు
- గ్రామాలకు సరఫరా కానున్న మంచినీరు
- ఎదురు చూస్తున్న ప్రజలు



ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణం కోసం ప్రతిపాదించిన త్రిపురాంతకం చెరువు

త్రిపురాంతకం: పలు గ్రామాలలో తాగునీటి సమస్యను దూరం చేసేందుకు త్రిపురాంతకం చెరువులో ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. మండలంలోని లేళ్లపల్లి, దువ్వలి, మిట్టపాలెం, రామసముద్రం, టి.చెర్లోపల్లి గ్రామాలతోపాటు త్రిపురాంతకం పట్టణానికి, ఎర్రగొండపాలెం మండలం రామచంద్రాపురం, అయ్యంబొట్లపల్లి గ్రామాలకు తాగునీటిని అందించేందుకు త్రిపురాంతకం చెరువులో ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణం చేయాలని కొంత కాలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు చొరవతో జూన్‌లో జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సంజీవరెడ్డి, ఈఈ మల్లికార్జునరావు, నాయకులు త్రిపురాంతకం చెరువును పలు మార్లు పరిశీలించారు. బాలా త్రిపుర సుందరీ దేవి ఆలయానికి పడమర వైపున చెరువులో ఎస్ఎస్ ట్యాంకు నిర్మించేందుకు అనుకూలంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దానికి సంబంధించి పూర్తి స్థాయి నివేదిక, ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని అధికారులకు ఎస్ఈ సూచించారు. ఈనేపథ్యంలో పంప్ హౌస్, ఎస్ఎస్ ట్యాంకు, ఫిల్టర్ బెడ్‌లు, జీఎల్‌బీఆర్ ట్యాంకుతో పాటు ఆలయం వద్ద 2, మిట్టపాలెంలో 1, త్రిపురాంతకంలో 1 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులతో పాటు ఆయా గ్రామాలకు పైపు లైన్ల ఏర్పాటుకు రూ.18 కోట్లు ఖర్చు అవుతుందని అంచనాలు తయారు చేసి ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ జి.నాగేశ్వరరావు ఉన్నతాధికారులకు పంపారు. ఆయా గ్రామాలలో వేసవిలో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి తాగునీటి సమస్య తీవ్రంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో తాత్కాలికంగా సమస్యను తీర్చేందుకు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నారు. ప్రతి సంవత్సరం ఇలా ట్యాంకర్లతో నీటి సరఫరాకు లక్షల్లో ఖర్చు అవుతుంది. ఈ నేపథ్యంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఎస్ఎస్ ట్యాంకును ఏర్పాటు చేసి పరిష్కరించాలని గత కొన్నేళ్లుగా ఆయా గ్రామాల ప్రజలు కోరుతుండటంతో ఎమ్మెల్యే డేవిడ్ రాజు చొరవ చూపి ఉన్నతాధికారులకు సమస్యను వివరించారు. ప్రస్తుతం లేళ్లపల్లి, దువ్వలి, టి.చెర్లోపల్లి గ్రామాలకు గొల్లపల్లి ఎస్ఎస్ ట్యాంకు ద్వారా పైపులైన్లు, ఓహెచ్‌యస్ ఆర్లు ఉన్నా చివరి గ్రామాలు కావటంతో నీరు చేరటం లేదు. రామసముద్రం, మిట్టపాలెం, అయ్యంబొట్లపల్లి, రామచంద్రాపురం గ్రామాలకు ముటుకుల ఎస్ఎస్ ట్యాంకు ద్వారా నీరు సరఫరా కావాల్సి ఉన్నా మంచినీరు ఎప్పుడు గ్రామాలకు చేరలేదు. దీంతో ఆయా గ్రామాలలోని ఓవర్ హెడ్ ట్యాంకు లన్నీ దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణం జరిగితే దాని ద్వారా వచ్చే మంచినీటిని ఆయా ట్యాంకులకు ఎక్కించి ప్రజలకు సరఫరా చేయవచ్చు. ఎస్ఎస్ ట్యాంకు ప్రతిపాదనలో ఆలయానికి వచ్చే భక్తులు, యాత్రికుల సౌకర్యార్థం 2 ఓవర్‌హెడ్ ట్యాంకులతో పాటు గ్రామాలలో ఇంటింటికీ కుళాయిని ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు తయారు చేశారు. ఈనేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణానికి పరిపాలన అనుమతులతో పాటు నిధులను మంజూరు చేయించాలని తాగునీటికి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అనుమతి కోసం ఎదురు చూస్తున్నాం



ఉన్నతాధికారుల సూచన మేరకు ఎస్ఎస్ ట్యాంక్ నిర్మాణానికి రూ.18 కోట్లతో ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపాం. నిధులు, పరిపాలన అనుమతులు కోసం ఎదురు చూస్తున్నాం.

\- జి.నాగేశ్వరరావు
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ

అర్జీలపై వెంటనే స్పందించాలి

అధికారులకు ఆర్డీవో ఆదేశం

పెద్దారవీడు: సమస్యలపై అర్జీలు తీసుకొని రైతులు మార్కాపురం రాకుండా మండల కేంద్రాలలోనే అధికారులు వారి సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవో పి.కిశోర్ ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్‌ను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మండల సమస్యలు నా దృష్టికి అర్జీల రూపంలో వస్తున్నాయని వెంటనే గ్రామ రెవిన్యూ అధికారులు సమస్యలను పరిష్కరించాలని డీటీని ఆదేశించారు. సర్వేయర్ రోజు వస్తున్నారా లేదా అని అడుగగా, హైవే పనులపై వెళ్తున్నారని డీటీ బదులిచ్చారు. ఆన్‌లైన్, పాస్ పుస్తకాలు, రేషన్ కార్డులు వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులు మండలంలోని ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం వీఆర్వోల రికార్డులను కిశోర్ పరిశీలించారు.

పిచ్చికుక్క స్వైర విహారం

10 మందికి గాయాలు

భయాందోళనలో ప్రజలు

పెద్ద దోర్నాల: పిచ్చికుక్క స్వైర విహారం చేసి 10 మందిని తీవ్రంగా గాయపరచిన సంఘటన దోర్నాలలో బుధవారం చోటు చేసుకుంది. స్థానిక రామాలయం వీధి, వెచ్చా వెంకట సుబ్బయ్య నగర్ 1వ వీధి, గోనుగుంట్ల వారి వీధి, నటరాజ్ సెంటర్‌లో ప్రజలను, చిన్నారులపై దాడి చేసి కాళ్లపై తీవ్రంగా గాయపరిచింది. తెల్లవారుజామున వీధుల్లో తిరుగుతూ దాడికి పాల్పడుతుండటంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ప్రధానంగా విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. దీంతో పలువురు యువకులు కర్రలతో వెంబడించి చంపేయడంతో ఊపిరి పీల్చుకున్నారు. కాగా గాయపడిన కె. రాజేష్, సంజయ్, భాను శంకర్, జయశ్రీ, ఎం.కాశయ్య, పూజిత, వెంకట నారాయణ, శివమణి, మనోజ్, దేవదానం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లగా వైద్యాధికారులు ప్రథమ చికిత్స నిర్వహించారు.



చికిత్స పొందుతున్న వృద్ధుడు

తెగిన తీగలేరు కాల్వకట్ట

వాన నీటితో 20 ఎకరాల్లో మునిగిన పైర్లు



పైర్ల మీదుగా ప్రవహిస్తున్న తీగలేరు నీరు

ఎర్రగొండపాలెం : గుర్రపుసాల ఎగువ భాగంలో మంగళ, బుధవారాల్లో కురిసిన వర్షానికి తీగలేరు నిండి కట్ట తెగిపోయింది. దీంతో కాల్వ కట్ట దిగువున ఉన్న పత్తి పైరు, మిరపనాట్లు వాన నీటిలో మునిగిపోయాయి. పైర్లు దిబ్బతిన్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. మాగులూరి వెంకటేశ్వర్లు, పత్తి వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, పత్తి వెంకటయ్యకు చెందిన పొలాల గుండా నీరు ప్రవహించడంతో 20 ఎకరాల్లో పైర్లు మునిగిపోయాయి. కాల్వ కట్ట గండిని పూడ్చాలని, వాన నీరు పొలాల్లో ప్రవహరించకుండా చర్యలు తీసుకోవాలని గుర్రపుసాల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రసం పీల్చే పురుగు నివారణకు చర్యలు

పుల్లలచెరువు : ప్రస్తుతం సాగు చేసిన పత్తి పంటలో రసం పీల్చే పురుగులు ఎక్కువగా కనిపిస్తున్నాయని దాని నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి జవహర్‌లాల్ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పిడికిటివారిపల్లె, కొత్తూరు గ్రామాల్లో పొలంపిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా పత్తిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణకు ఎసిటామిడ్ 0.2 గ్రాములు లేదా ఎసిఫెట్ 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. మండలంలోని పత్తి 1650 హెక్టార్ల సాగులో వుందని అన్నారు. జాతీయ ఆహార భద్రత పథకం కింద రైతులకు 45 నుంచి 50 శాతం వరకు రాయితీపై అయిల్ ఇంజన్లు పంపిణీ చే స్తున్నామని, రైతులు కార్యాలయంలో సంప్రదించాలని సూ చించారు. కార్యక్రమంలో ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

ఎర్రగొండపాలెం: ఎర్రగొండపాలెం సబ్ పోస్టాఫీస్ వద్ద బుధవారం అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగులకు 7 వేతన సంఘాన్ని వెంటనే అమలు చేయాలని సమ్మెకు దిగారు. పోస్టాఫీసు వద్ద నిరసన ప్రదర్శన చేశారు. 7 వేతన సంఘాన్ని వెంటనే అమలు చేయాలని, గ్రామీణ పోస్టల్ ఉద్యోగులను పర్మి నెంటు చేయాలని, పింఛన్ సౌకర్యంకల్పించాలని, రోజుకు 8 గంటలు పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం కన్వీనర్లు కె.వెంకటాచార్యులు, జీసీహెచ్ సుబ్బారావు, సత్య నారాయణ, సదాశివరావు, పోస్టల్ గ్రామీణ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు.



సమ్మెలో పాల్గొన్న తపాలా ఉద్యోగులు

రేపు కన్యకా పరమేశ్వరికి కంఠా భరణం అలంకరణ

ఎర్రగొండపాలెం : పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవికి భక్తులు తయారు చేయించిన బంగారపు కంఠాభరణ హారం అలంకరణ కార్యక్రమం ఈ నెల 18వ తేదీన ఉదయం 8 గంటల 11 నిమిషాలకు నిర్వ హిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు కందూరి కాశీవిశ్వనాథ్ బుధవారం తెలిపారు. పట్టణంలోని ఆర్యవైశ్యులందరూ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటలకు రథశాల ప్రారంభోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా వేణుగోపాల స్వామి గ్రామోత్సవం

ఎర్రగొండపాలెం : ఎర్రగొండపాలెం గ్రామంలో రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఉత్సవ విగ్రహాలకు మంగళవారం రాత్రి గ్రామోత్సవం నిర్వహించారు. ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చీదెళ్ళ నాగేశ్వరరావు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం

పేట్ల పంపిణీ

తర్లుపాడు: మండలంలోని మీర్జపేట ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం తినేందుకు బుధవారం ప్లేట్లు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కె.హరిబాబు ఆర్థిక సహాయంతో 120 ప్లేట్లను ప్రధానోపాధ్యాయురాలు రాహేలమ్మ, దాత హరిబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ కాశయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గురవయ్య, ఉపాధ్యాయులు అచ్చిరెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏడీఏ

పంటలకు ఈ-క్రాప్ చేయించుకోవాలి

తర్లుపాడు: ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు ఈ క్రాప్ చేయించుకోవాలని ఏడీకే కె.సుదర్శన రాజు అన్నారు. మండలంలోని మంగళకుంటలో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఖరీఫ్‌లో వేసిన పంటలకు మేలు చేకూరుతుందని, ప్రస్తుతం మిరప, కంది పంటను సాగు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. నూరు శాతం మరుగుదొడ్లు నిర్మించాలని ఉపాధి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. మరుగుదొడ్డి నిర్మించుకున్న వారికి వెంటనే బిల్లులు చెల్లించే లా చర్యలు తీసుకుంటానని ఈ వోఆర్డీ వీరభద్రాచారి అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మా గురుమూర్తి, వి స్తరణాదికారి శివగంగ ప్రసాదు, కార్యదర్శి బ ట్టు (శీను, ఉపాధి టి. ఎ., ఫీల్డ్ అ సిస్టెంట్‌లు, రైతులు పాల్గొన్నారు.

విజ్ఞాన ఖనులు పుస్తక ప్రదర్శనలు

మార్కాపురంవన్‌టౌన్: నిరంతరం విజ్ఞానాన్ని అందించే ఖనులు పుస్తక ప్రదర్శనలు అని మార్కాపురం డీఎస్పీ ఎస్వీ. రామాంజనేయులు అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను బుధవారం ఆయన ప్రారంభించారు. పోటీ ప్రపంచంలో నిరుద్యోగ యువతి, యువకులకు విశాలాంధ్ర సాహిత్యం ఎంతో ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి నారాయణ, సీపీఐ కౌన్సిలర్ పెద్దన్న, పట్టణ కార్యదర్శి ఖాశిం, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎన్‌వీ రమణ పాల్గొన్నారు.



పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తున్న డీఎస్పీ

అధ్వానంగా రాజుపాలెం రోడ్డు

పొదిలి : పొదిలి మేనేజర్ పంచాయతీ పరిధిలోని రాజుపాలెం రహదారి అధ్వానంగా మారింది. మూడు అడుగులకు ఒక గుంత, ఆరుడుగులకు ఒక గొయ్యిగా మారింది. గ్రామం నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పొదిలికి ఆటోలో రావాలంటే ఇబ్బందిగా ఉంది. గోతుల మార్గం గుండా ప్రయాణించడం వల్ల వెన్నెముక సంబంధమైన వ్యాధులు గ్రామస్తులను కలవరపెడుతున్నాయి. రహదారి బాగా లేదన్న నెపంతో ఆటోడ్రైవర్ అధికచార్జీలు వసూలు చేస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ద్విచక్రవాహనంపై కూడా ప్రయాణించడం ఇబ్బందికరంగా మారింది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పృథులగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయానికి భక్తులు ఈ రహదారి గుండా ప్రయాణిస్తుంటారు. రహదారిని శాశ్వతంగా అభివృద్ధి చేయాలనే ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. అధికారులు స్పందించి రహదారి శాశ్వత అభివృద్ధి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



గుంతలమయమైన రాజుపాలెం రహదారి

కార్మిక వ్యతిరేక విధానాలు వీడాలి

మార్కాపురంవన్‌టౌన్: కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడి గ్రామీణ తపాలా ఉద్యోగుల వేతనాలు అమలు చేయాలని జీడీఎస్ మార్కాపురం బ్రాంచి ఉద్యోగుల సం ఘం కార్యదర్శి డి.నారాయణరెడ్డి అన్నారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె బుధవారం నుంచి ప్రారంభమైంది. కమలేష్ చంద్ర ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ కమిటీ నియమించి రిపోర్టును ప్రభుత్వానికి 2016 లో సమర్పించినా అమలు పరచలేదన్నారు. వేతన సవరణ విషయంలో జాప్యం చేసి ఎరియర్స్‌ను ఎగ్గొట్టేందుకు ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు. సంఘ బాధ్యుడు వి.మణికుమార్, రమణారెడ్డి, నాయక్, సుబ్బారావు పాల్గొన్నారు.

శ్రీకృష్ణునిగా దర్శనమిచ్చిన చెన్నకేశవుడు

ఉల్లసంగా ఉట్టికొట్టే కార్యక్రమం

మార్కాపురంవన్‌టౌన్: మార్కాపురంలోని శ్రీ రాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామికి బుధవారం కృష్ణాష్టమి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెన్నకేశవ స్వామి మూల విరాట్, రాజ్యలక్ష్మి అమ్మవార్ల మూల విరాట్‌కు ప్రత్యేక అలంకారాలు చేశారు. అనంతరం రాత్రి లక్ష్మి చెన్నకేశవుడు రుక్మిణి సమేత సత్యభామలతో కూడి ఆలయం ఎదురు ఉన్న ఉట్టి మండపం వద్దకు చేరుకున్నారు. ఉభయదాతలు స్వర్గీయ భారతుల సేతురామ శర్మ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిగులు ప్రధానంతో రోహిణి నక్షత్రంతో కూడిన అష్టమి రోజున కృష్ణాష్టమి వైష్ణవ సంప్రదాయం ప్రకారం నిర్వహిస్తారని అర్చకులు నం ద్యాల తిరుమలాచార్యులు, శ్రీపతి అప్పనాచార్యులు తెలిపారు. అనంతరం ఉట్ల మండపం వద్ద యాదవులు ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. నాలుగు మండపాలలో స్వామికి నగరోత్సవం నిర్వహించారు. దేవస్థాన కమిటీ చైర్మన్ యక్కలి కాశీవిశ్వనాథం, ఈవో బీ.రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.



కృష్ణావతారంలో చెన్నకేశవుడు



రోగులను పరీక్షస్తున్న డాక్టర్ రాహుల్

లక్ష్మక్కపల్లిలో వైద్య శిబిరం

తర్లుపాడు: మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీ లోని లక్ష్మక్కపల్లిలో తర్లుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాహుల్ ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 53 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు ఉత్పత్తి కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలంలో దోమలు ఉధృతం అయ్యే అవకాశం ఉందన్నారు. దోమలబారిన పడకుండా ప్రజలు దోమతెరలు తప్పని సరిగా వాడాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, నీటి తొట్టెల్లో నీటి నిల్వలలు ఉండకుండా వారం వారం శుభ్రం చేయాలన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో 30 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ ఈ శ్వరరెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ టి. సుధాకర్, ఎయన్‌యం ఎస్తేరు రాణి, ఆరోగ్య మిత్ర ఆదినారాయణరెడ్డి, హజరత్, ఆ షా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎంఈవోకు వినతి పత్రం ఇస్తున్న జానోఔర్ జాగో సభ్యులు

అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్ల బహూకరణ

మార్కాపురంవన్‌టౌన్: స్థానిక తూ ర్పువీధిలోనిమోడల్ అంగన్‌వాడీ ఫ్రీ స్కూల్‌లో విద్యార్థులకు అవసరమైన ఫ్యాన్లను బుధవారం అందజేశారు. ఇ న్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు కొల్లి విజయలక్ష్మి తన కుమార్తె కొల్లి మానస పుట్టిన రోజు సందర్భంగా ఫ్యాన్లను సిడిపిఓ లక్ష్మీదేవికి అందజేశారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

విద్యార్థులకు ఉపకార వేతనాలు అందేలా చూడాలి

మార్కాపురంవన్‌టౌన్: ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉపకార వేతనాలు విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకోవాలని జానోఔర్ జాగో కేంద్ర కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా అన్నారు. ఎంఈవో కార్యాలయంలో బుధవారం ఎంఈవో బి.రాందాస్ నాయక్‌కు వినతి పత్రం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఫ్రీ పోస్ట్ మెట్రిక్ చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులు ఉపకార వేతనాలు కోసం ప్రతి ఏటా దరఖాస్తులు పెట్టుకుంటున్నా అందడంలేదని తెలిపారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థులు కళల్లో రాణించాలి

మార్కాపురంవన్‌టౌన్: విద్యార్థులు చదువుతోపాటు కళారంగంలో కూడా రాణించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పాకాల కొండయ్య అన్నారు. రీడింగ్ రూంలో కోడి రామమూర్తి క్రీడా సేవా సంఘం, అల్లూరి వెంకటేశ్వర్లు మెమోరియల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రాష్ట్ర స్థాయి పాటల పోటీలు, డివిజన్ స్థాయి డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ దేశంలో కళలకు, కళారంగానికి విశేషమైన ప్రాముఖ్యత ఉందన్నారు. కళలతో దేశ ప్రతిష్టను ఇనుమడింపచేయవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పిన్నిక నాగేశ్వరరావు, కార్యదర్శి కాళంగి శ్రీనివాసులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జగన్నాథ్, నాగులవరం ఎంపీయూపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పాలెం నాగేశ్వరరావు, సంగీత శిక్షకులు కె.సుధాకర్, వరప్రసాదు, షహనాజ్, శ్రీనివాసులు, రామకృష్ణ, పి.వేణు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పాటలలో జూనియర్స్ విభాగంలో ఎ.సాయి ప్రణీత్, కె. రేణుక, సింధు స్రవంతి, సీనియర్స్ విభాగంలో ఆర్.సాయి అలహరి, కృష్ణ ప్రసాదు, పి. రంగస్వామి బహుమతులు అందుకున్నారు.



గెలుపొందిన కళాకారులకు బహుమతుల ప్రదానం

• సినిమాలు

మార్కాపురం

శ్రీనివాస	- డిజె
రాధాకృష్ణ	- నక్షత్రం
సాయిబాలాజి	- ఫిదా
విశ్వేశ్వర	- లై
జగదీశ్వరీ	- గౌతమ్‌నంద
విజయా	- నిన్ను కోరి

పొదిలి

వెంకటేశ్వర	- లై
హరికృష్ణ	- నేనే రాజు నేనే మంత్రి
రాఘవేంద్ర	- జయ జానకి నాయక

సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!
వెంగళప్ప : అవును
టీచర్ : వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.
వెంగళప్ప : నేను భయంతో దాక్కోలేదు.
టీచర్ : మరి!
వెంగళప్ప : మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియలం ▸ ....
2. ప్రయళం ▸ ....
3. నయనం ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?

చుక్కలు కలపండి



10,000
ఆమ్లెట్ ఫెస్టివల్



ఇంట్లో ఆమ్లెట్ రుచి చూడటం అందరూ చేసేదే. హోటల్‌కెళ్తే డబల్ ఎగ్ ఆమ్లెట్‌ను ఆర్డర్ చేస్తాం. కానీ ఏకంగా పది వేల కోడిగుడ్లతో ఆమ్లెట్ వేయడం ఎక్కడైనా చూశారా? బెల్జియంలోని మాల్‌మెడి పట్టణంలో నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవంలో అలా ఆమ్లెట్ వేశారు. కోడిగుడ్లలో ఫిప్రోనిల్ అనే విషపదార్థం ఉందంటూ వార్తలు రావడంతో ఆ భయాన్ని పోగొట్టేందుకు ఈ ఆమ్లెట్ ఉత్సవాన్ని నిర్వహించారు.

రోజూ గుడ్డు తినండి. ఆరోగ్యంగా ఉండండి అని టీవీల్లో చూస్తుంటాం. డాక్టర్లు సైతం కోడిగుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే యూరప్ దేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కోడిగుడ్లలో ప్రమాదకరమైన ఫిప్రోనిల్ అనే ఇన్‌సెక్టిసైడ్(పురుగులను చంపే రసాయన పదార్థం) ఉన్నట్లు తేలిందని వార్తలు వెలువడ్డాయి. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అలర్ట్ సిస్టమ్ ఈ విషయాన్ని ధృవీకరించింది. బెల్జియంతో పాటు నెదర్లాండ్, జర్మనీ వంటి దాదాపు 18 దేశాల్లో ఈ రకమైన రసాయనం ఉన్న గుడ్లు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇది ఆ నోట ఈ నోట జనాల్లోకి పాకిపోయింది. దాంతో ప్రజలు గుడ్లు తినడం మానేశారు. అయితే యూరప్ దేశాల్లో ఉత్పత్తి అయ్యే గుడ్లతో ఎలాంటి ప్రమాదం లేదని, హాంకాంగ్ నుంచి కల్తీ గుడ్లు వచ్చి చేరాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ప్రజలు కొన్ని లక్షల గుడ్లను నాశనం చేశారు. ఫిప్రోనిల్ ఉండే అవకాశం ఉన్న గుడ్లన్నింటినీ సూపర్‌మార్కెట్లలో నుంచి తొలగించారు. ఈ దెబ్బకు దాదాపు 180 పౌల్ట్రీ పరిశ్రమలు మూతపడ్డాయి.



ఆమ్లెట్ ఫెస్టివల్‌తో మళ్లీ కళకళ

ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆమ్లెట్ ఫెస్టివల్‌ను వేదికగా చేసుకోవాలని నిర్ణయించాయి వ్యాపార వర్గాలు. ఆమ్లెట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. రెండు దశాబ్దాలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'ఆమ్లెట్ ఫెస్టివల్‌ను 22 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇది సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు కోడిగుడ్లతో ప్రమాదం అని భయపడి ఫెస్టివల్ నిర్వహించకుండా ఉండలేం' అని బెల్జియంకు చెందిన ఒక కుటుంబం అభిప్రాయపడింది. నిర్వాహకులు సైతం వెనకంజ వేయకుండా ఆమ్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

ఆమ్లెట్ ఎలా వేశారంటే...!

ముందుగా నాణ్యమైన గుడ్లను వ్యాపారస్తుల నుంచి, సరఫరాదారుల దగ్గర నుంచి సేకరించారు. పట్టణంలోని సెంటర్‌లో కట్టెల పొయ్యి ఏర్పాటు చేశారు. 4 మీటర్ల వైశాల్యం ఉన్న ప్యాన్ పెట్టారు. అందులో కోడిగుడ్లను కొడుతూ బాగా కలియబెట్టారు. తరువాత ఆమ్లెట్‌లుగా వేస్తూ ఫెస్టివల్‌కు వచ్చిన వారందరికీ పంచారు. 'మా స్థానిక ఉత్పత్తులపై, మా సరఫరాదారులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మేం నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవానికి ఇంత మంది హాజరుకావడం కూడా ఆనందంగా ఉంది. ప్రజల్లో కొంత భయం మాట ఉన్న నిజం, అయితే ఇక్కడికి వచ్చిన వారి సంఖ్యను చూస్తే ముందున్నవి మంచి రోజులేనని అనిపిస్తోంది' అని కార్యక్రమానికి గ్రాండ్‌మాస్టర్‌గా పనిచేసిన గిల్లిస్ అన్నారు. గతంలోనూ బెల్జియంలో ఇలాంటి రూమర్ వ్యాపించింది. చికెన్, గుడ్లలో కార్సినోజన్‌గా పిలిచే డైఆక్సిన్ అనే విషపదార్థం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అప్పటి నుంచి ఏటా ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

టంగ్‌ట్విస్టర్స్



1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

రంగులు అద్దాం



దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. UORF ▸ ....
2. RAGE ▸ ....
3. RWEA ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

జంతర్‌మంతర్ : 1. విలయం 2. ప్రళయం 3.నయనం
జంబ్లింగ్ వర్డ్స్ : 1.FOUR 2.GEAR 3.WEAR
కొంటె ప్రశ్న : నీళ్లే ఉంటాయి.

'నీటి'నీడలు


చిల్ల చెట్లతో మూసుకుపోయిన కాలువ

కందుకూరు : అత్తా కోడళ్లు చెరువులుగా ప్రసిద్ధి చెందిన మాచవరం, మోపాడు చెరువుల్లో ఒకటైన మోపాడుకి ప్రత్యేక సప్లై చానల్ నిర్మాణం పూర్తి అనుమానంగా మారింది. దాదాపు ఒకన్నర దశాబ్ధం క్రితం ప్రారంభించిన ఈ పనులు నేటికీ అసంపూర్తిగానే ఉన్నాయి. మరో రూ. 1.50 కోట్లు వెచ్చిస్తే పనులు పూర్తయ్యే అవకాశం ఉండగా ప్రభుత్వం నుంచి స్పందన కరువైంది. ఇప్పటికే రూ. 8 కోట్లతో చేసిన పనులు శిథిలావస్థకు చేరడం, కాలువ పూడి పోతుండటంతో ఆయకట్టు రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

పద్నాలుగేళ్ల క్రితం ప్రారంభం

మన్నేరు నుంచి వీఆర్ కోట ఆనకట్ట సిస్టమ్ ద్వారా మోపాడు చెరువుకి ప్రత్యేక సప్లై చానల్ తవ్వకానికి 2003లో ప్రభుత్వం అనుమతిచ్చింది. అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న దివి శివరాం విజ్ఞప్తి మేరకు నిధులు కూడా మంజూరు చేసింది. ఉమ్మడి రాష్ట్రంలోని అప్పటి టీడీపీ ప్రభుత్వంలో నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న కడియం శ్రీహరి పనులకు శంకుస్థాపన చేశారు. ఆ వెంటనే టెండర్‌ల ప్రక్రియ కూడా పూర్తయింది. అనంతరం ప్రభుత్వం మారడంతో పనుల ప్రారంభానికి గ్రహణం పట్టింది. రెండేళ్ల తర్వాత అప్పటి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పాత టెండర్‌లను రద్దు చేయించారు. మళ్లీ అంచనాలు తయారు చేయించి టెండర్‌లు పిలిపించి పనులు ప్రారంభించారు. కాలువ తవ్వకం పనులు 90 శాతంకు పైగా పూర్తయ్యాయి. అయితే మార్గమధ్యలో పలుచోట్ల కల్వర్టుల నిర్మాణానికి రైతుల నుంచి విజ్ఞాపనలు రావటంతో అంచనాలు మారుతూ వచ్చాయి. మంజూరైన రూ. 7.5 కోట్లతో కొన్ని పనులు పెండింగ్ పడి పూర్తి కాకపోగా, కాంట్రాక్టర్లు లెస్ వేయటంతో మిగిలిన మొత్తం రమారమి రూ. 1.96 లక్షలకు తిరిగి అంచనాలు వేసి టెండర్లు పిలించారు. ఆ పనులను ఇటీవల పూర్తి చేశారు. ఆ అంచనాల ప్రకారం 9 చోట్ల కల్వర్టుల నిర్మాణం, కొంత మేర కాలువ తవ్వకం పనులు చేయాల్సి ఉంది. అయితే ఐదు కల్వర్టుల నిర్మాణానికి రూ. 2.06 కోట్లు ఖర్చు చేశామని, ఆ మేరకు అదనంగా రూ. 10లక్షలు చెల్లించాలని కాంట్రాక్టర్ పనులు నిలిపివేశారు. దీంతో సమస్య మొదలైంది. అసంపూర్తిగా ఉన్న పనులకు రూ. 80లక్షలు అవసరమని రెండేళ్ల క్రితం అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఇప్పటి వరకూ ఆమోదం లభించలేదు. ఇప్పుడు మరో నాలుగు కల్వర్టులకు సుమారు రూ. 70లక్షల వరకూ ఖర్చవుతుంది. ఆ ప్రకారం రూ. 1.50 కోట్లు వెచ్చిస్తే పనులు పూర్తయ్యే అవకాశం ఉంది.

పట్టించుకోని ఉన్నతాధికారులు..

పూడిపోతున్న కాలువ


పదేళ్లుగా వాడుకలో లేకపోవడంతో పూడిపోతున్న కాలువ

మోపాడు చెరువు కింద సుమారు 3వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ కాలువ పూర్తయితే మరికొంత భూమిని నీరందటమే గాక ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. 80 శాతం పనులు పూర్తయ్యాక కేవలం కోటిన్నర మంజూరు చేస్తే కాలువ పూర్తయి నీరందే అవకాశం ఉన్నా ప్రభుత్వం స్పందించకపోవడంపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనుల్లో జాప్యం కారణంగా కాలువ పూడిపోతోంది. మరోవైపు చిల్లచెట్లు మొలుస్తున్నాయి. చేసిన పనులు కూడా అక్కడక్కడా శిథిలమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏడు గ్రామాల రైతులు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న మోపాడు సప్లై చానల్ పనులను పూర్తి చేయించేందుకు ఎమ్మెల్యే పోతుల రామారావు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారు కోరుతున్నారు. నిధులు మంజూరైతే ఈ పంట సీజన్‌లోనే ఈ కాలువ ద్వారా మోపాడు చెరువుకి నీరందించే అవకాశం ఉందని లేకుంటే ఉన్న కాలువ పనికిరాకుండా పోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఇరిగేషన్ డీఈని వివరణ కోరగా సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేశామని, వారి నుంచి సమాచారం లేదని తెలిపారు. పాత కాంట్రాక్టరు అగ్రిమెంటు క్లోజ్ చేయటానికి ఫైలు పంపించామని అది జరిగితే తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు.

మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

పంగులూరు : మండలంలోని అన్ని గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేసేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని మండల ప్రత్యేకాధికారి వెంకటరమణ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన వ్యక్తిగత మరుగుదొడ్లు, అంగన్‌వాడీ భవన నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓడీఎఫ్ జిల్లాగా ఎంపికైన నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో గుర్తించిన 2 వేల మరుగుదొడ్లు త్వరితగతిన నిర్మాణం జరిగేలా చూడాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో శ్యామ్ ప్రసాద్, పీఆర్‌ఏఈ రామ్‌కుమార్, ఈవోఆర్డీ రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మనబ్రోలు రేల్వే స్టేషన్‌లో బియ్యం పట్టివేత

అమ్మనబ్రోలు (నాగులుప్పలపాడు) : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం అమ్మనబ్రోలు రైల్వే స్టేషన్‌లో పట్టుకున్నారు. మొత్తం 16 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేశారు. రేషన్ బియ్యం అక్రమంగా తరలుతున్న సమాచారం అందుకున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మంత్రి ఉమామహేశ్వరరావు అమ్మనబ్రోలు స్టేషన్‌కు చేరుకున్నారు. ఆయన్ను చూసిన వెంటనే అక్కడ ఉన్న మహిళలు పరారయ్యారు. మొత్తం 42 మూటల బియ్యాన్ని ఆయన స్వాధీనం చేసుకుని స్థానిక డీలర్‌కు అప్పగించారు.

కనపర్తి భూములను పరిశీలించిన తహసీల్దార్

కనపర్తి (నాగులుప్పలపాడు) : కనపర్తిలో వివాదాస్పద భూములను తహసీల్దార్ జి. సుజాత బుధవారం పరిశీలించారు. అక్కడ ప్రభుత్వ భూములను ఎవరెవరు సాగు చేసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ వెంట మండల సర్వేయర్ భాస్కరరావు, వీఆర్వో ఉన్నారు.

రాళ్లపాడు ఎడమ కాలువ పొడిగింపునకు సహకరించాలి

- రైతులకు ఆర్డీవో మల్లికార్జునరావు విజ్ఞప్తి

లింగసముద్రం : రాళ్ళపాడు ఎడమ కాలువ పొడిగింపు పనులకు రైతులంతా సహకరించాలని ఆర్డీవో జి. మల్లికార్జునరావు కోరారు. భూములు కోల్పోయే వారికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం చెల్లిస్తామని చెప్పారు. రాళ్లపాడు ఎడమ కాలువ పొడిగింపునకు సంబంధించి రైతులు అభిప్రాయాలు, స్థితిగతులు తెలుసుకొని వారికి చట్టబద్ధంగా నష్టపరిహారం చెల్లించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కందుకూరు ఆర్డీవో మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో బుధవారం పెంట్రాల, గంగపాలెం, విశ్వనాధపురంలలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎడమ కాలువ పొడిగింపులో భూములు కోల్పోయే రైతులకు చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించేందుకు గ్రామ సభ అనుమతి తీసుకోవాల్సి ఉందన్నారు. భూములు కోల్పోయే రైతులందరూ తమ అభిప్రాయాలు, ఇబ్బందులు తెలియజేసేందుకు ముందుగానే నోటీసులు జారీ చేశామని చెప్పారు. భూములు కోల్పోయే రైతులు రెవెన్యూ రికార్డులు, పట్టాదారుపాస్ పుస్తకాలలో తమ పేర్లు కలిగి ఉండాలన్నారు. భూములు కొన్న రైతులు కూడా రికార్డులలో తమ పేరు నమోదు చేయించుకోవాలని చెప్పారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని ఆయన చెప్పారు. రైతులందరూ ఐకమత్యంగా సహకరించి ఎడమ కాలువ పొడిగింపుకు తోడ్పాటు అందించాలన్నారు. గ్రామసభల అనంతరం రైతుల అభిప్రాయాలను, స్థితిగతులను, వాస్తవ భూ యజమానుల పేర్లతో నివేదిక తయారు చేసి కలెక్టర్‌కు అందజేస్తామని చెప్పారు. అనంతరం నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. నోటిఫికేషన్ విడుదల చేసిన నెలరోజుల తరువాత డ్రాఫ్ట్ డిక్లరేషన్ ఇస్తామన్నారు. అనంతరం భూములకు మార్కెట్ విలువ నిర్ధారించి అవార్డునివ్వడం జరుగుతుందని చెప్పారు. కాలువ పొడిగింపు కోసం చీమలపెంట, మాలకొండరాయునిపాలెం, గంగపాలెం, విశ్వనాధపురం, పెంట్రాల, డిరాజుపాలెం, శాఖవరం, లింగసముద్రం, వీఆర్‌కోట రైతుల నుండి 94.04 ఎకరాల పట్టా, 56 ఎకరాల ప్రభుత్వ, అనాధీనం, పోరంబోకు భూములు సేకరించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డీఈలు ఎస్. శ్రీనివాసమూర్తి, కె.ఎల్. రమేష్, తహసీల్దార్ టి. వెంకటేశ్వరరావు, డిప్యూటీ సర్వేయర్ శ్రీలక్ష్మి, మాజీ సర్పంచ్ కిలారి కొండయ్య, కాంగ్రేస్ నాయకులు వరికూటి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో మల్లికార్జునరావు

పెళ్లికొడుకైన ఎమ్మెల్యే స్వామి

(మొదటి పేజీ తరువాయి)

తెల్లవారు జామున 3 గంటలకు నిరాడంబరంగా జరగనుంది. ఈ కార్యక్రమానికి ఇరు కుటుంబాల సభ్యులు మాత్రమే హాజరు కానున్నారు. ఉన్నత విద్యాధికురాలైన రాజేశ్వరి శింగరాయకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. వివాహ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే స్వామి కుటుంబ సభ్యులు, వధువు కుటుంబసభ్యులు తిరుమల వెళ్లారు. టీడీపీ ప్రజాప్రతినిధులకు కానీ, నాయకులకానీ ఆహ్వానించలేదని సమాచారం. ఎమ్మెల్యే వివాహ సమాచారం కూడా ఆయనకు అతి సన్నిహితంగా ఉన్న నాయకులకు మాత్రమే తెలుసని చెప్తున్నారు.



అదేం సాహసం కాదు....
మందు ఎక్కువై డోర్‌తీసి దూకేశాడు!

బాలకృష్ణతో కలిసి ఎమ్మెల్యే కదిరి ప్రచారం


బాలకృష్ణతో కలిసి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాబూరావు

కనిగిరి : కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్ధి భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతుగా కనిగిరి ఎమ్మెల్యే కదిరి బాబూరావు తన స్నేహితుడైన సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి బుధవారం ప్రచారం నిర్వహించారు. నంద్యాల రూరల్ మండలం వెంకటేశ్వపురం నుంచి ప్రచారం ప్రారంభించారు. సీఎం చంద్రబాబు మూడేళ్ళ పాలనలో చేసిన అభివృద్ధి, నంద్యాల పురోభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయన ప్రజలకు వివరించారు.

అప్‌గ్రేడ్ పోస్టులన్నీ

పదోన్నతుల ద్వారా భర్తీ

- ప్రభుత్వ ఉత్తర్వులు జారీ
- 71 పీఈటీ పోస్టులు స్కూలు అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్
- ఉపాధ్యాయ సంఘాల డిమాండ్‌కు సానుకూలత

ఒంగోలు విద్య: జిల్లాలోని సక్సెస్ హైస్కూళ్ళలో స్కూలు అసిస్టెంట్లుగా ఆప్‌గ్రేడ్ అయిన వ్యాయామ ఉపాధ్యాయులు, తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం భాషా పోధ్యాయుల పోస్టులన్నీ నూరుశాతం పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అప్‌గ్రేడైన పోస్టుల భర్తీకి ఉపాధ్యాయ సంఘాలు పోరాటాలు నిర్వహిస్తుండగా ఎట్టకేలకు ఈ ఏడాది ఆ పోస్టులు భర్తీకి ఉత్తర్వులు జారీ అయ్యాయి.

సక్సెస్ హైస్కూళ్ళలో అన్ని సబ్జెక్టులు స్కూలు అసిస్టెంటు స్థాయి ఉపాధ్యాయులు బోధిస్తుండగా తెలుగు, హి ంది మాత్రం గ్రేడ్-2 భాషాపండితులు బోధిస్తున్నారు. అదేవిధంగా వ్యాయామవిద్య బోధించేందుకు పీఈటీ స్థానంలో పీడీలను నియమించాలని ఎప్పటినుంచే డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్ నేపథ్యంలో హైస్కూళ్ళలోని భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను స్కూలు అసిస్టెంట్ స్థాయి పెంచారు.

జిల్లాలో 71 పిఇటి పోస్టులను వ్యాయామ విద్య స్కూలు అసిస్టెంట్లుగా ఆప్‌గ్రేడ్ చేశారు. అదేవిధంగా 39 గ్రేడ్-2 హిందీ భాషా పండితులు 72, తెలుగు గేడ్-2 బాషాపండితుల పోస్టులను స్కూలు అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేశారు. ఈ పోస్టులను పాత నిబంధన ప్రకారం 70శాతం పదోన్నతుల ద్వారా మిగిలిన 30శాతం డీఎస్సీ డైరెక్టు రిక్రూట్‌మెంట్ ద్వారాభర్తీ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఉపాద్యాయ సంఘాలు మాత్రం ఈ పోస్టులు కొత్తగా మంజూరైన పోస్టులు కావని ఆయా పాఠశాలలకు మంజూరైన పీఈటీ, భాషా పండితుల పోస్టులను స్కూలు అసిస్టెంట్లుగా స్థాయి పెంచినందున నూరుశాతం పోస్టులను పదోన్నతలు ద్వారా భర్తీ చేయాలని ఉపాద్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి.

అయితే, మొదటి విడతగా 70శాతం పదోన్నతులులో 49 పీడీ పోస్టులను, 31 హిందీ పోస్టులను భర్తీ చేశారు. తెలుగులో ఉద్యోగ విమరణ ద్వారా వచ్చిన ఖాళీలు అప్‌గ్రేడ్ అయినవారి ఖాళీలు మొత్తం కలిపి 72 పోస్టులను పదోన్నతులద్వారా భర్తీ చేశారు. అయితే, అన్ని పోస్టులను పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాలన్న ఉపాధ్యాయ సంఘాల డిమాండ్‌కు అనుగుణంగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంది. అన్ని పోస్టులను ప్రయోషన్లద్వారానే భర్తీ చేయాలని తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో జిల్లాలో మరో 22 మంది పీఈటీలకు, 8మంది హిందీ భాషా పండితులకు, 20మందికి పైగా తెలుగు భాషాపండితులకు స్కూలు అసిస్టెంట్లుగా పదోన్నతులు లభించనున్నాయి. బదిలీలు, రేషన్‌లైజేషన్ ప్రక్రియ మొత్తం పూర్తి అయిన తరువాత పదోన్నతుల కౌన్సెలింగ్ నిర్వహించి ఈ పోస్టులను కూడా భర్తీ చేసేందుకు అదికారులు చర్యలు తీసుకోనున్నారు.

ఆధిక్యంలో గుంటూరు జట్టు

ఒంగోలు కార్పొరేషన్: అండర్ 16 అంతర్ జిల్లాల క్రికెట్ మ్యాచ్‌లో భాగంగా ఒంగోలు శర్మాకళాశాల క్రీడామైదానంలో కడప వర్సెస్ గుంటూరు మ్యాచ్ రెండో రోజు కొనసాగింది. తొలి ఇన్నింగ్స్‌లో పరుగుల జోరు కురిపించిన గుంటూరు ధాటికి కడపకు కోలుకోలేని స్థితిలో ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో 68.1 ఓవర్లు ఆడిన గుంటూరు 172 పరుగులకు ఆలౌట్‌కాగా, కడప జట్టు 84.2 ఓవర్లు ఆడి, 136 పరుగులకే కుప్పకూలింది. దీంతో సెకండ్ ఇన్నింగ్స్ బ్యాటింగ్ స్వీకరించిన గుంటూరు బుధవారం 34.4 ఓవర్లు ఆడి 9 వికెట్లు నష్టానికి 107 పరుగులతో భారీ స్కోరు సాధించింది. దీంతో ఇప్పటికే ఆధిక్యతలో దూసుకెళుతున్న గుంటూరు జట్టు విజయవకాశాలపై భారీ అంచనాలతో ఉంది. జట్టులోని ఎం.మహీప్ కుమార్ 28, జి. కార్తిక్ రెడ్డి 18, షేక్ రషీద్ 11, పి.అభిషేక్ 15 పరుగులు సాధించారు.

కడప జట్టులోని ఆసిఫ్ హుస్సేన్ 34 పరుగులిచ్చి 7 వికెట్లు సాధించగా, పి. సాయి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్.హరిప్రసాద్ చెరో వికెట్ సాధించారు.



కడప, గుంటూరు జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్

7 వికెట్లు తీసిన ఆసిఫ్ హుస్సేన్

బ్యాంకుల వద్ద రద్దీ..

- సెలవుల అనంతరం పనిచేసిన బ్యాంకులు
- నాలుగు రోజులు ఏటీఎంలు పనిచేయక ఇక్కట్లు
- నెలాఖరులో మరోసారి వరుసగా మూడు రోజులు సెలవులు



క్యాష్ కౌంటర్ వద్ద బారులుతీరిన ఖాతాదారులు

ఒంగోలు, ఆంధ్రజ్యోతి: జిల్లాలో బుధవారం బ్యాంకులలో తీవ్ర రద్దీ కనిపించింది. వరుసగా నాలుగు రోజుల సెలవుల అనంతరం బుధవారం బ్యాంకులు పనిచేశాయి. దీంతో వివిధ రకాల లావాదేవీలకు పెద్ద సంఖ్యలో ఖాతాదారులు బ్యాంకులకు వచ్చారు. ఒంగోలు నగరంలోని ఏ బ్యాంకు బ్రాంచి చూసినా పెద్ద సంఖ్యలో ఖాతాదారులు కనిపించారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎక్కువ బ్రాంచిలలో రద్దీ వాతావరణం కనిపించింది.

నగరంలోని ఆంధ్రా బ్యాంకు, ఎస్‌బీఐ, సిండికేట్ బ్యాంకు బ్రాంచీలలో సాధారణం కన్నా ఎక్కువ రద్దీగా కనిపించారు. ఇతర పట్టణాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. ఈనెల 12 నుంచి 15వతేదీ వరకు వరుస సెలవులు రావడంతో బ్యాంకులు పనిచేయలేదు. అదే సమయంలో ఏటీఎం కేంద్రాలలో ప్రజల అవసరాలకు సరిపడ నగదు నిల్వలను బ్యాంకర్లు పెట్టలేదు. ఆత్యధిక ఏటీఎం కేంద్రాలు పనిచేయకుండా మూతపడ్డాయి. ప్రముఖ బ్యాంకులుగా పేరున్న ఏటీఎం కేంద్రాలలో సైతం నగదు లేక ఖాతాదారులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. ఈ పరిస్థితుల్లో నాలుగు రోజులు వరుస సెలవులు అనంతరం బుధవారం తిరిగి ప్రారంభం కాగా పలు బ్యాంకులలో ఖాతాదారులు అధికంగా వచ్చారు. దీంతో ఆయా బ్యాంకులలో తీవ్ర రద్దీ కనిపించింది.

ఇదిలాఉండగా ఈనెలలో మరోసారి వరుసగా మూడు రోజులు బ్యాంకులకు సెలవులు రానున్నాయి. ఈనెల 25 నుంచి 27వతేదీ వరకు బ్యాంకులు పనిచేసే అవకాశం లేదు. 25న వినాయక చవితి, 26న నాల్గవ శనివారం, 27న ఆదివారం...అలా వరుసగా మూడు రోజులు సెలవులు వస్తున్నాయి. ఆ సమయంలోనైనా ఏటీఎం కేంద్రాలలో నగదు నిల్వాలు ఉండే లా చూడాలని ఖాతాదారులు కోరుతున్నారు. ఆవైపుగా బ్యాంకు అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పర్యాటకరంగ అభివృద్ధికి చర్యలు: కలెక్టర్

ఒంగోలు కలెక్టరేట్: జిల్లాలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం రాత్రి జరిగిన జిల్లా టూరిజం కౌన్సిల్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. కొత్తపట్నం బీచ్‌ను కోటితో నిర్మించడం జరిగిందన్నారు. ఆ నిర్మాణాలను థర్డ్ పార్టీ పరిశీలించాలన్నారు. ఇప్పటికే రూ.87 లక్షలు చెల్లించడం జరిగిందని, కమిటీ పరిశీలించిన తర్వాత మిగిలిన బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తపట్నం బీచ్‌ను ఓపెన్ టెండర్లు పిలిచి అప్పగించాలని సూచించారు. భైరవకోనలో రూ.40 ల క్షలు, త్రిపురాంతకం త్రిపురబాలసుందరి ఆలయం వద్ద టూరిజం అభివృద్ధికి రూ.48 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ పనులను కమిటీ ప్రతినిధులు పరిశీలించాలని ఆదేశించారు. సంగమేశ్వర ఆలయం వద్ద భక్తుల కోసం డార్మిటైడ్ నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే సోమవారం ఆ ఆలయాన్ని సందర్శిస్తానని, ఆలోపు అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్ద పర్యాటకులను ఆకర్షించే విధంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. లైటింగ్, బోటు, పిల్లల పార్కు, గదులు వంటివి ఏర్పాటు చేయాలన్నారు. పాకల బీచ్ కోసం 20 ఎకరాలు మంజూరు అయిందని, అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఓడరేవు అభివృద్ధితో పాటు జిల్లాను పర్యాటక కేంద్రం గా తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశించారు. సమావేశంలో టూరిజం శాఖ అధికారి నాగభూషణం, ఆర్డీవో కె. శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ ఎంఎస్ మురళీ, టూరిజం శాఖ డీఈ ప్రసాద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



రైళ్ల రాకపోకల వివరాలు
ఒంగోలు నుంచి గూడూరు వైపు..

రైలు నెం.	రైలు పేరు	నుంచి-వరకు	సమయం
17644	సర్కారు	కాకినాడ-చెన్నై	00:31
12604	చెన్నై	హైదరాబాదు-చెన్నై	00:49
17210	శేషాద్రి	కాకినాడ-బెంగళూరు	01:06
12616	జీటీ	ఢిల్లీ సరై రోహిల-చెన్నై	01:23
12734	నారాయణాద్రి	సికింద్రాబాద్-తిరుపతి	01:33
12764	పద్మావతి	సికింద్రాబాద్-తిరుపతి (ఆది,గురుమినహా)	02:36
12760	చార్మినార్	హైదరాబాదు-చెన్నై	03:05
12851		బిలాస్‌పూర్-చెన్నై(సోమ)	03:15
12898		భువనేశ్వర్-పాండిచ్చేరి (బుధ)	03:17
22871		భువనేశ్వర్-తిరుపతి (ఆది)	03:52
22869		విశాఖపట్నం-చెన్నై (మంగళ)	03:32
12830		భువనేశ్వర్-చెన్నై (శుక్ర)	03:32
22879		భువనేశ్వర్-తిరుపతి (ఆది)	03:52
22801		విశాఖపట్నం-చెన్నై (వీక్లీ శని)	04:00
22632		బికనీర్-చెన్నై(మంగళ)	04:30
16032	అండమాన్	జమ్ముతావి-చెన్నై(సోమ,మంగళ,శుక్ర)	04:42
16094	లక్నో	లక్నో-చెన్నై (బుధ, శని)	04:42
15120		మద్వాండ్-రామేశ్వర్ (మంగళ)	04:53
16360	రాజేంద్రనగర్	పాట్నా-యర్నాకులం(గురు)	04:53
12710	సింహపురి	సికింద్రాబాద్-గూడూరు	06:10
12711	పినాకిని	విజయవాడ-చెన్నై	08:04
12296	సంఘమిత్ర	పాట్నా-బెంగుళూరు	08:14
22859		పూరి-చెన్నై(సోమ)	09:11
15906		దిబ్రూగర్-కన్యాకుమారి (మంగళ)	09:15
12577		దర్భాంగ-బెంగళూరు(గురు)	09:19
12670		చాప్రా-చెన్నై (బుధ,శుక్ర)	09:19
22612		న్యూజెల్పాయిగురీ-చెన్నై(ఆది)	09:29
22614		హాల్దియా-చెన్నై(ఆది)	10:10
22825		షాలీమార్-చెన్నై(బుధ)	10:10
22605		పుర్లియా-విల్లుపురం(మంగళ)	10:10
17479		పూరీ-తిరుపతి (బుధ, ఆది లేదు)	10:45
17481		బిలాస్‌పూర్-తిరుపతి (బుధ,ఆది)	10:45
12655	నవజీవన్	అహ్మదాబాద్-చెన్నై	10:57
22851	వివేక్	సత్రనగర్-మంగుళూరు(శుక్ర)	12:54
15930		దిబ్రూగర్ టౌన్-చెన్నైఎగ్మోర్(బుధ)	14:09
15630		గౌహతి-చెన్నై(ఆది)	14:09
12665		హౌరా-కన్యాకుమారి (మంగళ)	14:09
12663	తిరుచ్చి	హౌరా-తిరుచునాపల్లి (సోమ, శుక్ర)	14:14
12389		గయాచెన్నై- ఎగ్మోర్ (సోమ)	14:44
17406	కృష్ణా	అదిలాబాద్ -తిరుపతి	15:48
12612	గరీబ్‌రథ్	హజరత్-నిజాముద్దీన్ (మంగళ)	16:19
18567		వైజాగ్-కొల్లం(గురు)	17:08
22807		సత్రాగచి-చెన్నై(బుధ, శుక్ర)	17:08
12078	జనశతాబ్ది	విజయవాడ-చెన్నై (మంగళ లేదు)	18:05
12889		టాటా-యశ్వంత్‌పూర్ (శని)	17:34
12376		అసన్‌సోల్-చెన్నై(గురు)	17:41
12511	రప్తీసాగర్	గోరక్‌పూర్-త్రివేండ్రం (సోమ,శుక్ర,శని)	18:04
12521		భరోని-యర్నాకులం (బుధ)	18:04
22645	అహల్యానగరి	ఇండోర్-త్రివేండ్రం (మంగళ)	18:04
22647	కోర్బా	కోర్బా-త్రివేండ్రం(గురు,ఆది)	18:04
12863	యశ్వంత్‌పూర్	హౌరా-యశ్వంత్‌పూర్	18:57
13351	బొకోరో	దనాబాద్-టాటా-అలెప్పీ	19:30
17230	శబరి	హైదరాబాదు-కొచ్చివేలి	19:59
12254		భాగల్‌పూర్-యశ్వంత్‌పూర్ (గురు)	21:00
16318		జమ్ముతావి-కన్యాకుమారి (బుధ)	21:13
12660	గురుదేవ్	షాలీమార్-నాగర్‌కోయిల్ (గురు)	22:30
12839	మెయిల్	హౌరా-చెన్నై	22:46
17488	తిరుమల	విశాఖపట్నం-తిరుపతి	23:22
15902		దిబ్రూగర్ టౌన్-యశ్వంత్‌పూర్(ఆది)	23:40
17402		నర్సాపూర్-తిరుపతి	23:33

ప్యాసింజర్ రైళ్ల సమయాలు

57640	గుంటూరు-తిరుపతి	05:42
67290	విజయవాడ-ఒంగోలు	09:05
67280	ఒంగోలు-గూడూరు	09:45
67263	విజయవాడ-ఒంగోలు	11:40
67256	తెనాలి-ఒంగోలు	14:00
57242	విజయవాడ-బిట్రగుంట	18:50
57258	కాకినాడ-తిరుపతి	19:10
57278	విజయవాడ-బిట్రగుంట	21:40

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- మట్టి వినాయకుడినే పూజించాలి

-లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఉమెన్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ర్యాలీ

- జేసీ నాగలక్ష్మీ పిలుపు



ర్యాలీలో లయన్స్ క్లబ్, ఉమెన్స్ క్లబ్ సభ్యులు, వివిధ పాఠశాలల విద్యార్థులు

ఒంగోలు కలెక్టరేట్ : మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మీ ఎస్. చెప్పారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఉమెన్ సిటిజన్స్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిక్షణ ర్యాలీని బుధవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ఆమె ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షురాలు ఎం. రచన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జేసీ నాగలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి రోజున మట్టి వినాయక విగ్రహాలను వాడి హానికరమైన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ రసాయన రంగుల విగ్రహాలను నిరోధించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ గవర్నర్ నామినేని మోహన్‌రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మహిళా విభాగం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు సిటిజన్స్, సేవ్ ఫౌండేషన్‌తో కలిసి విద్యార్థులతో మిరియాలపాలెం సెంటర్, పాత మార్కెట్ సెంటర్ మీదుగా అద్దంకి బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఈదా సుధాకర్‌రెడ్డి, బొమ్మల శ్రీనివాసరావు, ఉమెన్ సిటిజన్స్ మహిళా కార్యదర్శి శిరీషారాణి, ఉప్పుటూరి రజని, బొమ్మరిల్లు రాజ్యలక్ష్మీ, బైసాని లక్ష్మీ పాల్గొన్నారు.

వ్యాధుల బారి నుంచి ప్రజలను రక్షించాలి

- శివారు కాలనీల్లోని వర్షపు నీటిని బయటకు పంపాలి : సింగరాజు



ప్రజలతో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

ఒంగోలు కలెక్టరేట్ : నగరంలో రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి శివారు కాలనీల్లో నీరు నిల్వ ఉండటంతో ప్రజానీకం వ్యాధుల బారినపడుతున్నా పట్టించుకోవడం లేదని వైసీపీ నగర కమిటీ అధ్యక్షుడు సింగరాజు వెంకట్రావు విమర్శించారు. బుధవారం తొమ్మిదో డివిజన్‌లోని రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ, జర్నలిస్టుల, ఎన్‌టీఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఆయా కాలనీల్లో వర్షపు నీరు నిల్వ చేరి ఉండటంతో దోమలు పెరిగి వ్యాధుల బారిన పడుతున్నామని ప్రజానీకం వైసీపీ నాయకులు దృష్టికి తెచ్చారు. ఆయా సమస్యలపై సింగరాజు వెంకట్రావు మాట్లాడుతూ ఆయా కాలనీల్లో నిలిచిన వర్షపు నీరు బయటకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కఠారి శంకర్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు జజ్జెర ఆనందరావు, నగర యువజన అధ్యక్షుడు కాకుమాను సునీల్, తొమ్మిదో డివిజన్ అధ్యక్షుడు పూర్ణచంద్రారెడ్డి, సువర్ణ, గొలిమి వినోద్, ఆయా ఎన్‌టీఆర్ కాలనీ ప్రజలు కందుల కోటి, జిలకర శ్రీను, శ్రీనివాసరెడ్డి, సుబ్బారావు, రత్తమ్మ, సరోజిని పాల్గొన్నారు.

యూపీలో మృతి చెందిన చిన్నారులకు నివాళులు

ఒంగోలు కలెక్టరేట్ : స్థానిక గాంధీనగర్‌లో ఉత్తరప్రదేశ్ గోరఖ్‌పూర్ వైద్యశాలలో ఆక్సిజన్ అందక మృతి చెందిన చిన్నారులకు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డైఫీ నగర కార్యదర్శి కేఎఫ్ బాబు మాట్లాడుతూ ఆస్పత్రిలో చిన్నారుల మరణాలకు అధికారుల అవినీతే కారణమన్నారు. కేవలం ఆక్సిజన్ అందక 75 మంది చిన్నారులను ఆ రాష్ట్ర ప్రభుత్వం బలితీసుకుందని ఆరోపించారు. డైఫీ మాజీ జిల్లా అధ్యక్షుడు జి. బాలకృష్ణ మాట్లాడుతూ ఒకే వైద్యశాలలో అంత మంది చిన్నారులు మరణించడం దారుణంగా ఉందన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేసి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డైఫీ జిల్లా కార్యదర్శి పి. కిరణ్, ఎస్‌డి. హుస్సేన్, ఎస్‌కే పీరు, షూకూర్, టి. దాసు, గురవయ్య, చిరంజీవి, జబ్బారు, పి. రంగయ్య, ఎస్‌కె. శ్రీను పాల్గొన్నారు.



రోడ్డుపైకి పూర్తిగా వాలిన కంచె, దాని చువ్వల కోపులు



బ్రిడ్జి కింద చెత్త

బాప్‌రే...!

ఒంగోలు కార్పొరేషన్‌అధికారుల నిర్లక్ష్యానికి మచ్చుతునకలు ఈ రెండు ఫొటోలు. బైపాస్ ఫ్లైఓవర్ కింద స్థలం ఆక్రమణకు గురికాకుండా వేసిన ఇనుప కంచె, దాని శూలాలు పొడుస్తా అన్నట్లు పూర్తిగా రోడ్డుపైకి వాలిపోయింది. ఆ సమీప ప్రాంతాన్నే డంపింగ్‌యార్డులా వాడారు. స్వచ్ఛఒంగోలు, రక్ష ఒంగోలు అంటే ఇదేనా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. -ఫొటోలు సర్వేశ్వరరావు

ప్రసన్నాంజనేయునుని దర్శించుకున్న జడ్జి దివాకర్

శింగరకొండ (అద్దంకి రూరల్) : కడప జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.దివాకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనృసింహస్వామి ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది వారికి ఘనస్వాగతం పలికారు. శ్రావణమాసం సందర్భంగా జడ్జి దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధానార్చకులు వేదమంత్రాలతో వారికి ఆశీర్వచనం అందించారు.

దర్యాప్తు ఏదీ?

- అద్దంకి పరిధిలో పెరుగుతున్న గుర్తు తెలియని మృత దేహాల సంఖ్య
- 8 నెలల్లో ఆరు కేసులు
- వివరాలు ఛేదించని పోలీసులు

అద్దంకిటౌన్ : అద్దంకి పరిధిలో గుర్తు తెలియని మృత దేహాల సంఖ్య పెరుగుతుంది. గత సంవత్సరం కంటే ఈ ఏడాది కేసులు అధికమయ్యాయి. గత ఏడాదిలో రెండు గుర్తు తెలియని మృత దేహాలకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేయగా, ఈ ఏడాదిలో కేవలం 8 నెలల్లోనే 6 గుర్తు తెలియని మృత దేహాలను గుర్తించి, వాటిలో 5 కేసులు నమోదు చేశారు. అ యితే వాటికి సంబంధించి ఎటువంటి దర్యాప్తు లేకపోవడంతో ఏ ఒక్కరి ఆచూకీ లభించలేదు. చనిపోయిన వారిలో పలువురు యాచకులని వదిలేశారు. మిగిలిన వారి వివరాలు ఇప్పటికీ తెలియరాలేదు.

8 నెలల్లో 6 మృతదేహాలు..

అద్దంకి మండలంలోని పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఏడాదిలో 8 నెలల్లో ఇప్పటి వరకు ఆరు గుర్తు తెలియని మృత దేహాలను పోలీసులు గుర్తించగా, 5 కేసులు నమోదు చేశారు. జూన్‌లో ఒకటి, మే నెలలోనే మూడు, జూలైలో రెండు గుర్తు తెలియని మృత దేహాలు వెలుగు చూశాయి.

మే 2న శ్రీనివాసనగర్ సమీపంలో..

అద్దంకి మండలంలోని చినకొత్తపల్లి పంచాయతీ శ్రీనివాసనగర్ సమీపంలోని వాగులో మే 2న గుర్తు తెలియని మృత దేహం కనిపించింది. మృతి చెందిన వ్యక్తి యాచకుడని విచారణ ద్వారా పోలీసులు తెలుసుకున్నారు. దీనిపై గుర్తుతెలియని వ్యక్తి మృతిగా కేసు నమోదు చేశారు.

మే 23న శింగరకొండ సమీపంలో...

శింగరకొంగ సమీపంలోని కమ్మ సత్రం దగ్గరలో మే 23 తేదిన వృద్ధుడు మృతి చెందాడు. ఏ వివరాలు లభించకపోవడంతో యాచకుడిగా గుర్తించి గుర్తు తెలియని వ్యక్తి మృతిగా కేసు నమోదు చేశారు.

మే 27న భవాని సెంటర్‌లో..

అద్దంకి పట్టణంలోని భవాని సెంటర్‌లోని రేణంగివరం రోడ్డు మలుపు వద్ద మే 27న మురుగు కాలువలో పడి వ్యక్తి మృతి చెందాడు. మృతుడికి సంబంధించిన వివరాలు ఏమీ దొరక్కపోవడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహంగా పోలీసులు కేసు నమోదు చేశారు. నేటికీ ఆ మృతికి కారణాలు తెలియరాలేదు.

జూలై 28న గోపాలపురం పొలాల్లో...


అద్దంకి మండలం గోపాలపురం సమీపంలోని పొలాల్లో జూలై 28న సుమారు 50 నుంచి 55 సంవత్సరాలు వయస్సు గల వ్యక్తి పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అతను ఒక రైతు అని గుర్తించిన పోలీసులుకు మిగిలిన వివరాలు ఏమీ తెలియకపోవడంతో గుర్తు తెలియని మృతిగా కేసు నమోదు చేశారు.

జూలై 31న చక్రాయపాలెం బిడ్జి కింద..

మండలంలోని చక్రాయపాలెం గ్రామ సమీపంలో అద్దంకి నార్కెట్ పల్లి ప్రధాన రహదారిపై ఉన్న బిడ్జి కింద జూలై 31న మహిళ మృత దేహాన్ని గోతంలో కట్టి పడేసిన సంఘటన వెలుగు చూసింది. ఎక్కడో హత్య చేసి ఇలా పడేసి ఉంటారని పోలీసులు అనుమానించారు. ఇది కూడా గుర్తు తెలియని మహిళ మృతిగా కేసు నమోదు చేశారు.



భవాని సెంటర్ రేణంగివరం రోడ్డు మలుపు వద్ద మురుగు కాలువలో మృత దేహం(ఫైల్)



గోపాలపురం పొలాల్లో మృతి చెందిన రైతు(ఫైల్)



శ్రీనివాసనగర్ సమీపంలో వాగులో వృద్ధుడి మృతదేహం(ఫైల్)

జూన్7న అద్దంకి పట్టణంలోని దర్శి రోడ్డులో...

అద్దంకి పట్టణంలోని భవాని సెంటర్ సమీపంలోని దర్శి రోడ్డులో పాడుబడిన ఇంటిలో జూన్ 7న గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతుడు యాచకుడిగా పోలీసులు గుర్తించారు. దీనిపై కేసు నమోదు కాలేదు.

అన్ని పోలిస్‌స్టేషన్‌లకు సమాచారం పంపించాం...

గుర్తు తెలియని మృత దేహాల్లో ముగ్గురు యాచకులుగా గుర్తించాం. చక్రాయపాలెం బిడ్జి వద్ద మహిళను హత్య చేసి పడవేసినట్లు తెలుసుకున్నాం. రేణంగిరం రోడ్డు మలుపు వద్ద మురుగు కాలువలో చనిపోయిన వ్యక్తి, గోపాలపురం రైతు ఆత్మహత్య కేసులు దర్యాప్తు చేస్తున్నాం. జిల్లా, రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్‌లకు ఆన్‌లైన్‌లో ఫోటోలను, వివరాలను పంపించాం.

- ఎ.సుబ్బరాజు, ఎస్సై అద్దంకి

నేడు పవర్ సేవింగ్ మోటర్లపై
రైతులకు అవగాహన

అద్దంకిటౌన్ : అద్దంకి మండల పరిధిలోని రైతులకు తమ పొలంలో ఉన్న పాత మోటర్లు స్థానంలో పవర్ సేవింగ్ మోటర్లు అందజేసే కార్యక్రమంపై గురువారం ఉదయం 10 గంటలకు శింగరకొండ రోడ్డులోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద అ వగాహన కార్యక్రమం జరుగుతుంని టౌన్ ఏఈ మైలా శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని రైతులందరూ హాజరుకావాలని కోరారు.

పాము కాటుకు గురైన మహిళ

అద్దంకి టౌన్ : పట్టణంలోని మౌలానగర్‌కు చెందని సత్తి అనూష బుధవారం పాముకాటుకు గురైంది. రోజు మాదిరిగానే ఇటుక బట్టీల పనికి వెళ్లగా అక్కడ ఆమెను పాము కరిచింది. వెంటనే అద్దంకి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం 108లో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

వధూవరులకు నేతల ఆశీర్వాదం

అద్దంకిటౌన్ : ధేనువుకొండ పునరావాస కాలనీ అయిన బలరామకృష్ణపురంలో బుధవారం రాత్రి జరిగిన తంగిరాల మరియదాసు వివాహానికి టీడీపీ నాయకుడు కరణం వెంకటేష్ హాజరై వధూవరులను ఆశీర్వాదించారు.

పంగులూరు: మండల కేంద్రం పంగులూరులో బాచిన రత్నకుమార్ కుమారుడు బాబూ చౌదరి వివాహ వేడుక బుధవారం జరిగింది. ఎమ్మెల్యే రవికుమార్ బాబూ చౌదరిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన చెంచు గరటయ్య కూడా హాజరై ఆశీర్వదించారు.

మాజీ ఎంపీటీసీ సభ్యుడు భాస్కరరావు మృతి

ధేనువుకొండ(అద్దంకిటౌన్): మండలంలోని ధేనువుకొండ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు బోడపాటి భాస్కరరావు(60) గుండె పోటుతో బుధవారం మృతి చెందారు. ఉదయం గుండె నొప్పిగా ఉండడంతో ఒంగోలులోని ప్రైవేట్ వైద్యశాలకు తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య, టీడీపీ నాయకులు కరణం వెంకటేష్, నాగినేని రామకృష్ణ, జ్యోతి హనుమంతరావు, తదితరులు సందర్శించి ,నివాళులు అలర్పించారు.

పాఠశాల తరగతి గదుల ప్రారంభం



గదులను ప్రారంభిస్తున్న ఎంపీపీ పుల్లమ్మ, కరణం వెంకటేష్

బల్లికురవ : మండలంలోని కొత్త మల్లాయపాలెం ప్రాథమిక పాఠశాల తరగతి గదులను సోమవారం ఎంపీపీ సారెద్దు పుల్లమ్మ, అద్దంకి నియోజకవర్గ టీడీపీ నాయకుడు ప్రారంభించారు. సర్వశిక్ష అభియాన్‌లో రూ. 8 లక్షలతో నిర్మించిన పాఠశాల తరగతి గదులు నిర్మాణం పూర్తయి ప్రారంభానికి నోచుకోక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. దీంతో చొరవ చూపిన ఎంపీపీ గదులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్నారు.

విద్యార్థునులకు నగదు ప్రోత్సాహకాలు

బల్లికురవ : బల్లికురవలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గత ఏడాది 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థునులకు బుధవారం ఉప్పుమాగులూరు సర్పంచ్ అమరనేని అంజనాదేవి, కాశీవిశ్వనాథం నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. గురుకుల విద్యాలయంలో 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఐదుగురు విజేతలకు రూ. 3,116, రూ. 2,116 వంతున నగదును పంపిణీ చేశారు. పాఠశాల ప్రారంభించినప్పటి నుంచి ప్రతి ఏటా బాలికలకు ప్రోత్సాహక నగదును అందిస్తున్నామని అంజనాదేవి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి సరళ కుమారి పాల్గొన్నారు.



నగదును అందజేస్తున్న సర్పంచ్ అంజనాదేవి

తపాలా శాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

అద్దంకి టౌన్ : గ్రామీణ తపాలా ఉద్యోగులతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుందని, వారి సమస్యలను పరిష్కరించడంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యహరిస్తుందని ఆ శాఖ ఉద్యోగుల సంఘ నాయకులు అన్నారు. అఖిల భారత గ్రామీణ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం అద్దంకి సబ్ డివిజన్ పరిధిలో గ్రామీణ తపాల ఉద్యోగులు పట్టణంలోని తపాల కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు రవి చంద్రరెడ్డి, సాయికుమార్‌లు మాట్లాడుతూ గ్రామీణ తపాల ఉద్యోగుల జీత భత్యాలు, పని పరిస్థితిపై కమలేష్ కమిటీ ప్రభుత్వం నియమించింది. కమిటీ రిపోర్టు ఇచ్చినా దానిని అమలు పరచకుండా కేంద్ర ప్రభుత్వం కాలాయపన చేస్తుందన్నారు. ఈ నిర్లక్ష్యం వల్లే ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమ్మెలో భాగంగా అద్దంకి సబ్ తపాల కార్యాలయం పరిధిలోని 18 గ్రామీణ తపాల కార్యాలయాలు మూత పడ్డాయని తెలిపారు. కావున ప్రభుత్వం ఏజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టును త్వరగా అమలు చేయాలన్నారు. 8 గంటల పని కల్పించి, రెగ్యులరైజ్ చేయాలని, పెన్షన్ మంజూరు చేయాలని, టార్గెట్‌ల పేరుతో జీడీఎస్ ఉద్యోగులను బలవంతం చేయడం, వేధించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శింగరకొండ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న ఉద్యోగులు

సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం



సీసీ రోడ్డును పనులు ప్రారంభిసున్న గ్రామ పెద్దలు

సంతమాగులూరు : మండలంలోని కామేపల్లి ఎస్‌టీ కాలనీలో రూ. 20 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక నిధులు కేటాయించారు. దీంతో బుధవారం రోడ్డు నిర్మాణ పనులను గ్రామ నాయకులు గుండపునేని ఆంజనేయులు ప్రారంభిచారు. మంజూరైన నిధులతో సుమారుగా 600 మీటర్లు సీసీరోడ్డుతో పాటు రెండు వైపులా డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నట్టు పంచాయితీ రాజ్ ఏఈ పి.వెంకట్ తెలిపారు. మెయిన్ రోడ్డు నిర్మాణం పూర్తయిన వెంటనే అంతర్గత రహదారులను కూడా సీసీరోడ్లగా మారుస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ వెంకట్, గుండపునేని రామాంజనేయులు, సైదా పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రారంభమైన వినాయకచవితి సందడి

సంతమాగులూరు : మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి సందడి ప్రారభమైంది. వినాయక విగ్రహాలు నెలకొల్పేందుకు యువకులందరూ ఇప్పటికే కమిటీలుగా ఏర్పడి ఆయా ఏర్పాట్లలో మునిగి తేలుతున్నారు. పలు ప్రాంతాల నుంచి విగ్రహాలను కొనుగోలు చేసి గ్రామాలకు తెస్తున్నారు. ఇప్పటికే పుట్టావారి పాలెం జంక్షన్‌లో వినాయక విగ్రహాలు అమ్మకానికి తరలివచ్చాయి.



అమ్మకానికి సిద్ధంగా ఉన్న విగ్రహాలు

సినిమాలు

అద్దంకి

మినీ వీఎన్ఎస్ - జయ జానకీ నాయక
కళామందిర్ - నక్షత్రం
శ్రీరామ - లై

మేదరమెట్ల

నారాయణ
చిత్రాలయ - జయ జానకీ నాయక

ఆంధ్రజ్యోతి
13
చీరాల
ప్రకాశం • గురువారం 17 ఆగస్టు 2017
చీరాల | వేటపాలెం

లాల్‌జాన్ బాషాకు నివాళులు

చీరాల రూరల్ : టీడీపీ నేత లాల్‌జాన్ బాషా 4వ వర్ధంతి సందర్భంగా ముస్లిం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక గడియారస్తంభం సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు ముస్లిం ప్రతినిధులు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జుల పాలనతో ఇక్కట్లు

- కొరవడుతున్న జవాబుదారీతనం
- నిర్లక్ష్యంగా కిందిస్థాయి ఉద్యోగులు
- పనుల కోసం కార్యాలయాల చుట్టూ ప్రజలు


చీరాల వన్‌టౌన్ పోలీస్ స్టేషన్


వేటపాలెం మండల తహసీల్దార్ కార్యాలయం

చీరాల : పేద, మధ్యతరగతి వర్గాలు, ధనవంతులు ఎవరికైనా ప్రభుత్వ శాఖల్లో ఎక్కువగా పని ఉండేది రెవెన్యూ, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లతోనే. ఆయా శాఖలకు సంబంధించి స్థానికంగా ప్రధానాధికారులు బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తుంటే కింది స్థాయిలో కూడా ప్రజలకు సేవలు పారదర్శకంగా అందుతాయి. లేదంటే ఇబ్బందులు తప్పవు. ప్రస్తుతం చీరాల నియోజకవర్గంలో అదే పరిస్థితి నెలకొంది.

నియోజకవర్గం పరిధిలోని రెవెన్యూ, పోలీస్ అధికారుల్లో డీఎస్పీ మినహా మిగిలిన సీఐలు, తహసీల్దార్లు ఇన్‌చార్జులు కావడం అందుకు కారణం. వారితో పాటు, కిందస్థాయి సిబ్బందిలోను జవాబుదారీతనం కొరవడుతోంది.

చీరాల నియోజకవర్గంలో పలుశాఖల్లో ప్రస్తుతం ఇన్‌చార్జులే కీలక పోస్టుల్లో ఉన్నారు. ప్రధానంగా ప్రజలకు ఎక్కువగా అవసరం ఉండే రెవెన్యూ, పోలీస్ శాఖల్లో ప్రధానాధికారులు ఇన్‌చార్జులే ఉన్నారు. చట్టపరిరక్షణకు సంబంధించిన పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో చీరాల వన్‌టౌన్, టూటౌన్, రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, వేటపాలెం ఎస్సై పోస్టుల్లో ఇన్‌చార్జులు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వన్‌టౌన్ సీఐగా సూర్యనారాయణ, రూరల్ సీఐగా ఇంకొల్లు సీఐ శ్రీనివాసరావు, వేటపాలెం ఎస్సైగా ఈపురుపాలెం ఎస్సై ప్రసాద్‌లుగా ఇన్‌చార్జులుగా కొనసాగుతున్నారు. రెగ్యులర్ అధికారులు కాకపోవడంతో ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలోని కిందిస్థాయి సిబ్బంది పైనే వారు ఆధారపడాల్సి వస్తోంది. దీంతో వివిధ సమస్యలపై వచ్చే బాధితులు ముందస్తుగా కిందస్థాయి సిబ్బందిని ప్రసన్నం చేసుకోనిదే పై అధికారులను కలిసే పరిస్థితి లేకుండా పోయింది. ఒకవేల ఎవరన్నా నేరుగా కలిసినా ఆ తరువాతైనా ఆయా స్టేషన్ల పరిధిలో వేళ్లానుకుపోయి చక్రం తిప్పుతున్న వారిని ప్రసన్నం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఏపీ ఎల్‌హెచ్‌పీఎస్‌లో చీరాలకు అవకాశం రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాళం వేసి ఊరు వేళ్లే వారు తమ వివరాలను ముందస్తుగా లాగిన్ అయిన వివరాలతో సమాచారం తెలిపితే ఆ ఇంటికి తిరిగి ఇంటి యజమానులు వచ్చే వరకు పోలీస్ పహారాలో ఉంటుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు స్థానిక పోలీసులు చేస్తున్నారు. ఇది శుభపరిణామం.

ఇక రెవెన్యూ పరంగా చీరాల, వేటపాలెం మండల తహసీల్దార్లు, ఆర్‌ఐలు ఇన్‌చార్జులే. ఈ రెండు మండలాల పరిధిలో పలు గ్రామాలకు రెగ్యులర్ వీఆర్వోలు, సెక్రటరీలు లేరు. దీంతో ఉన్న వారినే ఆయా గ్రామాలకు కూడా ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. దీంతో వీఆర్వో, సెక్రటరీలతో అవసరం ఉన్న ఆయా గ్రామాల ప్రజలు వారు ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళతారో తెలీక ఇబ్బంది పడుతున్నారు. ఏ అధికారి అయినా పనిచేసే నివాసం ఉండాలి. అయితే పలువురు వీఆర్వోలు, సెక్రటరీలు పనిచేసే గ్రామాల్లో నివాసం ఉండటం లేదు. ఎవరన్నా గట్టిగా ప్రశ్నిస్తే మేం కూడా మనుషులమే ఎన్ని చోట్లని పనిచేయగలం మీరు ఆఫీసుకు వచ్చినపుడు మాకు ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించిన గ్రామంలోనో లేకపోతే పనిమీద తహసీల్దార్ కార్యాలయానికో, ఎంపీడీవో కార్యాలయానికో వెళ్లి ఉంటామని వీఆర్వోలు, సెక్రటరీలు చెప్పడం పరిపాటిగా మారింది. దీంతో ఏ పనికైనా ఒకటికి నాలుగుసార్లు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. తిరుగుడుతో పాటు పైసలు ఇవ్వందే పనులు జరగడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఓ ఉద్యోగి హల్‌చల్..

వేటపాలెం తహసీల్దార్ కార్యాలయంలో ఓ ఉద్యోగి హల్‌చల్ చేస్తున్నాడు. అక్కడ అన్నీ అతనే. ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఉన్నా అతను చెప్పిందే వేదం. ఏ పనికి ఎంత రేటు అనేది కూడా అతనే నిర్ణయిస్తాడు. ఆ ప్రకారం చెల్లింపు జరగాలి. లేదంటే పని జరగదు. రేషన్ డీలర్లు, పట్టాదారు పాసుపుస్తకాలు, సర్వే పనుల వరకు అతని కనుసన్నల్లోనే పనులు జరుతున్నాయంటే అతను ఏ స్థాయిలో చక్రం తిప్పుతున్నాడో అర్థం చేసుకోవచ్చు. రేషన్ డీలర్లలో ఏచే డీలరు ఎంతెంత మొత్తం మామూలు ఇవ్వాలనేది అతనే నిర్ణయిస్తాడు. రేషన్‌డీలర్లు నల్లబజారుకు తరలించే రేషన్ బియ్యం ఏ నల్లబజారు వ్యాపారికి విక్రయించాలనేది కూడా అతనే చెబుతాడు. నల్లబజారు వ్యాపారులు ప్రత్యేకంగా అతనికి ముడుపులు సమర్పించుకోవాలి. డీలర్లుకు, నల్లబజారు వ్యాపారులకు ఎప్పుడన్నా బేదాభిప్రాయాలు వస్తే వాటిని పరిష్కరించి, మీలో మీరు కొట్లాడుకుంటే కలెక్టరుకు విషయం వెళుతుంది. ఆ తరువాత మీరు, మేము అందరం ఇబ్బంది పడతామని హితవు పలుకుతూ ప్రయివేటు పంచాయతీ కూడా నిర్వహిస్తున్నట్టు సమాచారం.

భర్తీ చేయడం లేదా? రావటానికి ఇష్టపడటం లేదా?

చీరాల నియోజకవర్గంలో పోలీస్, రెవెన్యూ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం లేదా, లేక ఇక్కడ పనిచేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదా అనేది ప్రస్తుతం ప్రజల్లో జోరుగా చర్చ నడుస్తోంది. భర్తీ చేసేందుకు అధికారుల కొరత ఉంటే ఎవరూ చేయగలిగింది ఏమీ లేదు. అయితే సాధారణ బదిలీల్లో కూడా ఇక్కడకు ఎవరూ రాకపోతే అందుకు గల కారణాలను పాలకులు, ఉన్నతాధికారులు ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే అధికారుల్లో ప్రజల పట్ల జవాబుదారీతనం కూనారిల్లుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో తక్షణం ప్రక్షాళన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి పాలకులపైన, ప్రభుత్వం పైన పడే ప్రమాదం ఉంది. ఈ దిశగా పాలకులు, అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

మంత్రి ఆదినారాయణరెడ్డిని అరెస్ట్ చేయాలి

చీరాల రూరల్ : దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని అరెస్ట్ చేయాలని వైసీపీ బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ వరికూటి అమృతపాణి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా 1వ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సీఐ సూర్యనారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం తహసీల్దార్ ఆర్.శ్రీనివాసులును కలిసి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమాల్లో వైసీపీ నాయకులు యడం రవిశంకర్, కోంఢ్రు బాబ్జీ, పొదిలి ఐస్వామి, బొనిగల జైసన్‌బాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యాదవ మహాసభ కార్యాలయం ప్రారంభం

చీరాల రూరల్ : యాదవ మహాసభ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభించడం శుభసూచకమని గవిని మురళీమోహన్ అన్నారు. బుధవారం స్థానిక కూరగాయలమార్కెట్ సమీపంలోని ఎస్ఎస్ కాంప్లెక్స్‌లో అఖిలభారత యాదవ మహాసభ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా పలువురు మాట్లాడుతూ యాదవులు చైతన్యవంతం కావాల్సిన సమయం ఆసన్నమైందమన్నారు. త్వరలో యాదవ కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తాడిబోయిన శ్రీనుయాదవ్, కె.రమేష్, బొట్ల రామారావుయాదవ్, పులి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళ పర్సు చోరీ

చీరాల టౌన్ : షాపింగ్‌కు వచ్చిన మహిళ వద్ద నగదు, బంగారు కమ్మలున్న పర్సు చోరీకి గురైన సంఘటన పట్టణంలో మంగళవారం రాత్రి జరిగింది. చీరాల వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పర్చూరు మండలం చెరుకూరుకు చెందిన కె.అపర్ణ మంగళవారం వేటపాలెంలోని తన పుట్టింటికి బయలుదేరి చీరాలలోని స్టీల్‌సామాను దుకాణానికి వెళ్లింది. సామాను కొనుగోలు చేసి సంచిలో ఉన్న పర్సు కోసం చూడగా కనబడలేదు. పర్సులో రూ. 4 వేలు నగదు, రెండు జతల కమ్మలు, ఒక సెల్‌ఫోన్ ఉన్నాయి. బుధవారం చీరాల వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సినిమాలు

చీరాల

మోహన్	- జయ జానకి నాయక
సంగం	- లై
సాయిప్యాలెస్	- నక్షత్రం
శాంతి	- నేనే రాజు నేనే మంత్రి

ఘనంగా గౌతులచ్చన్న జయంతి


గౌతులచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

చీరాల రూరల్ : స్వాతంత్ర సమరయోధడు, మాజీ మంత్రి సర్దార్ గౌతు లచ్చన్న 109వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గౌడ కల్యాణ మండపంలో బీసీ ఫెడరేషన్ ప్రతినిధులు సూర్యప్రకాశరావు, ఊటుకూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గౌతులచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు గౌతులచ్చన్న పోరాటపటిమను వివరించారు. కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షుడు పర్చూరి వెంకట్రావు, శ్రీనివాసరావు, లచ్చన్నసేవాసమితి ప్రతినిధులు కర్పూరపు రమేష్‌గౌడ్, బీసీ సంఘాల నాయకులు, చేనేత జన సమాఖ్య ప్రతినిధి మాచర్ల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఈపూరుపాలెంలో...

గౌతులచ్చన్న జయంతి సందర్భంగా స్థానిక గాంధీపార్కులోని గౌతులచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నేటి నాయకులు లచ్చన్న సేవలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవ చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గుద్దంటి సరోజని, పడవల లక్ష్మణస్వామి, బీ.వీ.నరసింహరావు, గుద్దంటి సీతారామయ్య, పాలపర్తి నాగేశ్వరరావు, యెనుముల యానాదిరావు, సీహెచ్ మస్తాన్‌రావు, గుంటి ఆదినారాయణ, నాశిన సురేష్, అండగుండ నరసింహం పాల్గొన్నారు.

పాఠశాలకు సహకారం

చీరాల రూరల్ : ఆదినారాయణపురం ఏఆర్ ఉన్నత పాఠశాలకు బుధవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ క్షీరపురి మాజీ అధ్యక్షుడు ఐతా రవీంద్రనాథ స్టీల్ బల్లలను బహూకరించారు. కార్యక్రమంలో హెచ్ఎం భవనం బద్రిరెడ్డి, అధ్యాపకులు వెంకట్రావు, శ్రీనివాసరావు, పుష్పరాజ్, బాలుడు, శ్రీనివాసులరెడ్డి, సబీహాబేగం, రామాంజనీదేవి, ధనలక్ష్మి, రీనా, హజరత్, విద్యార్థులు పాల్గొన్నారు.

తపాలా శాఖ ఉద్యోగుల నిరవధిక సమ్మె



సమ్మె నిర్వహిస్తున్న ఉద్యోగులు

చీరాల రూరల్ : సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు బుధవారం నుంచి నిరవధిక సమ్మె బాట పట్టారు. ఈ సందర్భంగా ఏఐజీడీఎస్‌యూ ఇన్‌చార్జి టి.రమేష్ మాట్లాడుతూ కమలేష్‌చంద్ర కమిటీ సిఫార్సులను అమలు చేసి జీతభత్యాలను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. కోర్టు తీర్పులను అనుసరించి జీడీఎస్‌లకు పెన్షన్ వర్తింప చేయాలన్నారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు దేశవ్యాప్తంగా సమ్మె కొనసాగిస్తామన్నారు. సమ్మెకు భారత్ యూనియన్ మద్దతు పలకడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రమణమూర్తి, రామాంజనేయులు, ప్రసాద్, శ్రీను, మీరాఖాన్, మోహన్‌రావు, ఏడుకొండలు, మధు, అంకయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల సమస్యలను పరిష్కరించాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వృద్ధులు

చీరాల రూరల్ : వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని ఏపీ వృద్ధుల సమాఖ్య చీరాల శాఖ ప్రతినిధులు డిమాండ్ చేశారు. సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం సమస్యలను వివరిస్తూ తహసీల్దార్ ఆర్.శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వృద్ధుల సమాఖ్య ప్రధానకార్యదర్శి బొడ్డు సంజీవరావు, గాదె హరిహరరావు, ఎస్.పిచ్చయ్య, ఎం.మధుసూదన్‌రావు, సీహెచ్ రామారావు పాల్గొన్నారు.

17 వేల హెక్టార్లలో పత్తిసాగు

ముండ్లమూరు : జిల్లాలోని రైతులు ఈ ఏడాది 17,533 హెక్టార్ల విస్తీర్ణంలో పత్తి సాగు చేసినట్టు డాట్ కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త పి. సంధ్యారాణి చెప్పారు. శంకరాపురంలో రైతులు సాగు చేసిన పత్తిపంటను బుధవారం ఆమె పరిశీలించారు. పత్తి పైరును గులాబి రంగు పురుగు సోకినట్టు తాము గుర్తించామని సంధ్యారాణి తెలిపారు. పెక్టినోఫోరా గాసిపిఎల్లా అనే గులాబి రంగు పురుగు వాతావరణ పరిస్థితులను బడి పూలు, కాయ లోపల భాగంలో ఉండి తింటుందన్నారు. పురుగు ఉధృతిని గమనించి చర్యలు చేపట్టకపోతే తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఉందన్నారు.శాస్త్రవేత్త రామకోటేశ్వరమ్మ, ఏడీఏ మాలకొండారెడ్డి, పూర్ణయ్య పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



జి.శ్రీనివాస రావు, ఎన్ఏపీ ఏఈ, దొనకొండ

21 గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీరు

ప్రశ్న : ట్యాంకర్ల ద్వారా ఎన్ని గ్రామాల్లో నీటిని సరఫరా చేస్తున్నారు?

జవాబు : మండలంలోని 21 గ్రామాల్లో ప్రతిరోజు ట్యాంకర్ల ద్వారా 140 ట్రిప్పుల మంచినీటిని సరఫరా చేస్తున్నాం.

ప్రశ్న : చందవరం స్టోరేజిల్లో సాగర్ జలాల నీటి పరిమాణం ఏమాత్రం ఉంది?

జవాబు : కేవలం 5రోజులకు సరిపడా నీరు మాత్రమే ఉంది. తిరిగి కెనాల్ సాగర్ జలాలు విడుదలైతే స్టోరేజీ నింపడం జరుగుతుంది.

ప్రశ్న : మంచినీటి సమస్యను ఎలా పరిష్కరిస్తారు?

జవాబు : స్టోరేజీ వద్ద మూడు బోర్లు ఏర్పాటు చేశాం. వాటి నుంచి దొనకొండ వరకు నీటి సరఫరా జరుగుతోంది. మిగిలిన గ్రామాలకు ట్యాంకర్లు ఏర్పాటు చేస్తాం.

ప్రశ్న : స్టోరేజీ పరిధిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయా?

జవాబు : పంప్‌హౌస్ నిర్మాణం, మూడు ఫిల్టర్‌బెడ్లకు, రివిట్‌మెంట్‌కు మరమ్మతులు, కెనాల్‌లో నీటిని పంపింగ్ చేసేందుకు 200 విద్యుత్ మోటార్, కట్టపైగ్రావెల్ తదితర పనులు రూ.1.60 కోట్లతో పనులు జరుగుతున్నాయి.

ప్రశ్న: బోర్ల పనితీరు ఎలా ఉంది ?

జవాబు : మండలంలో మొత్తం 550 హ్యాండ్ బోర్లకు దాదాపు 350 పనిచేస్తున్నాయి. అలాగే 20 డీప్‌బోర్లు పనిచేస్తున్నాయి. **- దొనకొండ**

కించపరచడం అన్యాయం

దర్శి : దళితులను, గిరిజనులను కించపరిచేలా మాట్లాడిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖమంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తఫ్ చేయాలని కేవీపీఎస్ దర్శి డివిజన్ కార్యదర్శి రాచపూడి యెహాను, నేషనల్ కౌన్సెల్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ విభాగం మండల కన్వీనర్ జి. యోబు, సీఐటీయూ నాయకులు జె. కోటేశ్వరరావు వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు. కడప జిల్లా జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు.

దర్శి సినిమాలు

వెంకటేశ్వర	:	ఫిదా
శ్రీనివాస	:	లై
శివశంకర్	:	జయ జానికి నాయక
భాస్కర్	:	నేనే రాజు నేనే మంత్రి

అంకితభావంతోనే గుర్తింపు



బదిలీ టీచర్లను సన్మానిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు, ఎంఈవో

తాళ్లూరు : అంకిత భావంతో పనిచేసిన వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు మారం వెంకటరెడ్డి సూచించారు. శివరాంపురంలోని పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కె వెంకటేశ్వర్లు, ఎస్‌జీటీ ఐ కృష్ణారెడ్డి, రోజమ్మను శివరాంపురం ఎంపీపీ స్కూల్‌లో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని కోరారు. ఎంఈవో జి సుబ్బయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషిపైనే విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. విద్యాభివృద్ధికి కృషి చేసిన వారికి ప్రజల దగ్గర గుర్తింపు ఉంటుందన్నారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి శ్రీనివాస్, రంగారావు, స్వామిదాసు, జన్మభూమి కమిటీ సభ్యులు తిరుపతిస్వామి, యూటీఎఫ్ అధ్యక్షుడు వి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.



'పొలం పిలుస్తోంది'లో వ్యవసాయ శాస్త్రవేత్త విజయ్‌కుమార్

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

తాళ్లూరు : మినుము పైరును ఆశించే తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా వుండాలని దర్శి వ్యవసాయక్షేత్రం శాస్త్రవేత్త గడ్డం విజయ్‌కుమార్ సూచించారు. శివరాంపురం, కొర్రపాటివారిపాలెం గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల రసంపీల్చే పురుగు అధికంగా వుండి పంటను నాశనం చేసే ప్రమాదం ఉందన్నారు. దీని నివారణకు చర్యలు చేపట్టాలని సలహా ఇచ్చారు. మండల వ్యవసాయాధికారి పి శ్రీనివాసరావు మాట్లాడుతూ కందిలో అంతరపంటగా సజ్జ వేయాలని సలహా ఇచ్చారు. రెండు వరుసల సజ్జకు ఒక కంది సాలు వేయటంవల్ల అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. కంది మోకాలు ఎత్తు దశలో వున్నపుడు తుంచటం వల్ల పక్క కొమ్మలు అధికంగా వచ్చి దిగుబడి ఎక్కవగా వస్తుందన్నారు. పూత పిందెదశలో ఒక తడినీరు ఇవ్వడంతోపాటు పొటాష్ ఎరువును ఎకరాకు 20 కేజీలు చొప్పున వాడితే పురుగును, తెగుళ్లను నివారించవచ్చునన్నారు. కార్యక్రమంలో ఎంపీఈవో ధన్‌రాజ్ పాల్గొన్నారు.

అవమానించడం అమానుషం

దొనకొండ : దళితులను అవమానించడం సభ్యతకాదని వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు గుంటు పోలయ్యమాదిగ బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. దళిత, గిరిజనులు సరిగా చదువుకోరు, శుభ్రంగా ఉండరని మంత్రి మాట్లాడడం అమానుషమన్నారు. పోటీ పరీక్షల్లో ముఖ్యంగా ఓపెన్ కేటగిరిలో ఎస్సీ, ఎస్టీలు ఉద్యోగాలు సాధించిన విషయాన్ని గుర్తించి దళితులకు మంత్రి క్షమాపణ చెప్పాలని పోలయ్య డిమాండ్ చేశారు.

మహిళ పర్సు చోరీ

చీరాల టౌన్ : షాపింగ్‌కు వచ్చిన మహిళ వద్ద నగదు, బంగారు కమ్మలున్న పర్సు చోరీకి గురైన సంఘటన పట్టణంలో మంగళవారం రాత్రి జరిగింది. చీరాల వన్ టౌన్ పోలీసులు తె లిపిన వివరాల ప్రకారం పర్చూరు మండలం చెరుకూరుకు చెందిన కె.అ పర్ణ మంగళవారం వేటపాలెంలోని తన పుట్టింటికి బయలుదేరి చీరాలలోని స్టీల్ సామాను దుకాణానికి వెళ్లింది. సామాను కొనుగోలు చేసి సంచిలో ఉన్న పర్సు కోసం చూడగా కనబడలే దు. పర్సులో రూ. 4 వేలు నగదు, రెం డు జతల కమ్మలు, ఒక సెల్‌ఫోన్ ఉ న్నాయి.

పాఠశాల తరగతి గదులు ప్రారంభం

బల్లికురవ : మండలంలోని కొత్త మల్లాయపాలెం ప్రాథమిక పాఠశాల తరగతి గదులను సోమవారం ఎంపీపీ సొరెద్దు పుల్లమ్మ, అద్దంకి నియోజకవర్గ టీడీపీ నాయకుడు ప్రారంభించారు. సర్వశిక్ష అభియాన్‌లో రూ. 8 లక్షలతో నిర్మించిన పాఠశాల తరగతి గదులు నిర్మాణం పూర్తయి ప్రారంభానికి నోచుకోక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. దీంతో చొరవ చూపిన ఎంపీపీ గదులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్నారు.

విద్యార్థునులకు నగదు ప్రోత్సాహకాలు

బల్లికురవ : బల్లికురవలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గత ఏడాది 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థునులకు బుధవారం ఉప్పుమాగులూరు సర్పంచ్ అమరనేని అంజనాదేవి, కాశీవిశ్వనాథం నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. గురుకుల విద్యాలయంలో 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఐదుగురు విజేతలకు రూ. 3,116, రూ. 2,116 వంతున నగదును పంపిణీ చేశారు.

ఘనంగా గౌతులచ్చన్న జయంతి

చీరాల రూరల్ : స్వాతంత్ర సమరయోధడు, మాజీ మంత్రి సర్దార్ గౌతులచ్చన్న 109వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గౌడ కల్యాణ మండపంలో బీసీ ఫెడరేషన్ ప్రతినిధులు సూర్యప్రకాశరావు, ఊటు కూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గౌతులచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు గౌతులచ్చన్న పోరాటపటిమను వివరించారు. కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షుడు పర్చూరి వెంకట్రావు, శ్రీనివాసరావు, లచ్చన్నసేవాసమితి ప్రతినిధులు కర్పూరపు రమేష్‌గౌడ్, బీసీ సంఘాల నాయకులు, చేనేత జన సమాఖ్య ప్రతినిధి మాచర్ల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



'పొలం పిలుస్తోంది'లో మాట్లాడుతున్న ఏవో శ్రీధర్

సాగు వివరాలు నమోదు

ముండ్లమూరు : రైతులు సాగుచేసిన వివరాలను ఎంపీఈవోలు నమోదు చేయాలని ఏవో జెడ్. శ్రీధర్ సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మారెళ్ళ, జమ్మలమడకలో బుధవారం ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ రైతుల పంటల వివరాలు నమోదు చేసుకోవడంతో పాటు రైతులు రుణసదుపాయం సద్వినియోగం చేసుకోవాలన్నారు.సేంద్రియ ఎరువులు వాడితే తక్కువ పెట్టుబడితో అధికదిగుబడులు సాధించవచ్చునన్నారు. పత్తిలో గులాబి రంగు పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో విస్తరణాధికారి కిషోర్, ఉద్యానవన అధికారి ప్రియాంక, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

ఉత్తమ డీఈవోఆర్‌కు బహుమతి



బహుమతి అందజేస్తున్న ఈవోఆర్డీ చూడామణి

ముండ్లమూరు : గృహాల వివరాలను ఆన్‌లైన్ చేయడంలో పూరిమెట్ల గ్రామం ప్రథమ స్థానంలో నిలిచింది. అందుకు చొరవ చూపిన డేటా ఎంట్రీ ఆపరేటర్(డీఈవోఆర్) సురేష్‌బాబును ఈవోఆర్డీ బి.చూడామణి ప్రత్యేకంగా అభినందించి బహుమతిని అందజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎం.వెంకటరెడ్డి, ఎంఈవో ఇండ్లా శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎ.హనుమాన్‌బాబు, ఈవోఆర్డీ చూడామణి తదితరులు సురేష్‌ను అభినందించారు. మూడు రోజుల్లో 509 గృహాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచారని ప్రశంసించారు. మిగతా గ్రామాలలో పనిచేస్తున్నవారు సురేష్‌బాబు ఆదర్శంగా తీసుకొని సూచించారు.

వాహనాల తనిఖీ

ముండ్లమూరు : వేంపాడు వద్ద ఎస్ఐ బాలరంగయ్య బుధవారం సాయంత్రం 14 వాహనాలను తనిఖీ చేశారు. కొందరు వాహనచోదకుల దగ్గర వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్లు లేకపోవడంతో వారికి రూ.1600లు అపరాధ రుసుం విధించారు.

తప్పుడు ప్రచారాలు తగవు

దొనకొండ : భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా చిత్ర నిర్మాణాలు చేపట్టకూడదని స్థానిక బ్రహ్మేంద్రస్వామి, ఆనంద ఆశ్రమ ధర్మకర్త భైరవ ఆనందస్వామి హితవు పలికారు.చరిత్రను వక్రీకరించేలా ఆగస్టు 12న ఓ టీవీ చానల్‌లో బ్రహ్మేంద్రస్వామి, ఈశ్వరమ్మల గురించి వెలి ప్రేమ పేరుతో ప్రచారం చేయడం అమా నుషమన్నారు. బ్రహ్మంగారి చరిత్రను తెలుసుకోకుండా ప్రజలను, భక్తులను తప్పుదోవ పట్టేంచేలా టీవీ ప్రచారాలు చేయడంపై ఆయన నిరసన వ్యక్తం చేశారు. బ్రహ్మంగారి పట్ల తప్పుడు చిత్రాలను ప్రదర్శించినందుకు క్షమాపణలు చెప్పే వరకు నిరసనలు తెలియజేయాలని భైరవ ఆనందస్వామి పిలుపునిచ్చారు.

బాల్య వివాహానికి బ్రేక్

దర్శి : వెంకటచలంపల్లి వద్ద బుధవారం జరుగుతున్న బాల్యవివాహాన్ని దర్శి పోలీసులు అడ్డుకున్నారు. దొనకొండ మండలం గంగదేవిపల్లికి చెందిన అబ్బాయితో త్రిపురాంతకం మండలం కంకణాలపాడుకు చెందిన బాలికతో వివాహం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. వెంకటచలంపల్లి కొండపై ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయానికి వారు చేరుకున్నారనే సమాచారం దర్శి పోలీసులకు అందడంతో ఎస్ఐ ఎం.సుబ్రహ్మణ్యం తమ సిబ్బందితో అక్కడికి చేరుకోవడంతో బాల్యవివాహాన్ని అడ్డుకున్నారు. బాల్య వివాహాలు నేరమని వధూవరుల తల్లిదండ్రులకు, పెళ్ళి పెద్దలకు వివరించారు. బాలికకు 18 ఏళ్లు దాటిన తరువాత వివాహం చేసుకోవాలని సూచించారు.



మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

'మిధ్యా'హ్న భోజనం!

ఆరు నెలలుగా అందని బిల్లులు : ఇబ్బందుల్లో నిర్వాహకులు

దొనకొండ : మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి దాదాపు 6 నెలలుగా బిల్లులు, వేతనాలు మంజూరు కాకపోవడంతో వంట ఏజెన్సీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.కిరాణా, కూరగాయల దుకాణాల్లో అప్పులు పెరిగిపోయాయని వాటి నిర్వాహకులు వాపోతున్నారు. సోమ, బుధ, శుక్రవారాల్లో సాంబారుతో పాటు కోడిగుడ్డు అందించాలి. మిగిలిన రోజుల్లో కాయగూర కూర, ఆకుకూరపప్పు ఏర్పాటు చేయాల్సివుంది. గతంలో బియ్యం, ప్రస్తుతం కోడిగుడ్లు ప్రభుత్వం సరఫరా చేస్తోంది. కూరగాయలు, నిత్యావసర వస్తువులు నిర్వాహకులు కొనుగోలు చేసుకొని పిల్లలకు వండిపెట్టాలి. పెరిగిన ధరలకు ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేస్తున్న బిల్లులు సరిపోవడం లేదని, కూలీకూడా గిట్టుబాటు కావడం లేదని నిర్వాహకులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కందిపప్పు కిలో రూ.60, టమాటా రూ.80, మిర్చి రూ.60, ఇతర కూరగాయలు రూ.40, ఆకుకూర కట్ట రూ.7లు చొప్పున పలుకుతుండడంతో నిర్వాహకులు మధనపడుతున్నారు. ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల్లో ఒకొక్క విద్యార్థికి రూ.5.13, ఉన్నత పాఠశాలల్లో ఒకొక్క విద్యార్థికి రూ.రూ.6.18 ప్రకారం ప్రభుత్వం చెల్లిస్తున్నా, అవి ఏమూలకు సరిపోవడం లేదని, దీనికి తోడు 6నెలలుగా బిల్లులు చెల్లింపులు కాలేదని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని 69 ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 5వేల మంది విద్యార్థులకు 66 కుకింగ్ ఏజెన్సీలు భోజనాన్ని అందిస్తున్నాయి. వారికి ఫిబ్రవరి నుంచి బిల్లులు, వేతనాలు చెల్లించాల్సి వుండగా నేటికీ ఒక్క పైసా చెల్లింపు కాలేదు. సకాలంలో బిల్లులు ఇవ్వని అధికారులు నాణ్యమైన, రుచికరంగా మోనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆదేశాలు జారీ చేయడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమకు రావాల్సిన బకాయిల బిల్లులు మంజూరు చేసి తమ ఇబ్బందులు తొలగించాలని భోజన పథకం నిర్వాహకులు కోరుతున్నారు.

అప్పులపాలయ్యాం

విజయలక్ష్మి, కుకింగ్ ఏజన్సీ నిర్వాహకురాలు, దొనకొండ

ఆరు నెలలుగా బిల్లులు ఇవ్వకపోతే వంట చేసేదెలా అర్థం కావడం లేదు. వ్యాపారుల వద్ద ఇప్పటికే అప్పులు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రతిరోజు అప్పు ఇవ్వడానికి వ్యాపారులు నిరాకరించడంతో ఏమి చేయాలో అర్థం కావడం లేదు. అధికారులు మా ఇబ్బందులు గుర్తించి వెంటనే బిల్లులు, వేతనాలు మంజూరు చేసి ఆదుకోవాలి. అప్పులు చేసి భోజన పథకాన్ని నిర్వహించడం కష్టంతో కూడిన పనిగా అధికారులు ఇప్పటికైనా గుర్తించాలి.

ట్రెజరీకి బిల్లులు పంపించాం

ఎన్.సాంబశివరావు, ఎంఈవో

మండలంలోని అన్ని కుకింగ్ ఏజెన్సీలకు సంబంధించి జూన్ నెల వరకూ బిల్లులు, వేతనాల రసీదులు ట్రెజరీ కార్యాలయానికి సమర్పించాం. ట్రెజరీకి బడ్జెట్ విడుదల కాకపోవడంతో బిల్లుల మంజూరులో జాప్యం జరుగుతోంది. బడ్జెట్ విడుదల అయిన వెంటనే బిల్లులు, వేతనాలు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తాం. అందవరకూ పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి. బిల్లుల మంజూరుకు మావంతు ప్రయత్నాన్ని మేము కొనసాగిస్తునే ఉన్నాం.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

'వయ్యారి భామ'ను తొలగించండి

దర్శి : పర్యావరణానికి విఘాతంగా తయారైన వయ్యారి భామ మొక్కల నివారణకు నడుం బిగించాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రొగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ వరప్రసాదరావు పిలుపునిచ్చారు. వ్యయారి భామ నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులతో బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ వయ్యారిభామ మొక్కలవల్ల పంటలు దెబ్బతింటున్నాయని చెప్పారు. ప్రజలకు చర్మవ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. ఈ మొక్కలు అధికమైతే పర్యావరణానికి ముప్పువాటిల్లుతుందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 22 వరకు వివిధ కార్యక్రమాలను చేపడతామని ఆయన చెప్పారు. వయ్యారి మొక్కల వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు వినయ్‌లక్ష్మి, శ్రావణి, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ



మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటరెడ్డి

ముండ్లమూరు : నెలాఖర్ నాటికి నూరుశాతం మరుగుదొడ్లు పూర్తయ్యేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ఎం. వెంకటరెడ్డి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నూరుశాతం మరుగుదొడ్ల లక్ష్యం పూర్తి చేయాలంటే, ఆయా గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులతోపాటు పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మరుగుదొడ్లు త్వరితగతిన నిర్మించుకోనేలా చర్యలు చేపట్టాలని కోరారు. వర్షం కాలం సమీపించినందున పారిశుధ్యం లోపించకుండా పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని కోరారు. మురికి కాల్వల్లో చెత్త, చెదారం లేకుండా చూడాలన్నారు.ఉపాధిహామీ పథకంలో కూలీలకు త్వరితగతిన బిల్లులు వచ్చేలా చూడాలని ఏపీవో నాగేశ్వరరావును ఆదేశించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎ.హనుమాన్‌బాబు, ఈఓఆర్‌డీ బి. చూడామణి, ఎంఈవో ఇండ్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మండపం నిర్మాణానికి శంకుస్థాపన

దర్శి : దర్శి పట్టణ సమీపంలోని షిర్డీ సాయిబాబా వృద్ధుల ఆశ్రమంలో నూతన మండపం నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. వృద్ధులకు నిత్యం భోజన వసతి కల్పిస్తున్నా, సరైన వసతిలేక ఇబ్బంది పడుతున్నారు. మండపం, వసతి గదులు నిర్మాణానికి దాత లు పోగుల సూర్య, తిరుపతిరెడ్డి, రోశరావు తదితరులు విరాళాలు ప్రకటించారు.



ఫిలిప్‌రెడ్డి సన్మానిస్తున్న ఎంఈవో తదితరులు

ఉత్తమ టీచర్‌కు సత్కారం

ముండ్లమూరు : ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికైన జి. ఫిలిప్‌రెడ్డికి మంత్రి నారాయణ ఉత్తమ పురస్కారాన్ని అందజేశారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో ఐఆర్‌టీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆయన్ని బుధవారం మండల ఐఆర్‌టీ ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో ఇండ్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫిలిప్‌రెడ్డి దివ్యాంగులకు అందించిన సేవాలకు గుర్తింపుగా అవార్డు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బి. లింగారావు, ఐఆర్‌టీ ఉపాధ్యాయుడు ఈ. నరసింహారావు, సీఆర్‌పీలు కోటు సాహెబ్, ఎస్‌కె కాశీం, ఎన్. వాణి, వాకా శాంతి, ఎస్. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎస్సీలపై వ్యాఖ్యలు అమానుషం

దర్శి : ఎస్సీలపై వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి తక్షణమే వారికి క్షమాపణ చెప్పాలని దర్శి మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి కుమ్మిత అంజిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఇక్కడ వారు విలేకర్లతో మాట్లాడారు. ఎస్సీలు శుభ్రంగా ఉండరని, సక్రమంగా చదువుకోరని వ్యాఖ్యానించడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శమన్నారు.

నీరు పడని బోర్లను పూడ్చివేయండి

తహసీల్దార్ గంగాధరరావు

ముండ్లమూరు : నీరు పడని బోర్లను తక్షణమే గుర్తించి వాటిని పూడ్చివేసేలా వీఆర్వోలు చర్యలు చేపట్టాలని తహసీల్దార్ బి. గంగాధరరావు ఆదేశించారు .నాయుడుపాలెం, రావిపాడులో బుధవారం రహదారికి ఇరువైపులా ఉన్న బోరుబావి గుంతలను ఆయన స్వయంగా పూడ్చి వేయించారు. అనంతరం స్థానిక తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు నీరు పడని బోర్లను పూడ్చి వేస్తున్నట్టు చెప్పారు. చిన్నపిల్లలు ఆటలు ఆడుకుంటూ బోర్లలో ఇరుక్కొంటున్నారని చెప్పారు. రెండు రోజుల్లో అన్నీ గ్రామాల్లోనూ ఖాళీ బోర్లను పూడ్చివేసేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ కె. రవికుమార్, వీఆర్వోలు కోటయ్య, శేషగిరిరావు, శ్రీనివాసరావు, గురవయ్య, విజయ్‌కుమార్, నాగేశ్వరరావు, హనుమంతరావు, పెద్దన్న ఉన్నారు.



నాయుడుపాలెంలో బోరు బావిని పూడ్చివేస్తున్న తహసీల్దార్ గంగాధరరావు

తపాలా ఉద్యోగుల ధర్నా

అద్దంకి టౌన్ : గ్రామీణ తపాలా ఉద్యోగులతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుందని, వారి సమస్యలను పరిష్కరించడంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆ శాఖ ఉద్యో గుల సంఘ నాయకులు అన్నారు. అఖిల భారత గ్రామీణ ఉ ద్యోగుల సంఘం పిలుపు మేరకు దేశ వ్యాప్త సమ్మెలో భాగం గా బుధవారం అద్దంకి సబ్ డివిజన్ పరిధిలో గ్రామీణ తపా ల ఉద్యోగులు పట్టణంలోని తపాల కార్యాలయం ఎదుట ధ ర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు రవి చంద్రరెడ్డి, సాయికుమార్ మాటాడుతూ గ్రామీణ తపాల ఉద్యోగుల జీత భత్యాలు, పని పరిస్థితిపై కమలేష్ కమిటీ ప్రభుత్వం నియమించింది. కమిటీ రిపోర్టు ఇచ్చినా దానిని అమలు పరచకుండా కేంద్ర ప్రభుత్వం కాలాయపన చేస్తుందన్నారు. ఈ నిర్లక్ష్యం వల్లే ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమ్మెలో భాగంగా అద్దంకి సబ్ తపాల కార్యాలయం పరిధిలోని 18 గ్రామీణ తపాల కార్యా లయాలు మూత పడ్డాయని తెలిపారు. కావున ప్రభుత్వం ఏజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమీటీ రిపోర్టును త్వరగా అమలు చేయాలన్నారు. 8 గంటల పనికల్పించి, రెగ్యులరైజ్ చేయాలని, పెన్షన్ మంజూరు చేయాలని, టార్గెట్‌ల పేరుతో జీడీఎస్ ఉద్యోగులను బలవంతం చేయడం, వేధించడం మానుకోవాలని డిమాండ్ చేశారు.

7వ వేతన సంఘం అమలు చేయాలని నేటి నుండి సమ్మె

వలేటివారిపాలెం: వలేటివారిపాలెం సబ్‌ఆఫీసు పోస్టల్ పరిధిలోని గ్రామాలైన అమ్మపాలెం, అయ్యవారిపల్లి, చుండి, పోలినేనిచెరువు, పోలినేనిపాలెం, కొండసముద్రం, శామీరపాలెం, వలేటివారిపాలెం గ్రామాలలో బిపిఎం, జిడిఎస్, డిపిఎంలుగా పనిచేస్తున్న 15 మంది సిబ్బంది మంగళవారం నుండి సమ్మెలో ఉన్నట్లు జిడిఎస్ జిడిడిపే బీరకాయల మాల్యాద్రి ఒక ప్రకటనలో తెలియజేశారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని ఆయన ప్రకటనలో తెలియజేశారు.

నేడు ఎమ్మెల్యే పోతుల పర్యటన

గుడ్లూరు: మండలంలోని గుండ్లపాలెం, పరకండపాడు గ్రామాలలో గురువారం ఎమ్మెల్యే పోతుల రామారావు పర్యటిస్తారని స్థానిక ఎంపిడిఓ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయా గ్రామాలలోని సమస్యలపై అర్జీల రూపంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని కోరారు. మండల స్థాయి నాయకులు, అధికారులు పాల్గొనాలని ఆయన కోరారు.



క్రీడాకారులను అభినందిస్తున్న హెచ్ కమల్‌కుమార్

రాష్ట్రస్థాయి క్రీడలకు 24 మంది గుడ్లూరు విద్యార్థులు ఎంపిక

గుడ్లూరు: స్థానిక ఉన్నత పాఠశాలకు చెందిన 24 మంది విద్యార్థినీ, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే ఆటల పోటీలలో ఎంపికైనట్లు పీడి జీవన్‌కుమార్ బుధవారం తెలిపారు. ఆగస్టు 19 నుంచి 21 వరకు కడప జిల్లా ప్రొద్దుటూరులో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలలో తమ ప్రతిభను కనబరిచేందుకు గుడ్లూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు సిద్ధంగా ఉన్నట్లు పీడీ తెలిపారు. ఈ నెల 12న ఒంగోలులో జరిగిన ఆటల పోటీలకు ఎంపికై తమ సత్తాచాటిన విద్యార్థులను ఆయన అభినందించారు. 14,16,18,20 విభాగాల ఆటల పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపికైన క్రీడాకారులను హెచ్ఎం కమల్‌కుమార్ అభినందించారు.

ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశానికి తుదిగడువు 24

కందుకూరు : స్థానిక టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అనుబంధంగా నడపబడుచున్న డా. బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో మొదటి, ద్వితీయ, తృతీయ సంవత్సరాల డిగ్రీలో ప్రవేశించదలచిన విద్యార్థులకు ఆఖరి గడువు ఈనెల 24 వరకు ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డి. విజయశ్రీ తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

పశువులకు కృత్రిమ గర్భధారణ టీకాలు

గుడ్లూరు: పశువులకు కృత్రిమ గర్భధారణ కోసం పశుపోషకులందరూ పశువులకు టీకాలు వేయించాలని పశువైద్యాధికారి డా. శ్రీకాంత్ బుధవారం తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో గీతాప్రకాష్ అధ్యక్షతన స్థానిక రైతులు, పశుపోషకులతో అవగాహన సదస్సు నిర్వహించారు.

• సినిమాలు

కందుకూరు

రాజ్	- ఫిదా
యువరాజ్	- గౌతమ్‌నంద
ప్రశాంతి	- నక్షత్రం
కోటేశ్వర	- నేనే రాజు నేనే మంత్రి
రాఘవ స్క్రీన్-1	- జయ జానకి నాయక
రాఘవ స్క్రీన్-2	- లై

అభివృద్ధి కార్యక్రమాల్లో అధికారుల మధ్య కొరవడిన సమన్వయం

- ఎవరికి వారే యమునాతీరే
- ఆర్డిఓ మల్లిఖార్జునరావు ఆగ్రహం

లింగసముద్రం: మండలంలోని అధికారులు, సిబ్బంది పనితీరు ఎవరికి వారే యమునాతీరే అన్నట్లుగా ఉందని కందుకూరు ఆర్డిఓ జి మల్లిఖార్జునరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. లింగసముద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం 7శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మరుగుదొడ్లు, గృహ నిర్మాణాలు, పంచాయతీరాజ్ పనులు, ఇరిగేషన్, ఉపాధిహామీ, ఉద్యానవనశాఖ, వ్యవసాయ శాఖలపై సమీక్ష నిర్వహించారు. మండలంలో ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన ఫారంఫాండ్ల వాటిలో ఎన్ని నిర్మించారు మిగిలినవి ఏ స్థాయిలో ఉన్నాయని ఏపిఓ నాగరాజు ఇన్‌ఛార్జ్ వ్యవసాయాధికారి అబ్దుల్ రహీంలను ప్రశ్నించారు. అయితే వారి నుండి సరైన సమాధానం లభించకపోవడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. లింగసముద్రం, గంగపాలెం గ్రామాలలో మంజూరైన ఫారంఫాండ్లు ఎన్ని వాటి పరిస్థితి గురించి లబ్దిదారులైన రైతుల గురించి అడగ్గా అధికారులు, ఎన్ఆర్ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పొంతన లేని సమాధానాలు చెప్పడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాగైతే ఎవరూ కాపాడలేరని అసహనం వ్యక్తం చేశారు. కార్యదర్శులు కూడా గ్రామాలలో ఏం జరుగు తుందో తెలియకుండా పనిచేస్తున్నారని లింగసముద్రంలో అధికారుల పనితీరు అస్తవ్యస్తంగా ఉందని ఈ విషయమై కలెక్టర్‌కు తెలియ జేస్తానని చెప్పారు. మరో వారంలో తాను లింగసముద్రంలోనూ సమీక్ష నిర్వ హిస్తానని అప్పటికి కూడా మార్పు రాకపోతే సస్పెక్షన్‌కు సిఫారసు చేయాల్సి ఉంటుందని చెప్పారు. మరుగుదొడ్ల నిర్మాణాలు కూడా వేగవంతం చేయాలన్నారు. పక్కా గృహాల నిర్మాణాల కోసం లింగసముద్రంలో సిమెంటు గోడౌన్ ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసు కోవాలని ఎంపిడిఓ మహాలక్ష్మిని ఆదేశించారు. గంగపాలెం, తిమ్మారెడ్డిపాలెం గ్రామాలలో కూడా పారిశుధ్యం సరిగా లేదని మిగిలిన గ్రామాలలో పారిశుధ్యం పరిస్థితి ఇలాగే ఉండే అవకాశ ముందని వెంటనే పారిశుధ్య కార్యక్రమాలు చేయించాలని ఎంపిడిఓ మహాలక్ష్మికి సూచించారు. మూడు సంవత్సరాల నుంచి చనిపోయిన వారి పేర్లను ఓటర్ల జాబితాల నుండి తొలగించి వాటి నివేదికలను గురువారం సాయంత్రం ఖచ్చితంగా అందజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ కల్పన, పశువైద్యాధికారి రమేష్, తహసీల్దార్ టి. వెంకటేశ్వరరావు, ఏడిఈ నాగరాజు పాల్గొన్నారు.



సమీక్షిస్తున్న ఆర్డిఓ జి మల్లిఖార్జునరావు

సంక్షేమ పథకాల ఫలాలు పేదలకు అందేలా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలదే

కందుకూరు : సంక్షేమ పథకాల ఫలాలు నిరుపేదలకు అందేలా చూడాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపైనే ఉందని ప్రభుత్వ పథకాలు, రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబునాయుడు పడుతున్న కష్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కూడా మనదేనని ఆపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టిడిపి నాయకత్వ శిక్షణ శిబిరం డైరక్టర్ దాసరి రాజా మాష్టారు పేర్కొన్నారు. స్థానిక ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలోని తెలుగు విజయం ప్రాంగణంలో జరుగుతున్న టిడిపి నాయకత్వ శిక్షణ 111వ బ్యాచ్ ముగింపు కార్యక్రమంలో బుధవారం నాయకులు, కార్యకర్తలనుద్ధేశించి రాజా మాష్టారు మాట్లాడారు. 69 సంవత్సరాల వయస్సులో రాష్ట్రాభి వృద్ధి కోసం చంద్రబాబు నాయుడు పడుతున్న కష్టాన్ని సామాన్యులు గుర్తిస్తున్నారని వారికి మరింత అర్థమయ్యేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. రాష్ట్రంలోని నాలుగు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాలలో 80వేల మంది సుశిక్షితులైన కార్యకర్తలు, నాయకులకు శిక్షణనివ్వటం ద్వారా రానున్న ఎన్నికలకు వారినే సైనికులుగా చేసేందుకు లోకేష్ కృషి చేస్తున్నాడని రాజా మాష్టారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణశిబిరం కో ఆర్డినేటర్ కాకర్ల మల్లిఖార్జున, శిక్షకులు పసుపులేటి పాపారావు, జె.చైతన్య, కృష్ణభరత్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ పూర్తి చేసుకున్న నాయకులు, కార్యకర్తలతో దాసరి రాజామాష్టర్

మంత్రి ఆదినారాయణ రెడ్డిని అరెస్ట్ చేయాలని నిరసన

కందుకూరు: దళితులను అవమానపరచిన మంత్రి ఆది నారాయణ రెడ్డిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కందుకూరులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం సెంటర్‌లో వివిధ దళిత సంఘాల నాయకులు నిరసన తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య వేడుకలలో రాష్ట్రమంత్రి హోదాలో దళితులను అవమానప రిచేవిధంగా హేళనగా మాట్లాడటం శోచనీయమని, ఆయనపై తక్షణం రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాలేటి కోటేశ్వరరావు, జి. సూర్యనారాయణ, బి. రమణయ్య, బాలయ్య, మాల్యాద్రి, నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న దళిత సంఘాల నాయకులు



నీటిని సరఫరా చేస్తున్న సర్పంచ్ వెంకటేశ్వర్లు

అన్నెబోయినపల్లి ఎస్సీ కాలనీవాసులకు మంచినీటి సరఫరా

- బోరు ఏర్పాటు చేసిన సర్పంచ్

లింగసముద్రం: మండలంలోని అన్నెబోయినపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో గ్రామ సర్పంచ్ కొనికి వెంకటేశ్వర్లు మంచినీటిబోరు ఏర్పాటు చేశారు. ఎస్సీ కాలనీలో మంచినీటి ఎద్దడిని కాలనీవాసుల ద్వారా తెలుసుకున్న సర్పంచ్ కాలనీలో డీప్‌బోరు, విద్యుత్‌మోటారు ఏర్పాటు చేశారు. బుధవారం ఆయన కాలనీవాసులకు మంచినీటిని బోరు ద్వారా సరఫరా చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సర్పంచ్ వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలియజేశారు.



మొగిలిచర్లలో కందిని పరిశీలిస్తున్న ఏఈఓ రవికుమార్

కందిపైరులో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

- ఇన్‌ఛార్జ్ ఏఈఓ బి.రవికుమార్

లింగసముద్రం: మండలంలో రైతులు సాగుచేసిన కందిపైరులో పురుగులు, తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల ఇన్‌ఛార్జ్ ఏఈఓ బి రవికుమార్ చెప్పారు. బుధవారం మొగిలిచర్ల, ఆర్‌ఆర్‌పాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందిలో ఆకుచుట్టు పురుగు, కాయతొలుచు పురుగు, మారుకమచ్చల పురుగు మరియు వెర్రితెగులు నివారణకు రైతులు వ్యవసాయశాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. అధికారుల సూచనల మేరకు సస్యరక్షణ చర్యలు చేపడితే పురుగులు, తెగుళ్ల నివారించబడి అధిక దిగుబడులు ఉంటాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుబ్బారావు, ఎంపిఈఓ రఘు తదితరులు పాల్గొన్నారు.

భూమిని ఆక్రమించటం అవాస్తవం

కందుకూరు : మహదేవపురం గ్రామ పరిధిలో కాకుమాని కోటేశ్వరరావుకి సంబంధించిన భూమిని తాను ఆక్రమించినట్లు చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని ఎంతోకాలంగా హద్ధురాళ్ళు, గట్లు లేకుండా ఉన్న భూమిని సర్వేయరు కొలతలు వేసి హద్దురాళ్లు పాతాకే తాను గట్లు ఏర్పాటు చేసుకున్నానని పట్టణంలోని సంతోష్‌నగర్ నివాసి దివి కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మహదేవపురం గ్రామ సర్వే నెం. 664/2లో 87 సెంట్లు, 664/6లో 1.05 సెంట్లు భూమి తనకు కలదని, పక్కనే భూమి ఉన్న కాకుమాని మాలకొండయ్య, ఆయన కుమారుడు కోటేశ్వరరావుల సమక్షంలోనే సర్వేయరు కొలతలు వేసి మొత్తం విస్తీర్ణం 5 ఎకరాల 33 సెంట్లుని ఎవరికి వారికి విభజించి హద్దురాళ్ళు వేసి ఆన్‌లైన్‌లో కూడా ఎక్కించారని ఆయన వివరించారు. అయితే వారి భూమిని నేను ఆక్రమించినట్లు అసత్య ప్రకటనలు చేస్తూ గట్లు ఏర్పాటుకి ప్రయత్నిస్తున్న తనను ఇబ్బందులకు గురిచేస్తూ వారంతా దౌర్జన్యంగా దాడికి వస్తున్నారని కోటేశ్వరరావు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
5
కందుకూరు
ప్రకాశం ● గురువారం 17 ఆగస్టు 2017
కందుకూరు | లింగసముద్రం | గుడ్లూరు | ఉలవపాడు | వలేటివారిపాలెం

ఉపాధ్యాయుల గైర్హాజరుపై ఎంఈఓ ఆగ్రహం

గుడ్లూరు: మండలంలోని అడవిరాజుపాలెం యుపి పాఠశాలలో పనిచేస్తున్న 7 గురు ఉపాధ్యాయులలో నలుగురు ఉపాధ్యాయులు గైర్హాజరు కావడంతో ఎంఈఓ సి కల్లయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఈఓ పాఠశాలను తనిఖీ చేయడానికి స్కూల్‌ను బుధవారం సందర్శించారు. పాఠశాలలో పనిచేస్తున్న 7గురు ఉపాధ్యాయులలో నలుగురు ఉపాధ్యాయులు సెలవు పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుసగా నాలుగు రోజులు ప్రభుత్వ సెలవులిచ్చినా 5వ రోజు కూడా సెలవు పెట్టి స్కూల్‌కు రాకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సగానికిపైగా ఉపాధ్యాయులు సెలవులు పెట్టరాదని ఆయన హెచ్చరించారు.

ప్రతి నీటిబొట్టునూ ఒడిసి పట్టాలి: ఎమ్మెల్యే పోతుల

వలేటివారిపాలెం: ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టేందుకు రైతులందరూ తమ పొలాలలో ఫారంఫాండ్ కుంటలను తవ్వించుకోవాలని కందుకూరు శాసనసభ్యులు పోతుల రామారావు తెలిపారు. మండలంలోని నూకవరం, పోకూరు గ్రామాలలో బుధవారం ఎమ్మెల్యే రామారావు పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. నూకవరంలో శాశ్విత మంచినీటి సమస్య పరిష్కారానికి లోకల్‌స్కీమ్స్ ఏర్పాటు చేయాలని ఆశాఖ అధికారులకు సూచించారు. ప్రతి ఇంటి ముందు ఇంకుడుగుంతలు తవ్వించుకో వాలన్నారు. రైతులు ఉద్యాన పంటలు సాగుచేసుకునేలా సంబంధిత అధికారులందరూ అవగాహన కల్పించాలన్నారు. స్మశానాలను త్వరితగతిన అభివృద్ధి చేయాలన్నారు. రైతులు తమ పొలాలలో నీటికుంటలు తవ్వించుకుంటే పంటలు బెట్టకు రాకుండా ఉండడమే కాకుండా దిగుబడులు కూడా


గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు

పెరుగుతాయన్నారు. ప్రభుత్వం రాయతీలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ రాయతీలను రైతుల దరికి చేరేలే చేర్చాల్సిన బాధ్యత అధికారులదేనని చెప్పారు. రైతులు సాధ్యమైనంత వరకు జామాయిల్ పంటను తగ్గించి ఉద్యానపంటలు సాగు చేసుకోవాలన్నారు. ఉపాధి కూలీలకు త్వరితగతిన బిల్లులు చెల్లించాలన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకున్నవారికి వెంటనే బిల్లులు చెల్లించాలని చెప్పారు. ఎన్టీఆర్ గృహాలు మంజూరై నిర్మాణ పనులు ప్రారంభించని ఇళ్ళను రద్దు చేయాలని చెప్పారు. ఇరిగేషన్ చెరువులకు వరద నీరు వచ్చే సప్లయ్‌ఛానళ్లను అభివృద్ధిచేయాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన, వెలుగు, వెటర్నరీ శాఖాధికారులందరూ సంయుక్తంగా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వ రాయితీలపై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, కందుకూరు మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ ఉప్పుటూరి నివాసులు, మండల టిడిపి నాయకులు ఘట్టమనేని సుబ్బారావు, పరిటాల భాస్కర్‌రావు, ఎంపిడిఓ విజయ్‌శేఖర్, తహసీల్దార్ ఎస్‌వి సుబ్బారావు, ఘట్టమనేని చెంచురామయ్య, ఇంటూరి యలమంద, మాదాల లక్ష్మీనరసింహం,బండారు సోమరాజు, ఎంపిటీసిలు పెరుగు రాధ, ఎండ్లూరి ఎస్తేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మామిడి మొక్కల సాగుకు లబ్ధిదారుల ఎంపిక

లింగసముద్రం: మండలంలోని పెదపవని గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సయ్యద్ నాయబ్ రసూల్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు మండల వెలుగు ఏపిఎం మదుసూ ధనరావు, పంచాయతీ కార్యదర్శి యు.సుబ్రమ ణ్యంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మామిడి మొక్కల పెంపకానికి గ్రామంలోని 15 లబ్దిదారులను ఎంపిక చేశారు. ఒక్కో రైతుకు ఎకరాకు 70 మొక్కలకు ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఏపిఎం మధుసూధనరావు చెప్పారు.ఈ మామిడి మొక్కల సంరక్షణకై మూడు సంవత్సరాలకు లక్షరూపాయలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని చెప్పారు. సర్పంచ్ నాయబ్‌రసూల్ మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న వెలుగు ఏపిఎం మధుసూధనరావు

గుడ్లూరులో వేధిస్తున్న ట్రాఫిక్ సమస్య

ఆక్రమణలతో కుంచించుకుపోయిన మెయిన్‌బజారు

గుడ్లూరు: ట్రాఫిక్ సమస్యతో గుడ్లూరు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుడ్లూరు మెయిన్‌బజారు ఇరుకుగా ఉండడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. చుట్టు పక్కల 20 గ్రా మాల ప్రజలు ప్రతి రోజూ వివిధ పనుల నిమిత్తం గుడ్లూరుకు రాకపోకలు సాగిస్తుంటారు. వ్యాపార సంస్థలన్నీ మెయిన్ బజారులోనే ఉండడం వలన రద్దీ ఎక్కువగా ఉంటుంది. మెయిన్‌బజారు ఆక్రమణలతో కుంచించుకు నిపోవడం వలన రెండు వాహనాలు ఎదురెదురు పడితే వెనుకున్న వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నాయి. బజారుకు ఇరువైపులా నివాసాలుఉన్న వారు తమ ఇళ్ళ ముందున్నస్థలాన్ని ఆక్రమించుకొని ముందుకొచ్చి దుకాణాలు కట్టడంతో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు అల్లాడిపో తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించడానికి 3 సంవత్సరాల క్రితం రెవిన్యూ అధికారులు చర్యలు చేపట్టినా రాజకీయ ఒత్తిళ్లతో ఆ కార్యక్రమం నిలిచిపోయింది. ఇక అప్పటి నుంచి దాని గురించి ఏ ఒక్కరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. ట్రాఫిక్ ఇబ్బందులు పడు తున్నామని ఎన్నిసార్లు నాయకులకు, అధికారు లకు తెలిపినా ఫలితం లేక పోయింది. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్ప టికైనా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఆక్రమణలు తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


పెంట్రాలలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఆర్డిఓ

విద్యార్థులకు మార్కులే కొలమానం కాదు...ప్రమాణాలే ముఖ్యం

● **ఆర్డిఓ మల్లిఖార్జున**

లింగసముద్రం: విద్యార్థులకు మార్కులు కొలమానం కాదని ప్రమాణాలే ముఖ్యమని కందుకూరు ఆర్డిఓ మల్లిఖార్జున్ చెప్పారు. మండలంలోని పెంట్రాల యుపి పాఠశాలను బుధవారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఇతర ఉపాధ్యాయులతో విద్యార్థుల ప్రావిణ్యాన్ని ఇతర అంశాల గురించి చర్చించారు. ఉత్తమ అర్హతలున్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను కాదని వేలు, లక్షలు వెచ్చించి ప్రవేటు పాఠశాలలకు తమ పిల్లలను తల్లిదండ్రులు పంపిస్తున్నారు. ఈ విషయాన్ని ఉపాధ్యా యులందరూ గుర్తించాలన్నారు.

ఈ సమస్యను పరిష్కరించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తగిన విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. విద్యార్థులు ఆడుకుంటూ పాడుకుంటూ చదువుకోవాలే గానీ వారిపై ఒత్తిడి పెంచకూడదన్నారు. మానసిక ఆందోళన చెందకుండా ఉండేలా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. అదే సమయంలో ఉపాధ్యాయుల సమయపాలనను వారి బోధనలను గమనిస్తుంటారని ఈ విషయంలో తగిన శ్రద్ధ చూపితే తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై నమ్మకముంచి పాఠశా లలకు తమ చిన్నారులను పంపిస్తారని తెలిపారు. ప్రతి నెలా పాఠశాలల్లో పెరెంట్స్ మీటింగ్‌లు పెట్టి విద్యార్థుల ప్రొగ్రె స్ గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు.

లింగసముద్రం పంచాయతీలో మంచినీటి సమస్యను పరిష్కరించండి

● **ఆర్డీవోకు విజ్ఞప్తి**

లింగసముద్రం: లింగసముద్రం పంచాయతీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని టిడిపి నాయకులు బట్టరుశెట్టి రాఘవ మరికొందరు కందుకూరు ఆర్డిఓ జి మల్లిఖార్జునరావుకు విజ్ఞప్తిచేశారు. బుధవారం ఆర్డిఓ మల్లిఖార్జునరావు లింగసముద్రం వచ్చిన సందర్భంగా రాఘవ తదితరులు ఎంపిడిఓ కార్యాలయం ఎదురుగా ఉన్న మంచినీటి ట్యాంకు వద్ద ఏర్పాటు చేసిన బోరును ఉపయోగించడం లేదని చెప్పారు. రాళ్ళపాడు-రోళ్లపాడు మంచినీరు సక్రమంగా రాననందున ఈ బోరును ఉపయోగించి ప్రజలకు నీరందించాలన్నారు.

అలాగే పంచాయతీలోని జంపాలవారిపాలెం ఎస్సీ కాలనీ సమీపంలో ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకు నుంచి నీరు రావడం లేదని ఈ ట్యాంకు వద్ద కూడా బోరు ఏర్పాటు చేశారని అయితే ఈ బోరు కూడా వినియోగంలో లేదన్నారు. ఈ బోరు ప్రభుత్వానిదా లేక ప్రవేటు వ్యక్తులదా అని నిర్ధా రించాలని వారు ఆర్డిఓను కోరారు. దీంతో ఆర్డిఓ మల్లిఖా ర్జునరావు ఒకటిరెండు రోజులలో బోరు వినియోగంలోకి తెచ్చి నీటిని సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రవిచంద్రకుమార్‌ను ఆదేశించారు.

సర్వే రికార్డులు తెప్పించండి మహాప్రభో!

● **యథేచ్ఛగా భూ ఆక్రమణలు**

● **పట్టించుకోని అధికారులు**

లింగసముద్రం: లింగసముద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గతంలో మాయమైన రెవిన్యూ రికార్డులను తెప్పించేందుకు అధికా రులు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో 20 రెవిన్యూ గ్రామాలుండగా వాటిలో 16 రెవిన్యూ గ్రామాలకు సంబంధించిన రికార్డులు ఒక్కో గ్రామంలో 10 నుంచి 50వరకు సర్వే నెంబర్లకు సంబంధించిన రికా ర్డులు కనిపించడం లేదు. 1987వ సంవత్సరంలో దివంగత ముఖ్య మంత్రి ఎన్టీ రామారావు మండలాల వ్యవస్థను ప్రవేశపె ట్టడంతో అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు తహసీల్దార్ కార్యాలయాలు కూడా మండలాల్లో ఏర్పాటు చేశారు. దీంతో రెవిన్యూ కార్యా లయానికి సంబంధించిన అన్ని రెవిన్యూ రికార్డులు తహసీల్దార్ కార్యా లయానికి చేరుకున్నాయి. మండలాల వ్యవస్థ ఏర్పడకముందు రెవిన్యూ రికార్డులు తాలూకా కేంద్రాలలోగానీ, తహసీల్దార్ కార్యాలయాల్లో ఉండేవి. అయితే మండలంలో తహసీల్దార్ కార్యాలయాల ఏర్పాట్ల అనంతరం రెవిన్యూ రికార్డుల భద్రత అనంతర కాలంలో కొరవడింది. దీంతో పలు గ్రామాల సర్వే రికార్డులు, ఎస్ఎల్ఆర్ రికార్డులు మాయమయ్యాయి. దీంతో అధికారులు సంబంధిత గ్రామాలకు సంబంధించిన రికార్డుల ఆధారంగా ప్రజలకు పనులు చేయాల్సి ఉంది. సుమారు 15, 20 సంవత్సరాల నుంచి ఈ రికార్డులు కనిపించడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

దీంతో ఎట్టకేలకు నాలుగేళ్ల క్రితం అప్పటి రెవెన్యూ అధికారులు రికార్డులు మాయమైన విషయాన్ని కలెక్టర్‌కు నివేదించారు. అయినప్పటికి అక్కడి నుంచి సరైన స్పందన లేకపోవడంతో గత ఏడాది మార్చి 18న అప్పటి తహసీల్దార్ జి కళ్యాణ్ కనిపిం చని రెవిన్యూ రికార్డుల జాబితాలను కలెక్టర్ కార్యాల యానికి పంపించి మాయమైన సర్వే రికార్డులతో పాటు ఎస్ఎల్ఆర్ రికార్డులను కూడా తిరిగి పంపిం చేందుకు చర్యలు తీసుకోవాలని నివేదించారు. అయితే మండలంలో ఇదే అదునుగా భావించిన కొందరు అక్రమార్కులు ఆయా గ్రామాలలో ప్రభుత్వ భూములు, పోరంబోకు భూములకు, రికార్డులలో లేని సర్వే నెంబర్లను ఆసరాగా తీసుకొని నకిలీ పాస్‌పుస్త కాలు సృష్టించి కొందరు రెవిన్యూ అధికారులకు మా మూళ్లు భారీస్థాయిలో ముట్టజెప్పి ఆన్‌లైన్ చేయిం చుకొని వాటికి బ్యాంకు రుణాలు సంపాదించి కోట్లాది రూపాయల రుణాలను పొందారు.

సర్వే రికార్డులు మాయమైన గ్రామాలు

మండలంలోని విశ్వనాథపురం, తూర్పురాజుపాలెం, మాలకొండరాయునిపాలెం, పెంట్రాల, చీమలపెంట, రాళ్ళపాడు, అన్నెబోయినపల్లి, ముత్యాలపాడు, లింగసముద్రం, గంగపాలెం, తిమ్మారెడ్డిపాలెం, వెంగళాపురం, జెఆర్ కండ్రిక గ్రామాలలో కొన్ని నంబర్ల సర్వే రికార్డులు కనిపించడం లేదు. వీటిలో విశ్వనాథపురం, మాలకొండరాయునిపాలెం, తిమ్మారెడ్డిపాలెం, వెంగళాపురం, జంగంరెడ్డి కండ్రిక గ్రామాలలో సుమారు 50కి పైగా సర్వే నెంబర్ల రికార్డులు కనిపించడం లేదు. ఆర్ఆర్‌పాలెం, విఆర్‌కోట, రాళ్లపాడు గ్రామాలలో ఎస్ఎల్ఆర్ రికార్డులు మాయమయ్యాయి. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మాయమైన రెవిన్యూ రికార్డుల స్థానంలో వాటి నకళ్ళను తెప్పించేందుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వేణుగోపాల స్వామి ఆలయంలో వనం-మనం

కొండపి: శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ రావెళ్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా మెక్కలు నాటారు. ఆలయ ప్రాంగణంలో బోరు వేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆలయంలో ప్రతి శుక్రవారం భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆలయ అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కట్టావారిపాలెం టీడీపీ నాయకుడు రావెళ్ల వెంకట రఘునాథ్‌బాబు, అర్చక స్వామి పరాంకుశం పార్థసారథి పాల్గొన్నారు.



పోలేరమ్మ తల్లి

వరలక్ష్మి పూజకు సర్వం సిద్ధం

జరుగుమల్లి : శ్రావణమాసం ఆఖరి శుక్రవారం వరలక్ష్మీ పూజలు భక్తులు చేసుకునేందుకు సకల ఏర్పాట్లు చేస్తున్నావని పోలేరమ్మ ఆలయ చైర్మన్ పావులూరి నాగేశ్వరరావు తెలిపారు. వరలక్ష్మీ వ్రతం రోజున లక్ష్మీదేవి బంగారు రూపునకు పూజ చేసుకోవాలని మహిళలు భావిస్తారని అందులో భాగంగానే శ్రీ పొలేరమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేస్తున్నామని భక్తులు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. వ్రతంలో పాల్గొనే భక్తులు అవసరమైన పూజ సామగ్రిని తమతో పాటు తెచ్చుకోవాలని ఈవో పీవీ అప్పారావు తెలిపారు.

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

జరుగుమల్లి : మధ్యాహ్న భోజనంలో మెనూ తప్పని సరిగా పాటించాలని ప్రధానోపాధ్యాయులకు ఎంఈవో నాగేంద్రవదన్ సూచించారు. బుధవారం చిరికూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనపథకాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్లు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు.

'స్వచ్ఛ' కార్యక్రమానికి తూట్లు

- కానరాని పారిశుధ్య చర్యలు
- ఎక్కడ చూసినా చెత్తకుప్పలే
- కాల్వల్లో కదలని మురుగు
- కంపుకొడుతున్న పల్లెలు
- రోగాలతో ఇబ్బందులు

సింగరాయకొండ రూరల్: స్వచ్ఛభారత్, స్వచ్ఛాంధ్రప్రదేశ్, దోమలపై దండయాత్ర, వారంలో ఒకరోజు డ్రై డే కార్యక్రమం ఏదైనా అంతిమ లక్ష్యం ఒకటే అందరి గమనం ఒకటే కానీ మాటల్లో చెప్పేంత`గా పాలకులు, అధికారులు చేతల్లో చూపలేకపోతున్నారు. పల్లెల్లో పారిశుధ్య లోపాన్ని చక్కదిద్దలేకపోతున్నారు. దీంతో ఏ పల్లె చూసినా చెత్తలమయే. పల్లెల్లోనూ, పట్టణాల్లో ఒకటే ఇబ్బంది. దోమల బెడదతో ప్రజలకు కంటి మీద కునుకులేకుండా పోతోంది. మరోపక్క చెత్తలు, కాల్వల్లో పేరుకుపోయిన మురుగుతో కంపుకొడుతోంది. ప్రస్తుత వానాకాలంలో గ్రామాల్లో ప్రతి ఇంటా ఎవరో ఒకరు రోగాలతో మంచం పడుతున్నారు. పారిశుధ్యం పూర్తిగా లోపించడంతో ప్రజలు వ్యాధులతో సతమతమవుతున్నారు. రక్షిత మంచినీరు అనేదే లేదు. కుళాయి ద్వారా వచ్చే నీరు బురద రంగుతో, చిన్నచిన్న పురుగులతో ఎలాంటి క్లోరినేషన్ చేయకుండానే పంపిణీ చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. మినరల్ నీటిని కొనే స్థోమత లేని వారు కుళాయి నీరు తాగి రోగాలు తెచ్చుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వచ్ఛ పేరుతో దేశాన్ని మార్చేద్దామని ప్రభుత్వాలు సంకల్పించినా స్థానిక పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా స్వచ్ఛ కార్యక్రమాలకు తూట్లు పొడుస్తున్నారు. వారోత్సవాలు మినహా పారిశుధ్య చర్యలు సక్రమంగా చేపట్టకపోవడంతో ఎక్కడికక్కడ చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. మరోపక్క గ్రామీణ రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. గోతులతో, రాళ్లుతేలి ప్రయాణికులు నరకం చూస్తున్నారు.



బింగినపల్లి కాలువలో పేరుకుపోయిన చెత్త



వ్యర్థాలతో నిండిన ముస్లిం కాలనీలోని కాలువ

గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించక చినుకు పడితే రహదారులు బురదమయమవుతున్నాయి. బింగినపల్లిలో రహదారి పక్కనే చెత్త డంపింగ్‌యార్డును తలపించేలా ఇక్కడ వీధులు నెలల తరబడి కాలువల్లో పూడిక తీయకపోవడంతో మురుగునీరు కదలక కంపుకొడుతోంది. ఒక్కోసారి రోడ్లపైకి రావడంతో స్థానికులు భరించలేకపోతున్నారు. ఇటీవల పడిన వర్షాలకు మరింత దుర్భరంగా మారింది. ప్లాస్టిక్ వ్యర్థాల వలన కాలువ పూడిపోవడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. కనుమళ్ళ గ్రామంలో పారిశుధ్యం క్షీణించింది. గ్రామంలో ఎక్కడ చూసినా చెత్తే. నెలల తరబడి కాలువల్లో పూడిక తీయకపోవడంతో దోమల మోత మోగుతోంది. గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పొడవునా చెత్త ఉండడంతో స్థానికులు ముక్కు మూసుకొని రాకపోకలు సాగిస్తున్నారు. సింగరాయకొండ నుంచి ఊళ్ళపాలెం వెళ్లే రహదారిలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయి ఆ వైపు వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిందే. పట్టణంలోని ప్రధానంగా ముస్లిం కాలనీలో డ్రైనేజీలు, వీధులన్నీ మురుగుతో నిండిపోతున్నాయి. దీంతో ఆ వీధి ప్రజలు రోగాల బారినపడుతున్నారు. ఇలా పలు గ్రామాల్లో పారిశుధ్యం పూర్తిగా లోపించింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుంది. అధికారులు స్పందించి పారిశుధ్య చర్యలు చేపట్టి, రోగాల నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

రేపు నరసింహస్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతం

సింగరాయకొండ రూరల్: పాత సింగరాయకొండలో దక్షిణ సింహాచలంగా పేరుగాంచిన శ్రీవరాహలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి యడ్లపల్లి బైరాగి చౌదరి ఆధ్వర్యంలో ఆఖరి శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామూహిక వరలక్ష్మీ వ్రతంలో మహిళా భక్తులు పాల్గొనాలంటే గురువారం సాయంత్రం వరకు వారి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పేరు నమోదు చేసుకున్న వారు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని ఆ వ్రతంలో పాల్గొనే మహిళలకు రవికలు, గాజులు అందజేస్తామన్నారు.

సీహెచ్‌సీని తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

కొండపి: కొండపిలోని సీహెచ్‌సీని, పెట్లూరు పీహెచ్‌సీని కందుకూరు డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.కృష్ణమూర్తి నాయక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వైద్యశాలలో అందుతున్న వసతులను తెలుసుకున్నారు. కొండపి సీహెచ్‌సీలో ఓపీ సంఖ్య పెంచాలని డా. శ్రీధర్‌కు సూచించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. కుటుంబ నియంత్రణ చికిత్సలు పెంచాలని సూచించారు. వైద్యశాలలో కాన్పుల సంఖ్య పెంచాలని కృష్ణమూర్తి వైద్యులకు సూచించారు.

అనంతరం పెట్లూరు వైద్యశాలను సందర్శించిన కృష్ణమూర్తి నాయక్ పరిశీలించి సూచనలు చేశారు. ట్యూబెక్టమీ ఆపరేషన్లు చేయాలని, బయోమెట్రిక్‌ను ఉపయోగించాలని వైద్యుడు కల్యాణ చక్రవర్తికి సూచించారు.



రోగులతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

ధరలు పెంచి అమ్మితే చర్యలు

ఎరువుల వ్యాపారులకు అధికారుల హెచ్చరిక

సింగరాయకొండ రూరల్: ఎరువుల ధరల విషయంలో రైతులకు స్వల్ప ఊరట లభించింది. జీఎస్టీ అమలులోకి వచ్చిన తరువాత ఎరువుల ధరలు కొద్దిగా తగ్గాయి. వస్తు సేవల పన్ను జీఎస్టీ అమలులోకి వచ్చిన తరువాత చాలా రకాల వస్తువుల ధరలు పెరిగిన విషయం తెలిసిందే. ఎరువుల ధరలు కూడా పెరుగుతాయని వార్తలు వచ్చాయి. ముందు ధరతో పోల్చితే జులై 1 తరువాత ఎరువుల ధరలు స్వల్పంగా తగ్గినట్లే చెప్పాలి. ధరలు తగ్గిన విషయాన్ని తెలియనీయకుండా ఎరువుల వ్యాపారులు పాత ధరలకే అమ్మకాలు కొనసాగిస్తున్నారు. విషయం తెల్సుకున్న అధికారుల ఆదేశాలతో తగ్గిన ధరలకు ఎరువులను విక్రయిస్తున్నారు. ధరలు పెంచి అమ్మకాలు చేసినట్లు ఫిర్యాదు అందితే చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఎరువుల రకాలను కంపెనీలను బట్టి కనిష్ఠంగా రూ.3, గరిష్ఠంగా రూ.80 వరకు తగ్గుదల కనిపించింది. ఎక్కువగా వినియోగించే యూరియా, డీఏపీ, పొటాష్ ధరలు కొద్దిమేర తగ్గాయి. యూరియా 50 కిలోల బస్తా రూ.298 ఉండగా, ప్రస్తుతం 295కి తగ్గింది. డీఏపీ బస్తా రూ.1092 నుంచి రూ.1081 తగ్గింది. జింక్ సల్ఫేట్ రూ.1122 నుంచి రూ.1107కు, పొటాష్ (ఎంవోపీ) రూ.577 నుంచి రూ.574 తగ్గాయి. గ్రోమర్ కాంప్లెక్స్‌ల ఎరువుల బస్తా రూ.1181 నుంచి రూ.1122 తగ్గింది. లిసింగిల్ సూపర్‌ఫాస్ట్ (ఎస్ఎస్‌సి) ధరలో ఎటువంటి మార్పు లేదు. జీఎస్టీ అమలులోకి వచ్చిన తరువాత ధరల ప్రకారం ఎరువులు విక్రయించాలని వ్యవసాయశాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. డీలర్ల వద్ద పాత ఎరువుల స్టాకు ఉంటే వాటిపై తగ్గిన ధరలను ముద్రించాలని చెప్పారు.

ధరలను గమనించాలి

ఎరువులను కొనుగోలు చేసేటప్పుడు రైతులు ధరలను గమనించాలి. దుకాణాల్లో ఎరువుల పట్టికల్లో ధరల వివరాలు ఉండేలా బోర్డులు ఏర్పాటు చేయాలి. కొనుగోలు చేసిన ఎరువులకు బిల్లులు పొందాలి. కొత్తపాత ధరలను సరిచేసుకోవాలి. ఎరువుల ధరలు కంపెనీలను బట్టి వేరువేరుగా ఉంటాయి. అదేవిధంగా డీలర్లు కచ్చితంగా కొత్త ధరలకు ఎరువులను విక్రయించాలి. పాత ధరలకు అధిక ధరలకు విక్రయిస్తే దుకాణదారులపై కఠిన చర్యలు తప్పవు. లైసెన్సును రద్దు చేస్తాం.

- జి.కిషోర్‌బాబు, వ్యవసాయ శాఖ అధికారి

ఆఖరి ముహూర్తం సందడి

కొండపి: శ్రావణ మాసంలో ఆఖరి ముహూర్తం బుధవారం కావడంతో సర్వత్రా సందడి నెలకొంది. కొండపిలో ఉదయం నుంచి జన సమ్మర్థం విపరీతంగా పెరిగింది. పెళ్లిళ్లు, ఇళ్లకు శంకుస్థాపనలు, శ్లాబు ముహూర్తాలు, ఆలయాల నిర్మాణాలు, ప్రతిష్ఠలు, ఇలా ఒకటేమిటి అన్ని శుభాలకు బుధవారమే చివరిరోజు కావడంతో జన సందడి నెలకొంది. షామియానాలు, కల్యాణ మండపాలు, బాజా భజంత్రీలు ఇలా అన్నింటికీ డిమాండ్ పెరిగింది. దీంతో శుభ కార్యక్రమాలు నిర్వహించుకునేవారు డిమాండ్‌ను బట్టి డబ్బులు చెల్లించలేక ఇబ్బందులు పడ్డారు. బస్సులు రద్దీగా నడిచాయి. ప్రైవేటు వాహనాలకు బాడుగలతో గిరాకీ పెరిగింది. దీంతో కొండపిలో వ్యాపారులు బిజీ అయ్యారు. పూలు, పండ్లు గిరాకీగా అమ్మాయి. శ్రావణ మేఘపు జల్లులు ఈమాసంలో ఆగకుండా అడపాదడపా కురుస్తున్నా శుభ కార్యక్రమాలు బిజీబిజీగా జరిగాయి.

ఆంధ్రజ్యోతి
13
కొండపి
ప్రకాశం ● గురువారం 17 ఆగస్టు 2017
కొండపి । టంగుటూరు । జరుగుమల్లి । సింగరాయకొండ । పొన్నలూరు । మర్రిపూడి

కార్మిక సంక్షేమ నిధులను పక్కదారి పట్టిస్తే ఊరుకోం

సింగ రాయకొండ: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ నిధులను పక్కదారి పట్టిస్తే ఊరుకోమని ఆదర్శ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం మండల నాయకులు ఎస్‌కె బాబు, కె వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ నిధులను ఉద్దానం కిడ్నీ బాధితుల కోసం కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం చంద్రన్న బీమాకు సైతం కార్మిక సంక్షేమ నిధుల నుంచి 234 కోట్లను తరలించిందని వారు ఆరోపించారు.

దిశ మారిన రైల్వే ఓవర్ బ్రిడ్జి

టంగుటూరు: టంగుటూరులో నిర్మించ తలపెట్టిన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కొందరు స్థానికుల అభ్యంతరంతో దిశ మారింది. పాటిమీద రైల్వే గేటు మార్గానికి మార్చాలన్న స్థానికుల సూచనతో ఇప్పుడు అటువైపుగా అధికారులు దృష్టి సారించారు. పాటిమీద గేటు వైపు రైల్వే ఓవర్ బ్రిడ్జి కాయమైతే ముందుగా ప్రతిపాదించిన మార్గంలోని రైల్వే గేటు కిందిగా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలని నిర్ణయించారు. ఆర్‌యూబీ ప్రతిపాదిత ప్రాం తంలో మట్టి పరీక్షలు ఇదివరకే జరగడంతో ఇప్పుడు పాటిమీద గేటు మార్గంలో ఆర్‌వోబీకి మట్టిపరీక్షలు చేస్తున్నారు.

టంగుటూరులో పట్టణ జనాభా నివాసాలు 90శాతం రైల్వే ట్రాక్‌కు తూర్పున ఉన్నాయి. ఊరంతా అటువైపే ఉంది. జాతీయ రహదారి, బస్టాండ్, వ్యాపార కూడళ్లు సమస్తం రైల్వే ట్రాక్‌కు పడమర వైపు ఉన్నాయి. ఊరి జనం ఇతర గ్రామాలకు వెళ్లాలంటే ఊరిలో నుండి రైల్వే ట్రాక్ మార్గంలో నడిబొడ్డున నిర్మించిన రైల్వేగేటు దాటి రాకపోకలు సాగించాల్సిందే. తూర్పు తీరగ్రామాల ప్రజలు ప్రధాన రోడ్డెక్కాలంటే రైలు గేటు దాటాల్సిందే. రైలు వచ్చే సమయంలో గేటు వేస్తారు. ఒక్కో సారి మూడు, నాలుగు రైళ్లు వరుసగా వస్తాయి. ఆసమయంలో అరగంట కూడా గేటు తీయడానికి అవకాశం ఉండదు. ఆ సమయంలో గేటుకు ఇరువైపులా వాహనాలు బారులుతీరుతాయి. గేటుకు పడమర వైపు చాలినంత స్థలం లేక వాహనాలు హైవే మీద ఆగుతాయి. వివిధ పనులపై వెళ్లే జనం రైలు వస్తుంది అన్న విషయం గమనించకుండానే గేటు వేసిన సమయంలో కూడా ట్రాక్ దాటుతూ రైలు ప్రమాదానికి గురవుతున్నారు. ఇక్కడ మృతి చెందిన వారు అనేక మంది ఉన్నారు. ఈ రైల్వే గేటు వద్ద ప్రమాదవశాత్తు



ఆర్వోబీ ప్రతిపాదిత పాటిమీద రైల్వేగేటు మార్గం

రైలు కింద పడి మనిషి చనిపోవడం అన్నది సాధారణ విషయంగా మారిపోయింది. ఈసమస్యలకు చెక్ పెట్టాలని స్థానికులు కొన్ని దశాబ్దాలుగా రైల్వే అధికారులకు మొరపెడుతూనే ఉన్నారు. ఈరైల్వే గేటు మార్గంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించి ప్రమాదాలు నివారించాలని ప్రజలు అనేక వినతులు అధికారులకు ఇస్తూ వచ్చారు. రైల్వే అధికారులు ఎట్టికేలకు టంగుటూరు ప్రజలపై కనికరం చూపారు. గత 5ఏళ్ల క్రితం రైల్వే గేటు మార్గంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే శాఖ అనుమతి తెలిపింది. ఇందుకు రైల్వే బడ్జెట్‌లో రూ.60 కోట్లు కేటాయింపు జరిగింది. సుమారు కిలోమీటరు దూరం ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే, ఆర్‌అండ్‌బీ అధికారులు రంగంలోకి దిగారు. పంచాయతీ కార్యాలయం సమీపంలోని మసీదు సెంటర్ నుంచి రైల్వే గేటు మీదుగా కొండపి రోడ్డులో కొనసాగి కామని వారి కుంట వరకు ఆర్‌వోబీ నిర్మాణానికి ప్రతిపాదనలు రైల్వే, ఆర్‌అండ్‌బీ శాఖలు సిద్ధం చేశాయి. ఈమార్గంలో మట్టి పరీక్షలు కూడా జరిగాయి.

స్థానికుల అభ్యంతరాలు

అధికారుల ప్రతిపాదిత మార్గంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తే ఊరికి తీవ్ర నష్టం జరుగుతుందన్న అంశాన్ని కొందరు ముందుకు తెచ్చారు. ఊరిలో ఉన్న ప్రధాన ఏకైక మార్గం ఇదేనని, ఈదారిలో ఆర్‌వోబీ నిర్మిస్తే ఊరిలోని ప్రధానమైన గుడులు, పంచాయతీ ఆస్తులు, ప్రవేట్ ఆస్తులకు తీవ్ర నష్టం జరుగుతుందని, ఊరి రూపురేఖలు మారుతాయని అభ్యంతరాలు చెప్పారు. ఇంతలో ప్రభుత్వం మారడంతో ప్రజాప్రతినిధుల ద్వారా అభ్యంతరాలను రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆర్‌వోబీ నిర్మాణాన్ని నిలిపివేయించారు. ప్రత్యామ్నాయంగా పాటిమీద గేటు వైపు నిర్మించాలని వారు సూచించారు.

ఆర్‌వోబీ, ఆర్‌యూబీలకు ప్రతిపాదనలు

పాటిమీద గేటు వైపు రైల్వే అధికారులు దృష్టి మరల్చారు. దీనికి తోడుగా పాతగా ఆర్‌వోబీ నిర్మించాలనుకున్న రైల్వేగేటు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించాలని రైల్వే అధికారులు నిర్ణయించారు. రైల్వే అండర్ బ్రిడ్జి మార్గంలో ఇది వరకే మట్టి పరీక్షలు చేశారు. ఈ మార్గంలో నిర్మించే ఆర్‌వోబీ హైవే నుంచి ఊరిలోని ఆర్‌అండ్‌బీ రోడ్డును కలిపే సర్వీస్ రోడ్డు మార్గాన పాటిమీద రైల్వే గేటు మీదుగా కొనసాగి పోతుల చెంచయ్య ఈస్ట్‌కాలనీ సమీపంగా ఆలకూరపాడు రోడ్డులో కలుస్తుంది. ఈమార్గంలో రైల్వే, ఆర్‌అండ్‌బీ భూములతోపాటు ప్రైవేటు భూములు కూడా ఉన్నాయి.

డీలాపడ్డ ఆర్‌వోబీ ప్రతిపాదనలు

స్థానికుల అభ్యంతరాలతో దిశ మార్చుకున్న ఆర్‌వోబీ ప్రతిపాదిత పనులు ప్రస్తుతం డీలా పడ్డాయి. రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాలతో దిశ మార్చిన అధికారులు పాటిమీద గేటు వైపు పనుల్లో అంతగా స్పీడు చేయడం లేదు. పాటిమీద గేటు నుంచి ఆలకూరపాడు రోడ్డు వరకు మార్గం ఖరారు చేయాలి. ఇందుకు ప్రభుత్వ, ప్రైవేటు స్థలం ఎంత ఉన్నదీ తేల్చాలి. ప్రైవేటు భూములకు పరిహారం ఎంత చెల్లించాలనే పనులు జరగలేదు.

ప్రతిపాదనలు సిద్ధం

పాటిమీద గేటు వైపు ఆర్‌వోబీకి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. ముందుగా అనుకున్న మార్గంలో రైల్వేగేటు వద్ద అండర్ బ్రిడ్జికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం. మొదటి ప్రతిపాదనకు తోడు పాటిమీద గేటు వైపు చేసే రెండవ ప్రతిపాదన పంపిస్తున్నాం. రైల్వే శాఖ అనుమతి వచ్చాకే నిర్మాణం జరుగుతుంది.

- పున్నారావు, ఏఈ, ఆర్‌అండ్‌బీ



నగదు బహుమతిని అందజేస్తున్న కృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి

విద్యతోనే వినయం

సింగరాయకొండ: విద్య వినయాన్ని నేర్పుతుందని, సమాజంలో ఎలా జీవించాలో తెలియజేస్తుందని పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున పేర్కొన్నారు. మండలంలోని పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబ రిచిన పగడం సాత్విక (తెలుగుమీడియం), గెడ్డం వెంకట సాయి (ఇంగ్లీష్‌మీడియం)లకు తన తండ్రి దివంగత కేశవరపు చినకోటి రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు పాఠశాల పూర్వ విద్యార్థి, వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి సహకారంతో ఒక్కో విద్యార్థికి రూ.5వేలు చొప్పున నగదు బహుమతిని అందజేశారు.

అలాగే పాఠశాల పూర్వవిద్యార్థి, ఎన్ఆర్ఐ బూర్ల కోటిరెడ్డి తన సోదరుడు బూర్ల మురళీధర్‌రెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు రూ.5వేలు చొప్పున నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యలో బాగా రాణించే సమాజంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేశవరపు క్రిష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ



పూజలు నిర్వహిస్తున్న ఎంపీపీ పద్మావతి దంపతులు

జరుగుమల్లి : కామేపల్లి గ్రామంలో బుధవారం శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ మహాగణపతి, శ్రీ ఈశ్వరమ్మ, శ్రీసిద్ధయ్య యంత్ర, విగ్రహ, ధ్వజ స్తంభ, కలశ ప్రతిష్ఠ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పోటు పద్మావతి పెదబాబు దంపతులు, ఏలూరి రాంబాబు దంపతులు, గంటా చిరంజీవి దంపతులు, ఆరికట్ల కార్తిక్ దంపతులతోపాటు, శ్రీ పోలేమ్మతల్లి దేవస్థాన చైర్మన్ పావులూరి నాగేశ్వరరావుతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం శాంతి కల్యాణం నిర్వహించారు. మధ్యాహ్నం గొట్టిపాటి రోశయ్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా బంగారమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

సింగరాయకొండ రూరల్: పాతసింగరాయకొండ పంచాయతీలో మూడు గ్రామాల మధ్య ఉన్న శ్రీ బంగారమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ బుధవారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కోనేరు నుంచి 508 బిందెలతో నీరు తెచ్చి స్నానం చేయించారు. అనంతరం వేదపండితుల నడుమ పంచామృతాభిషేకం, పంచమృత్తికస్నానం, జలస్నానం, యోగములు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి నవరత్న స్నానం చేయించి విగ్రహ ప్రతిష్ఠ చేశారు. అనంతరం జరిగిన అన్నదానంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. హోమ గుండంలో రెండు కొబ్బరి చిప్పలు మహిళలు వేశారు. మూడు గ్రామాల ప్రజలు ఈ విగ్రహ ప్రతిష్ఠను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

మంత్రిని తొలగించాలి

కొండపి: మార్కెటింగ్ శాఖ మంత్రి ఆది నారాయణరెడ్డి దళితులను అగౌరవ పరు స్తూ మాట్లాడటాన్ని కేవీపీఎస్ రాష్ట్ర కార్య దర్శి ఆంధ్ర మాల్యాద్రి ఖం డించారు. ఆయనను వెంటనే మంత్రి వర్గం నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయన మాటలకు నిరసనగా బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట కేవీపీఎస్ కార్యకర్తలు మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నియో జకవర్గ కార్యదర్శి వి.మోజెస్, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి కేజీ మస్తాన్, కేవీపీఎస్ నాయకులు ఏసుపోగు మోజెస్, పీవైఎల్ జిల్లా కార్యదర్శి నాగరాజు, సీఐటీయూ నాయకులు వందనం, రూబెన్, రాజు, మల్లెల చినపేతురు, డీబీఎంఎస్ అధ్యక్షుడు కోటయ్య పాల్గొన్నారు.

సింగరాయకొండ రూరల్: దళితులను అవమానిస్తూ మాట్లాడటాన్ని మాల మహానాడు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు అంబటి కొండలరావు మంగళవారం ప్రకటనలో ఖం డించారు. ఆదినారాయణరెడ్డిపై అట్రాసిటీ కేసుపెట్టాలని ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

చంద్రన్న బీమా నమోదుకు మరో అవకాశం

టంగుటూరు: చంద్రన్న బీమా పథకానికి అర్హులై ఉండి కూడా నేటికీ సభ్యత్వం చేయించుకోని వారిని చేర్చేందుకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఇందులో భాగంగా గ్రామాల్లో అర్హులందరినీ చంద్రన్న బీమాలో చేర్చేందుకు నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చంద్రన్న బీమాలో పేర్లు నమోదైన వారిలో ఇటీవల అనేక మంది సహజ, ప్రమాద మరణాల పొందిన సమయంలో వారి బాధిత కుటుంబాలకు ఇన్సూరెన్సు మొత్తాలు అందడం భరోసాగా నిలిచిన విషయం తెల్సిందే. పేదలు సహజ మరణాలు పొందిన సమయంలో దహన సంస్కారానికి రూ.5వేల తక్షణ సాయాన్ని పెద్ద ఎత్తున గ్రామాల్లో బీమా మిత్రలు అందజేయడం, చంద్రన్న బీమాపై పెద్ద ఎత్తున ప్రజల్లో అవగాహన కల్పించడంతో పథకంలో చేరేందుకు మరికొందరు పేదలు ముందుకు రావడంతో మరోసారి పథకంలో చేరేందుకు నమోదు ప్రక్రియను బుధవారం ప్రారంభించారు. అందుకోసం వెలగపూడిలో ట్రయల్ కార్యక్రమం నిర్వహించారు. పేదలందరినీ చంద్రన్న బీమాలో చేర్చడం ద్వారా కుటుంబ పెద్ద మృతి చెందిన సమయంలో ఆర్థిక భరోసాగా నిలుస్తుందన్నది ప్రభుత్వ భావన. ఆగస్టు 15 నుంచి అర్హులను చంద్రన్న బీమాలో చేర్చేందుకు రంగం సిద్ధం చేసింది. ఏవిధంగా గుర్తించాలి, వారి పూర్తి వివరాలు ఎలా నమోదు చేసుకోవాలి, అర్హులైన వారందరికీ అవకాశం కల్పించేందుకు ఏవిధంగా ముందుకు పోవాలి అన్న విషయాలను గుర్తుంచేందుకు డీఆర్‌డీఏ-వెలుగు అధికారులు ముందుగా ట్రయల్ వేయాలని నిర్ణయించారు. డీఆర్‌డీఏ డీపీఎం నరసింహారావు ఇదే పనిపై వచ్చారు. వీరు ఏపీఎం తూమాటి రాజారావును వెంటపెట్టుకొని వెలగపూడి చేరుకున్నారు. బీమామిత్ర సాయంతో పరజా సాధికార సర్వే రికార్డు వెంట పెట్టుకొని సర్వే చేశారు. ఊరిలోని కుటుంబాల నమోదు సీరియల్‌గా కొనసాగిందా, ఇప్పటికే నమోదయిన వారి ఆధార్, రేషన్‌కార్డు, సెల్ నెంబర్ అన్నీ కచ్చితంగా ఉన్నాయా తదితర విషయాలను పరిశీలించారు. ఇదే విధంగా జిల్లా అంతటా ట్రయల్ జరుపుతున్నట్లు తెలిసింది. ట్రయల్ ద్వారా నిర్ధారించి కొత్త పేర్లు నమోదు ఒకట్రెండు రోజుల్లో చేపడతారు. డ్వాక్రా గ్రూపుల గ్రామైక్య సంఘాల లీడర్ల ద్వారా ఈ నమోదు చేపట్టాలని అధికారులు భావిస్తున్నారు. సాధారణ మృతికి రూ.2లక్షలు చెల్లించేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుండడంతో ఈ పథకానికి మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.

ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు

కనిగిరి టౌన్ : హనుమంతునిపాడు మండలంలోని చినముప్పళ్ళపాడు హైస్కూలులో 10 వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు వైస్ ఎంపీపీ ఎం వెంకటరెడ్డి రూ 6 వేలు విలువ గల నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ ఏడాది కూడా 10వ తరగతిలో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీపీఎం శివారెడ్డి, సర్పంచ్ పిచ్చిరెడ్డి, హెచ్ఎం కె విజయలక్ష్మి, నారాయణ, లక్ష్మి, రాజశేఖర్, స్వప్న హిమబిందు, విజయలక్ష్మి, ధనలక్ష్మి, బాదుల్లా, విద్యార్థులు పాల్గొన్నారు.



టీచర్లను సన్మానించిన హెచ్ఎం, ఎస్ఎంసీ చైర్మన్

బదిలీ టీచర్లకు సన్మానం

కనిగిరి టౌన్ : చీర్లదిన్నె ఎంపీపీ పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఎంసీ చైర్మన్ ఓబులు మాట్లాడుతూ పిల్లలను బడిబాట పట్టించి వారి విద్యాభివృద్ధికి ఉపా. ధ్యాయులు మరింత కృషి చేయాలని కోరారు. బదిలీ అయిన ఉపాధ్యాయులు ప్రియదర్శిని, భారవమ్మ, రిహానాసుల్తానా, సుబ్బారావు మరింత మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో హైస్కూలు హెచ్ఎం ఆర్ శ్రీనివాసులు, మోహన్‌రెడ్డి, అన్నంగి కృష్ణ, జ్యోతి రాని, రవి, అన్నంగి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

సీఎస్‌పురం : మిట్టపాలెం శివారు ప్రాంతంలో పేకాడుతున్న ఐదుగురిని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ 6 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. ఏఎస్ఐ శ్రీనివాసులు జూదరులను అరెస్టు చేశారు.

తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

రాచర్ల : గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న తపాలా శాఖ ఉద్యోగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆల్ ఇండియా గ్రామీణ తపాలా శాఖ డివిజన్ అధ్యక్షుడు అబ్దుల్ ఆజాద్ ఖాన్ డిమాండ్‌చేశారు. సమస్యల పరిష్కారం కోసం బుధవారం నుంచి త తపాల ఉద్యోగులు సమ్మె చేపట్టారు. ఆజాద్‌ఖాన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కె.ఎలిజబెత్‌రాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆజాద్ మాట్లాడుతూ 7వ పే కమిషన్‌తో ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని, పే కమీషన్ మంజూరై రెండు సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న వారికి న్యాయం జరగలేదన్నారు. ప్రతి ఉద్యోగికీ రూ. 18 వేల వే తనం ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో గ్రామీణ డాక్ సేవకులు ఆర్.మల్లికార్జునరావు, ఎన్.సుబ్రమణ్యం, పూజల వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, నాయక్, రామాంజనేయులు, షేక్ భాషా, కె.కరుణాకర్, షేక్ అబ్దుల్‌ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు : డిమాండ్ల సాధన కోసం పోస్టల్ సిబ్బంది బుధవారం నుంచి నిరవధిక సమ్మెకు దిగారు.

సినిమాలు

కనిగిరి

శ్రీనివాస : జయ జానకి నాయక

ప్రమాదకర మలుపులు

నిత్యమూ ప్రమాదాలు : కానిరాని హెచ్చరిక బోర్డులు



పెద అలవలపాడు మలుపు వద్ద ఆటో, కారు ఢీ (ఫైల్)



పీసీపల్లిలో ప్రమాదకరమైన మలుపు

పీసీపల్లి : మండలంలోని మలుపులు ప్రమాదాలకు పిలుపులుగా తయారయ్యాయి. దీంతో ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయం పలువురిని వెంటాడుతోంది. పాలేరు మలుపు ఇప్పటికే చాలా ప్రమాదాలు జరిగాయి. అలవలపాడు నుంచి బొట్లగూడూరు రోడ్డులోని మారెళ్ళ చెరువు మలుపు వద్ద, పీసీపల్లి సబ్‌స్టేషన్ వద్ద, పెద వరిమడుగు, మెట్లవారిపాలెం మలుపులు అనేక ప్రమాదాలు జరిగాయి. పాలేరు వంతెన మలుపు వద్ద విహార యాత్రకు వెళ్లి వస్తున్న బస్సు బోల్తాపడడంతో 40 మందికి పైగా విద్యార్థులు గాయపడ్డారు. మారెళ్ళ చెరువు మలుపు వద్ద ద్విచక్రవాహనాలు అదుపు తప్పడంతో ఒకరు మృతి చెందాడు. అయిన ప్పటికీ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంలో సంబంధిత అధికారులు విఫలమయ్యారు.

దడ పుట్టిస్తున్న పాలేరు వంతెన

పాలేరు వంతెనకు చేరితేనే చాలామంది దడ పుడుతోంది. రోడ్డు నుంచి వంతెన ఎక్కే సమయంలో అధిక స్పీడ్‌తో వస్తున్న వాహనాలు మలుపులు గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నాయి. ఆ మలుపు వద్ద అదుపు తప్పిన జొన్నల లారీ వాగులో పడిపోయింది. ఆ సంఘటనలో డ్రైవర్, క్లీనర్‌కు గాయాలయ్యాయి.

తరువాత ఓ వాహనం వేగంగా వచ్చి పాలేరులో పడిపోయింది. అంతకుముందు పొన్నలూరు మండలానికి చెందిన ఓ యువకుడు అదుపుతప్పి బ్రిడ్జిపై నుంచి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో వాహనచోదకులు బెంబేలెత్తిపోతున్నారు. కాగా, బట్టుపల్లి నుంచి యేరువారిపల్లి వరకు 15 మలుపులు ఉన్నాయి. పెద ఇర్లపాడు నుంచి గుంటుపల్లి, లక్ష్మక్కపల్లికి వెళ్లే రూట్లో రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెరిగిపోయాయి. ఇప్పటికైనా అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు ముళ్ల పొదలు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి

లింగాలదిన్నె నరసింహారెడ్డి, పెద ఇర్లపాడు



మండలంలోని పలు మలుపులు మృత్యుమార్గాలుగా తయారయ్యాయి. అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వాహనచోదకులు మలుపులు గుర్తించలేకపోతున్నారు. ఇప్పటికే చాలామంది ప్రమాదాలకు గురయ్యారు. తక్షణం అధికారులు స్పందించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

బస్‌షెల్టర్లు లేక ఇక్కట్లు

చెట్లు, బడ్డీల కింద తలదాచుకుంటున్న ప్రయాణికులు



బస్సు షెల్టర్‌కు నోచుకోని చర్చి సెంటర్

కనిగిరి : కనిగిరి పరిసర ప్రాంతాల్లో బస్ షెల్టర్లు లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. నియోజకవర్గ కేంద్రంతో పాటు పట్టణ హోదా కలిగిన కనిగిరికి నిత్యమూ గ్రామాల ప్రజలు వివిధ పనులపై తరలి వస్తుంటారు. అయితే పట్టణంలోని వివిధ బస్టాండ్ కేంద్రాల్లో షెల్టర్లు లేకపోవడంతో ప్రజలు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తున్నారు. ప్రధానంగా చర్చి సెంటర్‌లో ఒంగోలు, పొదిలి, కంభం తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్సుల కోసం ఎదురు చూస్తుంటారు. అయితే ఈ సెంట ర్‌లో బస్‌షెల్టర్ లేకపోవడంతో చాలామంది ప్రయాణి కులు టీ స్టాల్స్ మాటున, చెట్ల కిందన ఉంటూ బస్సుల కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. వర్షాకాలంలో మరికొన్ని ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తోంది గార్లపేట బస్టాండ్‌లో బస్ షెల్టర్ పైకప్పు ఊడిపోయింది. ఈ రోడ్డుకు 20 గ్రామాల ప్రజలు బస్సుల కోసం ఎదురు చూస్తారు. పైకప్పు లేకపోవడంతో చాలామంది మహిళలు ఎండలోనే కాలం గడపాల్సి వస్తోంది. కంబం బస్టాండులో బస్‌షెల్టర్ ఆక్రమణలకు గురవ్వడంతో ప్రయాణికులకు నిలువ నీడ కరువైంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి బస్ షెల్టర్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి

బొగ్గరపు శ్రీలత, కౌన్సిలర్

పట్టణంలోని చర్చ్‌సెంటర్, గార్లపేట బస్టాండు, ఉప్పు రోడ్డు ప్రాంతాల్లో బస్‌షెల్టర్లు ఏర్పాటు చేయాలి. అందు కోసం అధికారులు స్పందించాలి. షెల్టర్లు లేకపోవ డంతో ప్రయాణికులు ఎం డకు ఎండుతూ, వానకు తడ స్తున్నారు. బస్సులు వేళలు పాటించకపోవడంతో గంటలు తరబడి రోడ్డు మార్జిన్‌లో వేచి ఉండాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.

రోడ్డు మార్జిన్లే దిక్కు

కె వెంకటేశ్వర్లు, టీచర్, కనిగిరి

బస్‌షెల్టర్లు లేకపోవడంతో చాలామంది బస్సుల కోసం రోడ్డు మార్జిన్లలోనే నిరీక్షించాల్సి వస్తోంది. మరికొందరు బంకులు, చెట్ల కింద కాలం గడుపుతున్నారు. వారి పక్కకు పోమ్మంటుండటం ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తోంది. నగర పంచాయతీ అధికారులు, దాతలు స్పందించి బస్‌షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

తహసీల్దార్ కిశోష్‌కుమార్ సేవలు స్ఫూర్తిదాయకం



తహసీల్దార్ కిశోర్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ నంబుల

కనిగిరి : తహసీల్దార్ కిషోర్‌కుమార్ సేవలు స్ఫూర్తిదాయకమని ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రం అందుకున్న తహసీల్దార్ కిషోర్‌కుమార్‌ను బుధవారం ఆయన కార్యాలయంలో సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నంబుల మాట్లాడుతూ కిషోర్‌కుమార్ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ఐ దర్మతేజ, వీఆర్వోలు సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు,బెంజిమెన్, జేమ్సు, గ్రామసహాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వ్యాఖ్యలు హేయం

కనిగిరి టౌన్ : దళితులను అవమానపరిచేలా మాట్లాడితే తగిన మూల్యం తప్పదని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆర్ స్వర్ణబాబు ఒక ప్రకటనలో హెచ్చరించారు. దళితులు శుభ్రంగా ఉండరని మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. దళితులకు శుభ్రత, పరిశుభ్రత గురించి చెప్పే మంత్రి నోరు శుభ్రం చేసుకోవాలని హితవు పలికారు. అత్యున్నత స్థాయిల్లో దళితులున్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు.

దాడి కేసులో నిందితుల అరెస్టు

పీసీపల్లి : గుదెవారిపాలెంకు చెందిన ఏనుగంటి లక్ష్మమ్మపై దాడిచేసిన నిందితులను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. లక్ష్మమ్మకు అదే గ్రామానికి చెందిన ఏనుగంటి వెంకటేశ్వర్లు బాకీ పడ్డాడు. ఈనెల 11న లక్ష్మమ్మ, వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్ళి తనకు ఇవ్వాల్సిన నగదు ఇవ్వమని అడుగగా వెంకటేశ్వర్లు భార్య చెన్నమ్మ కుమారులు శీను, వెంకటాద్రి లక్ష్మమ్మపై దాడిచేసి గాయపర్చారు. ఈ మేరకు నలుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చినట్టు ఎస్‌హెచ్‌వో షేక్ గౌస్‌బాషా తెలిపారు.

సమస్యల 'వరం'!

శంఖవరంలో మౌలిక సదుపాయాలు మృగ్యం : పట్టించుకోని యంత్రాంగం



మంచినీటి కోసం మహిళల పాట్లు

కనిగిరి : నగర పంచాయతీలోని శంఖవరం గ్రామం అభివృద్ధిపరంగా వెనుకబడివుంది. మౌలిక వసతులు కరువై ప్రజలు అల్లాడుతున్నారు. నగర పంచాయతీలో విలీనానికి ముందే ఆ గ్రామం బాగుండేదని పలువురు అంటున్నారు. పన్నులు పెరిగినా వసతలు మాత్రం కరువయ్యాయి. అంతర్గత రోడ్లు, తాగునీరు, మురుగు కాల్వ వ్యవస్థ తదితర సదుపాయాలు మెరుగుపడ లేదు. పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న ఆ గ్రామాన్ని నగర పంచాయతీ అధికారులు తమను పట్టించుకోవడం లేదు. ఐదేళ్ల కిందట కనిగిరి పట్టణంలో శంఖవరం పంచాయతీ విలీనమైంది. అప్పటి నుంచే గ్రామస్తులకు కష్టాలు మొదలయ్యాయి.

అంతర్గత రోడ్లు అధ్వానం : శంఖవరం, పాత శంఖవరం గ్రామాల్లో అంతర్గత రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారయ్యాయి. గ్రామాల్లో ప్రధాన రోడ్లు మినహా మిగతా రోడ్లు కాలుపెట్టడానికి వీలులేని పరిస్థితి నెలకొంది. శంఖవరానికి తూర్పుప్రాంతంలో ఉన్న వీధుల్లో మట్టిరోడ్లు మెరుగుపడలేదు. ఎస్సీ పాలెంలోనూ అదే పరిస్థితి నెలకొంది.మురుగు కాల్వలు లేకపోవడంతో ఇళ్లల్లోని మురుగు రోడ్లపై ప్రవహిస్తోంది. దీంతో దుర్గంధం వెదజల్లుతోంది. కాల్వల్లో పూడిక తొలగించకపోవడంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది.

నీటి కోసం అగచాట్లు : ప్రధానంగా తాగు, వాడుక నీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్యాంకర్లు నాలుగురోజులకు ఒకసారి రావడంతో ఈ దుస్థితి నెలకొంది. పరపతి గల మంచినీరు అందుతుంది. వేరే గత్యంతరం లేక శంఖవరం స్కూల్ వద్ద ఉన్న బోరు నీటినే చాలామంది వినియోగించుకుంటున్నారు. శివారు ప్రాంతాలకు మంచినీరు గగనమవుతోంది. సాగర్‌నీరు సైతం నాలుగురోజులకోసారి అందుతుండడంతో చాలామంది మంచినీటి క్యాన్ తెచ్చుకుంటున్నారు. నీరు కొనుక్కోలేని సామాన్యులు సతమతమవుతున్నారు.



మురుగు కాల్వలకు నోచుకోని శంఖవరం

గోతుల్లో నీరే గతి

- కె. లక్ష్మి, గృహిణి, శంఖవరం.



కొళాయిల కోసం 10 అడుగుల గోతులు తీసిన ఫలితం లేకపోయింది.పది రోజుకొకసారి కొళాయి నీరు వదిలిన గోతుల్లోకి దిగి నీటిని పట్టుకోవల్సి వస్తోంది. సాగర్‌నీరు వారానికోసారి రావడంతో మంచినీటి క్యాన్‌లను కొనుగోలు చేసుకోవల్సి వస్తోంది.

ఐదు రోజులకోసారి ట్యాంకర్లు

రత్తమ్మ, వ్యవసాయ కూలీ, శంఖవరం



భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో నీటికి నానా అగచాట్లు పడుతున్నాం. దుస్తులు ఉతకడానికి నీరులేక పోవడంతో నానా కష్టాలు పడుతున్నాం.వారానికి ఒకసారి దుస్తులు ఉతుకుతున్నాం. ట్యాంకర్లు రాకపోవడం.. కొళాయిల ద్వారా నీరురాకపోవటంతో అగచాట్లు పడుతున్నాం.

అంతర్గత రోడ్లు అధ్వానం

రత్తయ్య, గ్రామవాసి, శంఖవరం



శంఖవరంలో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. సీసీ రోడ్లు నిర్మించలేదు. మురుగు కాల్వల్లో పూడిక పేరుకుపోతున్నా, పట్టించుకునే నాథుడే లేడు. దోమలు పేరుకుపోయి విషజ్వరాలకు,వ్యాధులకు గురవుతున్నాం. పారిశుద్ధ్య సిబ్బంది వారానికోసారి మాత్రమే తమ ప్రాంతాలకు వస్తున్నారు.



విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్న ఎంపీటీసీ సభ్యులు

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

పామూరు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందజేశారు. జూనియర్ కళాశాలలో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో మోపాడు ఎంపీటీసీ గంగసాని లక్ష్మి, పుసేన్‌రెడ్డి తదితరులు వాటిని అందజేశారు. ప్రథమ బహుమతి కింద రూ 15 వేలు, రెండో బహుమతి కింద రూ 10 వేలు, మూడో బహుమతి రూ.5 వేలు అందజేశారు. విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేయడం ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ డీవీ మనోహర్, చప్పిడి రామయ్య, ప్రిన్సిపాల్ రంగపుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

200 మందికి నేత్ర పరీక్షలు



పీసీపల్లిలో మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

పీసీపల్లి : స్థానిక పంచాయతీ కార్యాలయంలో వైఎస్సార్ మెమోరియల్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎంవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత నేత్ర శిబిరం ఏర్పాటు చేశారు.నెల్లూరు మోడరన్ ఐ ఆస్పత్రి డాక్టర్లు 200 మందికి నేత్ర పరీక్షలు చేయ గా, 30 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. చిన్న వ్యాధులు ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో డాక్టర్లు భార్గవ్, శ్రీనివాసులు, వైసీపీ నాయకులు యర్రంరెడ్డి మోహన్‌రెడ్డి, దేవండ్ల బ్రహ్మయ్య, నాగయ్య, మాధవ, రాములు, ఓకే రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీపాలెం చర్చిలో

పామూరు : స్థానిక ఎస్సీపాలెం చర్చిలో నిర్వహించిన వైద్య శిబిరంలో నెల్లూరు నారాయణ ఆసుపత్రి డాక్టర్లు 73 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు.లెక్కల కృష్ణారెడ్డి చారిటబుల్ ట్రస్టు, జెడ్పీటీసీ సభ్యుడు పల్లాల నారపురెడ్డి సౌజన్యంతో బుధవారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. 40 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. ఈ సందర్భంగా నిర్వాకులు మాట్లాడుతూ ఏటా తమ ఛారిటబుల్ ట్రస్టు వైద్యశిబిరాలను నిర్వహిస్తోందన్నారు. శిబిరంలో రామకృష్ణ, నారాయణ వైద్యశాల డాక్టర్లు దినేష్, నాగార్జున, ప్రణతి పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

విద్యార్థుల రాస్తారోకో

పామూరు : కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు బుధవారం స్థానిక మమ్మీడాడీ సెంటర్‌లో రాస్తారోకో చేశారు. వ్యవసాయ విద్యలో బోగస్ డిగ్రీ దారులను రక్షించే జీవో 64ను రద్దు చేయాలని పట్టుబట్టారు. ఆ జీవో వల్ల ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ చేసిన విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందన్నారు. జీవో నంబరు16ను యథావిధిగా ఉంచాలని డిమాండ్ చేశారు. అంతవరకూ ఆందోళన చేస్తామన్నారు.

వెలుగు సీసీకి ప్రశంసాపత్రం



ప్రశంసాపత్రం అందుకుంటున్న వెలుగు సీసీ

పీసీపల్లి : ఉత్తమ సేవలు అందించిన వెలుగు సీసీ అలహరి గీతమ్మకు డీఆర్‌డీఏ పీడీ మురళి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. గ్రూపు సభ్యులకు రుణాలు మంజూరు చేయించడంలోను, వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడంలోనూ, సకాలంలో బకాయిలు వసూలు చేయడంలోనూ ఆమె కీలక పాత్ర పోషించారు. ఆమె సేవలకు గుర్తింపుగా స్వాతంత్య్ర దినోత్సవం రోజున ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేశారు.

ఆవోపా ఆధ్వర్యంలో విస్తృత సేవలు

కొమరోలు : ఆవోపా ఆధ్వర్యంలో పేద ఆర్యవైశ్యులకు వి స్తృత సేవలను, సహాయ సహకారాలను అందిస్తున్నట్లు గిద్దలూరు ఆవోపా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు తెలిపారు. స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య పేద మహిళలు 27 మందికి బుధవారం చీరలను పంపిణీ చేశారు. వీటిని జొన్నలగడ్డ సుబ్బారావు సహకారంతో అందించినట్లు ఆవోపా నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఆ వోపా నాయకులు వెంకటసుబ్బయ్య, శివపురం పీరయ్య, దే వాలయ అధ్యక్షుడు సముద్రాల బ్రహ్మయ్య, మరియాల శ్రీనివాసులు, సుబ్బయ్య పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు అభినందనలు

కొమరోలు : కొమరోలులోని ఎస్‌బీఎన్‌ఆర్‌ఎం ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో గత విద్యాసంవత్సరంలో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 10/10 గ్రేడ్ పాయింట్లు సాధించిన విద్యార్థులు ఎ.శివకుమార్‌రె డ్డి, పి.నాగశేషారెడ్డిలకు జిల్లా ఉత్తమ విద్యార్థులుగా అధికారులు ఎంపిక చేశారు. ఒంగోలులో మంత్రి నారాయణ, జిల్లాకలెక్టర్ వినయ్‌చంద్ చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లు, ట్యాబ్‌లను అందించారు. అలాగే బీసీ బాలుర వసతి గృహంలో ఉంటూ నాగశేషారెడ్డి, శివకుమార్‌రెడ్డిలు విద్యను అభ్యసించడంతో జిల్లా ఉత్తమ బీసీ సంక్షేమ శాఖ అ.ధికారిగా కొమరోలుకు చెందిన సంక్షేమ శాఖ అధికారి సోమశేఖర్‌కు కూడా అవార్డును పొందారు.

ఎన్టీఆర్ గృహం మంజూరు

చినగంజాం: ఇటీవల చినగంజాంలోని మాయాబజారులో ఇల్లు కాలిన బాలిగ బ్రహ్మయ్యకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎన్టీఆర్ గృహాన్ని మంజూరు చేశారు. బుధవారం మండల టీడీపీ అధ్యక్షుడు పొద వీరయ్య గృహ మంజూరు పత్రాన్ని బ్రహ్మయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని గ్రామీణ తపాల ఉద్యోగుల నిరవధిక సమ్మె

పర్చూరు: కమలేష్ చంద్ర కమిటీ సిఫార్స్ ప్రకారం జీతభత్యాలను పెంచటంతో పాటు ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని కోరుతూ గ్రామీణ తపాల ఉద్యోగులు బుధవారం నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం ప్రతినిధులు తేళ్ల రమేష్, పుసులూరి మోహన్‌రావు మాట్లాడుతూ ఇతర ఉద్యోగుల వలే జీడీఎస్‌లకు కూడా పింఛన్ మంజూరు చేయటంతోపాటు, పనివత్తిడి తగ్గించి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. తాము న్యాయపరంగా తలపెట్టిన సమ్మెకు భారత్ యూనియన్ కూడా మద్దతు తెలియజేయటం జరిగిందన్నారు.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి

చినగంజాం : మానసిక, శారీరక అంగవైకల్యం కలిగిన చిన్నారులు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఫిజియోథెరపిస్ట్ కె.చైతన్య అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో బుధవారం ఫిజియోథెరపీ కార్యక్రమం నిర్వహించారు. శారీరక, మానసిక, అంగవైకల్యం కలిగిన ఆరుగురు చిన్నారులకు ఫిజియోథెరపీ నిర్వహించి తల్లిదండ్రులకు పలు సూచనలు అందజేశారు. కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులకు ఇంటి దగ్గర క్రమం తప్పకుండా వ్యాయామం చేయిస్తూ పౌష్టికాహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌టీ టి.బాలకృష్ణ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆదినారాయణరెడ్డిపై కేసు నమోదు చేయాలి

ఇంకొల్లు : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై చేసిన వ్యాఖ్యలు తగవని ఆయనపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అంటరానితన నిర్మూలన పోరాట సమితి ఇంకొల్లు మండల అధ్యక్షుడు తలకాయల నాగార్జున బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దళితులు స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం కోల్పోవాల్సి వస్తుందన్నారు. అధికార అహంకారంతో మంత్రి దళితులను కించపరుస్తూ మాట్లాడటం సరికాదన్నారు.

నూరుశాతం మరుగుదొడ్లు పూర్తి చేయాలి

జడ్పీ సీఈవో బి.వి.సాయికుమారి

యద్దనపూడి : గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న మరుగుదొడ్ల నిర్మాణాలను ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని జడ్పీ సీఈవో బి.వి.సాయికుమారి అన్నారు. బుధవారం యద్దనపూడి మండల కార్యాలయాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఎన్ని గ్రామాల్లో మరుగుదొడ్లు పెండింగ్‌లో ఉన్నాయని కార్యదర్శులను అడిగారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీడీవో జాకీర్‌హుస్సేన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పనుల గురించి వివరాలు అడిగారు. ఆమె వెంట సూపరింటెండెంట్ రాంబాబు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

దళితులపై అనుచిత వ్యాఖ్యలు తగదు

పర్చూరు: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బొమ్మల సెంటర్‌లో బుధవారం ఏఎన్‌పీఎస్, కాంగ్రెస్ పార్టీ, సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులను అగౌరవపరిచే వ్యాఖ్యలు చేశారని విమర్శిస్తూ పార్టీకి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌పీఎస్ జిల్లా నాయకులు ఆంజనేయప్రసాద్, కూరాకుల ఇసాక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పులిపాటి రవి, సీపీఎం పార్టీ నాయకులు కె.ప్రభుదాసు, దళిత నాయకులు రోశయ్య తదితరులు పాల్గొన్నారు

హామీలను నెరవేర్చిన ఘనత టీడీపీదే

చినగంజాం : హామీలను నెరవేర్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని మండల పార్టీ అధ్యక్షుడు పొద వీరయ్య అన్నారు. స్థానిక మండల సముదాయం వద్ద గల శ్రీనిధి భవన్‌లో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి సయ్యద్‌అబ్దుల్‌కలాం ఆజాద్ అధ్యక్షతన బుధవారం మండల టీడీపీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నికలలో ప్రతిపక్ష నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో చంద్రబాబు నవ్యాంధ్రప్రదేశ్‌ను ముందంజలో నడిపిస్తున్నారని అన్నారు. తెలుగుదేశంపార్టీ కుటుంబం లాంటిదని, సమస్యలు ఉంటే అంతర్గతంగా చర్చించి పరిష్కరించుకోవాలని అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలలో ప్రతిపక్ష నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. జీవనాడిలాంటి పోలవరం ప్రాజెక్టును 2018 సంవత్సరం నాటికి పూర్తిచేయటమే ముఖ్యమంత్రి ల్యోమని అన్నారు. ఈ సమావేశంలో చినగంజాం, కడవకుదురు గ్రామసర్పంచ్‌లు కుంభా నాగమణి, కత్తి లాజరు, మోటుపల్లి ఎంపీటీసీ వి.సత్యనారాయణ, టీడీపీ నాయకులు టి.జయరావు, బీ.వీ.రమణారెడ్డి, దండుప్రోలు తిరుపతిరావు, పి.లక్ష్మీనారాయణ, నరహరి శ్రీనివాసరావు, కందుల విజయ్‌బాబు, మోటుమర్రి రామసుబ్బారావు, హుస్సేన్‌బాషా, రాయని చిన్నా, జిలానీ, శ్వర్రుపాలసుందరరావు, సీతయ్య, వి.వి.సుబ్బారావు, ఎం.ప్రసాద్, చల్లా వెంకట్రావు, ఉదయ్‌భాస్కర్, బి.మోహన్‌రావు, తొగరు దుర్గారావు, గోవిందు సుబ్బారావు, వడ్లమూడి వెంకయ్య, పి.శ్రీనివాసరావు, నరసింహరావు, తూమాటి శ్రీనివాసరావు, శేరు వెంకటేశ్వర్లు పలు గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా రోడ్ల మలుపులు

- దట్టంగా పెరిగిన చిల్లచెట్లు
- రాకపోకలకు ఆటంకాలు






మార్టూరు -రాజుగారిపాలెం రోడ్డులో మలుపు, కోనంకి-వలపర్ల రోడ్డులో మలుపు

మార్టూరు: మార్టూరు-రాజుగారిపాలెం, కోనంకి-వలపర్ల గ్రామాల మధ్య రోడ్ల మలుపులు ప్రమాదభరితంగా మారాయి. కొన్ని చోట్ల రోడ్డు మలుపులు ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితి. ముఖ్యంగా ఈ రోడ్డులో ఆటోలపైనే ప్రయాణికులు ఎక్కువగా ప్రయాణిస్తుంటారు. ఇక కంకరతో వెళ్లే టిప్పర్లు ఎక్కువగా తిరుగుతూ ఉంటాయి. కోనంకి-వలపర్ల రోడ్డులో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఇప్పటికే రెండు మలుపుల వద్ద ద్విచక్ర వాహనాలు, ఆటోలు, లారీలు ఢీకొని ప్రయాణికులు గాయపడిన ఘటనలు ఉన్నాయి. సింగిల్ రోడ్డు కావడం, ద్విచక్ర వాహనదారులు, ఆటోవాలాలు వేగంగా వెళ్లడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. మార్టూరు -రాజుగారిపాలెం రోడ్డులో కూడా అదే పరిస్థితి. ఇక రాత్రి సమయంలో మరింతగా ప్రమాదాలు పెరుగుతున్నాయి. రోడ్డు పక్కన చిల్లచెట్లు రోడ్డుపైకి వాలుతున్నాయి. దాంతో ఎదురుగా వచ్చే వాహనాల రాకపోకలకు కొంత ఆటంకం కలుగుతుంది. వాటిని తొలగిస్తే ప్రమాదాలను నివారించవచ్చు. ఇందుకు ఆయా గ్రామాల పంచాయతీలు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

రాత్రిళ్లు ఇబ్బందిగా ఉంది


కళ్లేపల్లి శ్రీనివాసరాజు, రాజుగారిపాలెం



రాత్రి సమయంలో ఎదురుగా వచ్చే ద్విచక్ర వాహనాలు సరిగ్గా కనబడకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు మలుపుల వద్ద చిల్లచెట్లను తొలగించాలి.

చాలా ప్రమాదాలు జరిగాయి

గోనుగుంట్ల మోహన్‌రావు, ద్వారకపాడు



రోడ్డు మలుపుల వద్ద చెట్ల కొమ్మలు కారణంగా చిన్నచిన్న ప్రమాదాలు చాలా జరిగాయి. రోడ్డుపైకి వచ్చిన చెట్ల కొమ్మలను నరికివేయించాలి.

పదోన్నతి పొందిన డీడీఏకు సన్మానం

పర్చూరు: పర్చూరు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఐ.మురళీ డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది కడపకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో బుధవారం ఆయనను వ్యవసాయ సబ్ డివిజన్‌లోని సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏవో కె.శివనాగప్రసాద్ మాట్లాడుతూ పర్చూరు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తూ అతి కొద్దికాలంలోనే ఏడీఏ నుంచి డీడీగా ఉన్నత స్థాయికి చేరటం హర్షణీయమన్నారు. అనంతరం సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్చూరు, ఇంకొల్లు, యద్దనపూడి, కారంచేడు ఏవోలు కె.శివనాగప్రసాద్, వీరగంధం కిరణ్, సుమతి, నక్కా ప్రవీణ, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఏడీఏగా కె.శివనాగప్రసాద్

పర్చూరు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న ఐ.మురళీ డీడీగా పదోన్నతిపై కడప బదిలీ కావటంతో పర్చూరు ఏవోగా విధులు నిర్వహిస్తున్న కె.శివనాగప్రసాద్‌కు ఇన్‌చార్జి ఏడీఏ బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయ శాఖ ఆదేశాలు అందాయి.



డీడీఏ మురళిని సన్మానిస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

గౌతు లచ్చన్నకు ఘననివాళి

మార్టూరు: మండలంలోని కోలలపూడిలో గౌడ కమ్యూనిటీ భవనంలో బుధవారం సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని కల్లు గీత



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కల్లుగీత సంఘం నాయకులు

సంఘం నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లు గీత సంఘం నాయకులు చేబ్రోలు వీరాస్వామి గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యోద్యమంలో పోరాటం చేసిన గౌత లచ్చన్న జీవితాన్ని యువకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యడవల్లి, యర్రా వెంకయ్య, గాలి శేషు, తాతా కృష్ణమూర్తి, దాసరి శ్రీనివాసరావు, అమరనేని సింగరయ్య, బలగాని శ్రీను, గాలి సాంబయ్య, రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

తిమ్మసముద్రం (నాగులుప్పలపాడు): తిమ్మసముద్రం తూర్పు ఎస్సీ కాలనీలోని ఎంపీ ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు బుధవారం నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. నాగేశ్వరరావు తన సొంత డబ్బులతో ఈ పుస్తకాలను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ప్రాన్సిస్, ఎస్ఎంసీ చైర్మన్ పున్నయ్య, అంగన్‌వాడీ కార్యకర్త అలేఖ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముడిపడని మాంసం మార్కెట్

■ రోడ్డు పక్కనే విక్రయాలు ■ కొనుగోలుదారులు, విక్రేతల ఇబ్బందులు



చీమకుర్తి : చీమకుర్తిలో మాంసం మార్కెట్ నిర్మాణ వ్యవహారం ఒక కొలిక్కిరాలేదు. దీంతో ఇటు విక్రేతలు, అటు కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్ల పక్కన అపరిశుభ్ర వాతావరణంలో విక్రయాలు జరుగుతుండటంతో వ్యాధులు ప్రబలే ప్రమాదం కూడా ఉంది. చీమకుర్తి మేజర్ పంచాయతీని ఐదేళ్ల క్రితం ప్రభుత్వం నగర పంచాయతీగా మార్చింది. ఆ తర్వాత పాలకవర్గం కూడా ఏర్పడింది. అయితే అందుకు తగిన విధంగా సౌకర్యాల కల్పన మాత్రం కరువైంది. నగర పంచాయతీ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండగా, ప్రభుత్వం నుంచి కూడా ఆశించిన స్థాయిలో నిధులు రాని పరిస్థితి నెలకొంది. దీంతో దాతల సాయంతో ఇటీవల కూరగాయల మార్కెట్‌ను నిర్మించగా, మాంసం మార్కెట్ అంశం ముడిపడలేదు. గతంలో నాయుడుపాలెం రోడ్డు వద్ద చేపలు, మాంసం విక్రయాలు జరిగేవి. అక్కడ ట్రాఫిక్‌కు ఇబ్బంది ఎదురవుతుండటంతో పోలీసులు ఆ ప్రాంతంలో మాంసం విక్రయాలను నిషేధించారు. దీంతో ప్రస్తుతం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సమీపంలోని కర్నూలురోడ్డు పక్కన మాంసం విక్రయాలు జరుగుతున్నాయి. ఆదివారం ఆ ప్రాంతం రద్దీగా ఉంటోంది. దీనికితోడు నిత్యం వేలాది వాహనాలు ఈ రోడ్డు నుంచి వెళ్తుంటాయి. దీంతో దుమ్ము అంతా మాంసంపై పడుతోంది. ఇక వర్షం కురిస్తే ఇటు విక్రేతలు, అటు కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మాంసం మార్కెట్ నిర్మాణంపై ఆరంభంలో పాలకవర్గం కొంత కసరత్తు చేసినప్పటికీ ఆ తర్వాత మిన్నకుండిపోయింది. ఓ స్వచ్ఛంద సంస్థ మాంసం మార్కెట్ నిర్మాణానికి ముందుకు వచ్చినా నేటికీ అది ముడిపడలేదు. ఇప్పటికైనా నగర పంచాయతీ పాలకవర్గం మాసం మార్కెట్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు పక్కన చాలా ఇబ్బందిగా ఉంది



మాంసం మార్కెట్ లేకపోవడంతో రోడ్ల పక్కన విక్రయించాల్సి వస్తోంది. ఇది చాలా ఇబ్బందిగా ఉంది. వర్షం వస్తే అనేక అవస్థలు పడుతున్నాం. పాలకవర్గం స్పందించి మార్కెట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.

వెంకటేష్, మాంసం వ్యాపారి

త్వరలో నిర్ణయం తీసుకుంటాం



మాంసం మార్కెట్ నిర్మాణంపై త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటాం. మార్కెట్ నిర్మాణానికి ఓ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చింది. దానికి అనుమతివ్వడమా లేక నగర పంచాయతీ నిధులతో నిర్మించడమా అన్నదాని పై కౌన్సిల్‌లో చర్చిస్తాం.

కొత్త్రపు రాఘవరావు, చైర్మన్



మామిడి చెట్లను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి గోపీచంద్

మామిడి తోటలను పరిశీలించిన ఏవో

చీమకుర్తి : బుధవాడలో మామిడి, సుబాబుల్ తోటలను మండల వ్యవసాయాధికారి కె.ఎన్. గోపీచంద్ బుధవారం పరిశీలించారు. మామిడి తోటలో జింక్, పొటాష్ లోపాలను గుర్తించారు. వీటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. సుబాబుల్ తోటలో ఎండుతెగులు ఆశించినట్లుగా గమనించారు. దీని నివారణకు 1లీట రు నీటికి 4 గ్రాముల బ్లైటాక్స్, 2గ్రాముల సాఫ్ పిచికారీ చేయాలన్నారు. జింక్, జిప్సం, బోరాన్‌ల వందశాతం సబ్సిడీతో ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పంట సాగులో మెళకువలు, తెగుళ్లు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

పోతవరం (నాగులుప్పలపాడు) : పరిసరాల పరిశుభ్రతతో అనేక రకాల వ్యాధుల నుంచి దూరంగా ఉండవచ్చని ఈవోఆర్‌డీ బి.వి. సుబ్బారావు తెలిపారు. బుధవారం పోతవరం గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నార్నె అంజయ్య, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు...



డా॥ ఆర్. లక్ష్మీ తులసి,
M.Tech, Ph.D.
Dean - Academics, QISCET, Ongole

క్విస్ కళాశాలలో డీన్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీమతి రావులపల్లి లక్ష్మీ తులసి గారికి కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ విభాగములో JNTUH నుండి డాక్టరేట్ పొందిన సందర్భముగా వారికి ఇవే మా శుభాకాంక్షలు...

పి.వి. సుబ్బారెడ్డి Assoc. Prof., CSE, QISCET, Ongole	టి. సునీత Assoc. Prof., CSE, QISCET, Ongole
టి. సునీతరాణి Assoc. Prof, CSE, QISCET, Ongole	కె. శ్రీనాథ్ Asst. Prof., IT, QISCET, Ongole
జి.యల్.వి. ప్రసాద్ Asst. Prof., IT, QISCET, Ongole	టి.వి.యస్. సుధీర్ Asst. Prof., CSE, QISCET, Ongole
పి. అనూష Asst. Prof., CSE, QISCET, Ongole	కె. కీర్తి Asst. Prof., CSE, QISCET, Ongole

యాదవులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

• యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు రామారావు డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న బొట్ల రామారావు

ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు) : రాష్ట్రంలోని యాదవులకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బొట్ల రామారావు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఉప్పుగుండూరులో జరిగిన యాదవ సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత యాదవుల సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. జిల్లాలో యాదవులకు ఎమ్మెల్సీ సీటు కేటాయిస్తానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నేటికీ అమలు చేయలేదన్నారు. కాపులను బీసీల్లో చేర్చేందుకు మంజునాథ్ కమిషన్ ఏర్పాటు చేయడం వలన యాదవులతోపాటు అన్ని బీసీ కులాల ప్రయోజనాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో మాదిరిగా బీసీలకు కులవృత్తుల ఆధారంగా నిధులు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొర్రెలు, మేకలు, పశువుల పెంపకందారులకు వ్యక్తిగత బీమాతోపాటు, పశువులకూ బీమా కల్పించి ఆ సొమ్మును ప్రభుత్వమే చెల్లించాలన్నారు. సమావేశంలో యాదవ సంఘం జిల్లా కార్యదర్శి దూడల అప్పారావు, ఒంగోలు నగర అధ్యక్షుడు తానికొండ సురేష్, మసిముక్కు భాస్కరరావు, యూత్ నాయకులు పిర్లా నాగరాజు, నారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా నగదు అందజేత

చీమకుర్తి : పట్టణ పరిధిలోని క్రిస్టియన్‌పాలెంకు చెందిన నాంగడ్ల రోశయ్య గుండెనొప్పితో మంగళవారం రాత్రి మృతి చెందారు. ఆయన భార్య మరోదకు చంద్రన్న బీమా కింద మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 5వేలను వార్డు కౌన్సిలర్ పాటిబండ్ల కోటయ్య, నాల్గో వార్డు ఇన్‌చార్జి తప్పెట సుబ్బయ్య బుధవారం అందజేశారు. మిగతా రూ. 25వేలు, వారి బ్యాంకు ఖాతాకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీమా మిత్ర సంధ్య, మెప్మా సిబ్బంది చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

మద్దిపాడు: మండలంలోని వెంకట్రాజుపాలెంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం గురువారం జరగనుంది. ఇందుకోసం నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. మండలంలోని ప్రజలంతా హాజరు కావాలని వారు కోరారు.

దివ్యాంగుల పాఠశాలను దత్తత తీసుకున్న ఎస్సై

చీమకుర్తి : పట్టణంలోని బధిరుల పాఠశాలను ఎస్సై గరికపాటి వెంకట చౌదరి దత్తత తీసుకున్నారు. పాఠశాలలో ఉన్న 75 దివ్యాంగుల్లో 25 మందికి బుధవారం తన సొంత డబ్బులతో యూనిఫాం అందజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ మాకినేని మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎస్సై సేవలను అభినందించారు. దివ్యాంగుల పాఠశాలను దత్తత తీసుకుని విద్యార్థుల సంరక్షణతోపాటు, మనం-మనం వంటి కార్యక్రమాలు నిర్వహించడం పోలీసు శాఖకే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి చలువాది రమేష్, డి. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేస్తున్న సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ చౌదరి తదితరులు

నేడు చావలి కృష్ణ సంస్మరణ సభ

ఒంగోలు కార్పొరేషన్ : యాదవ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ చావలి కృష్ణ సంస్మరణ సభ గురువారం ఉదయం 11 గంటలకు నెల్లూరు బస్టాండ్ సెంటర్‌లోని బాలకృష్ణ సినిమా థియేటర్‌లో జరుగుతుందని, యాదవ సంక్షేమ సంఘం ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సభకు చావలి కృష్ణ స్నేహితులు, అభిమానులు, యాదవ సామాజిక వర్గ నేతలు పాల్గొనాలని చావలి సురేష్ బాబు, కూకటి శ్రీధర్, పెయ్యల కృష్ణారావు, పల్నాటి నాగేశ్వరరావు కోరారు.

రైల్వేగేటు, ట్రాక్ మరమ్మతుల్లో జాప్యం


మరమ్మతుల కోసం గేట్‌ను మూసేసిన దృశ్యం


గేటు మూసేయడంతో దూరంగా వెళ్లి తిరిగి వస్తున్న ప్రజలు

కరవది దాని చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తప్పని అవస్థలు

ఒంగోలు రూరల్ : మండలంలోని కరవది రైల్వేగేటు, ట్రాక్ మరమ్మతులకు గురికావడంతో 9 గ్రామాల్లోని ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో వారు నానా అవస్థలు పడుతున్నారు. రైల్వేగేటు వారం రోజులు కింద చెడిపోవటంతో అధికారులు మరమ్మతులు ప్రారంభించారు. మరమ్మతులు జాప్యం కావడంతో రైల్వేగేటుకు తూర్పు వైపు గ్రామాలకు బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి. రాకపోకలకు మరో గేటు ఉన్నప్పటికీ ఆ గేటుకు చేరాలంటే వాగులో నుంచి బస్సులు, వాహనాలు ప్రయాణించాల్సి ఉన్నది. వారం రోజులు నుంచి కురుస్తున్న వర్షాలకు వాగు రోడ్డు బురదమయంగా మారింది. ప్రయాణించే పరిస్థితి లేదు. గుండాయిపాలెం, దేవరంపాడు, దేవరంపాడు ఎస్సీకాలనీ పంచాయతీ, బొద్దులూరిపాలెం, పాతపాడు, ఉలిచి, చేజర్ల, పానకాలపాలెం, కరవది గ్రామాల ప్రజలు ఒంగోలు చేరుకోవాలంటే పెద్ద సమస్య అయింది. ముఖ్యంగా గుండాయిపాలెం మత్స్యకారులు ఎక్కువగా సముద్రం నుంచి వచ్చే చేపలను ఒంగోలు తరలిస్తుంటారు. బస్సు రాకపోకలు లేకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. రైల్వే అధికారులు వెంటనే స్పందించి రైల్వేగేటు, ట్రాక్ మరమ్మతులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై రైల్వేస్టేషన్‌మాస్టర్‌ను వివరణ కోరగా ఇంకా మూడురోజుల సమయం పడుతుందని చెప్పారు. ప్రజలు సహకరించాలని కోరారు.

ముందుగా రోడ్డు సిద్ధం చేసి మరమ్మతులకు దిగితే బాగుండేది



శింగోతు మామయ్య

మరమ్మతులు చేయటానికి ముందు ఓ పక్కగా డైవర్షన్ ఏర్పాటు చేస్తే బాగుండేది. వర్షాలు కురవడంతో వారంరోజుల నుంచి గుండాయిపాలెం బస్సులు రాకపోకలు నిలిచిపోయాయి. పేదలందరూ ఒంగోలు వచ్చి చిన్నచిన్న వ్యాపారుల చేసుకొనే వారు ఉన్నారు. 9గ్రామాల ప్రలు ఇబ్బంది పడిపోతున్నారు. రైల్వేఉన్నతాధికారులు స్పందించి మరో రైల్వే గేటు రోడ్డును అభివృద్ధి చేయాలి.

వెంటనే మరమ్మతులు చేయాలి



మారుబోయిన నాగరాజు

కరవది రైల్వేగేటు మరమ్మతులు వెంటనే చేయాలి. అనంతరం ఆర్టీసీ బస్సులు పునరుద్దరించాలి. వర్షం పడడం వలన పాతపాడు బస్సు రావటం లేదు. కరవది వద్ద వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పాతపాడు మహిళలు ఆకుకూరలు బస్సులలో తీసుకొని ఇతర గ్రామాల్లో అమ్ముతుంటారు. బస్సులు సక్రమంగా తిరగకపోవడంతో వారి ఉపాధిపై దెబ్బపడింది.

త్వరలో ఒంగోలు రైల్వేస్టేషన్‌లో లిఫ్ట్

- ఎంపీ వైవీ సుబ్బారెడ్డి

ఒంగోలు కలెక్టరేట్ : ఒంగోలు రైల్వేస్టేషన్‌లో లిఫ్టు, ఎస్కలేటర్‌ను త్వరలో ఏర్పాటు చేస్తారని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం విజయవాడలో విజయవాడ సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ ధనుంజయ్‌ను ఎంపీ కలిశారు. ఈ సందర్భంగా లోక్‌సభ పరిధిలోని రైల్వేస్టేషన్లలో నెలకొన్న సమస్యలను డీఆర్‌ఎం దృష్టికి తీసుకెళ్లారు.

ఒంగోలును ఆదర్శ రైల్వేస్టేషన్‌గా ప్రకటించినా ఇంత వరకు సౌకర్యాలు అమలు చేయలేదన్నారు. సమస్యలపై స్పందించాలని ఆయన కోరారు. స్పందించిన రైల్వే మంత్రి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎంపీ తెలిపారు.

సినిమా గైడ్

థియేటర్ --- సినిమా

సత్యం --- ఫిదా

రత్నమహల్---లై

గోపి ---జయజానకి నాయక

సాయిసరోజ్ -- లై

తులసీరాం --- జయ జానకి నాయక

జయరాం ---దువ్వాడ జగన్నాథం

గోరంట్ల సినిమాస్ స్క్రీన్స్‌లలో----

నక్షత్రం, గౌతమ్‌నంద, లై, జయజానకి నాయక, టాయ్‌లెట్, నేనే రాజు నేనేమంత్రి,

బొమ్మరిల్లులో నిత్యావసర వస్తువుల అందజేత

ఒంగోలు కలెక్టరేట్ : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న 108వ జయంతి వేడుకలు బుధవారం గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలోని బొమ్మరిల్లు అనాథ ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బలగాని ఆంజనేయులు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌతు లచ్చన్న జీవిత చరిత్రను వివరించారు. అనంతరం బొమ్మరిల్లులోని అనాథ పిల్లలకు సబ్బులు, టూత్ పేస్టులు, కొబ్బరినూనె, బిస్కెట్ ప్యాకెట్లు తదితర రకాల వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రచార కార్యదర్శి కర్పూరపు అనిల్ కుమార్, కీర్తి శాయన్న, బలగాని శ్రీనివాసరావు, ఎం. చిరంజీవి, కె. శ్రీను, పోగోలు చింతయ్య, వెంకటేష్, బలగాని నారాయణ, బలగాని వెంకటేశ్వరరావు, రాజులపాటి సాయిబాబు, హనుమంతరావు పాల్గొన్నారు.


నిత్యావసర వస్తువులను అందజేస్తున్న గౌడసంక్షేమ సంఘసభ్యులు

రాజీవ్‌గృహ కల్ప కాలనీకి గస్తీ

ఒంగోలు క్రైం : రాజీవ్ గృహ కల్ప కాలనీకి పోలీసు గస్తీ ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ జి.శ్రీనివాసరావు చెప్పారు. ఇటీవల వరుస దొంగతనాలు ఆ కాలనీలో జరగడంతో కాలనీ వాసులు వై.రమేష్, జి.వి.రెడ్డి, బుజ్జి ఆధ్వర్యంలో బుధవారం డీఎస్పీని కలిసి పరిస్థితిని వివరించారు. దీంతో వెంటనే పోలీసు గస్తీ ఏర్పాటు చేయాలిందిగా డీఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

ట్రెజరీ డీడీకి అభినందనలు


లక్ష్మీకుమారికి బొకే ఇస్తున్న ట్రెజరీ ఉద్యోగులు

ఒంగోలు కలెక్టరేట్ : రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డాక్టర్ పి. నారాయణ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రాన్ని అందుకున్న ట్రెజరీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆకుల లక్ష్మీకుమారిని పలువురు అభినందించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆల్‌ఫ్రెడ్, జిల్లా కార్యదర్శి విశ్వరూపాచారిలు ఆమెకు బొకే ఇచ్చి అభినందించారు.

గాయపడిన ఆర్టీసీ కండక్టర్ మృతి

ఒంగోలు క్రైం : అదుపు తప్పి మోటారు సైకిల్‌పై ప్రయాణిస్తున్న ఆర్టీసీ కండెక్టర్ దిడ్ల మల్లిఖార్జునరావు(32) మృతి చెందాడు. మంగళవారం మల్లిఖార్జునరావు అతని స్నేహితుడు మోటారు సైకిల్‌పై పేర్నమిట్ట నుంచి ఒంగోలు వస్తుండగా మోటారు సైకిల్ అదుపు తప్పింది. దీంతో తీవ్రంగా గాయపడిన మల్లిఖార్జునరావును ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగానే ఉండడంతో బుధవారం రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రిని అరెస్టు చేయాలి

ఒంగోలు కలెక్టరేట్ : దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి విజేంద్ర బహుజన్ డిమాండ్ చేశారు. మహాసభ ఆద్వర్యంలో మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ స్థానిక ఈమనిపాలెంలోని మహాసభ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వద్ద ఉన్న అంబేద్కర్‌విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాకం జాన్‌పాల్, అల్లాడి శ్యామ్‌బాబు, సిహెచ్. సంగీతరావు, దాసరి కోటేశ్వరరావు, బత్తుల మరియమ్మ, జిలకర పున్నయ్య, డి. శ్రీనివాసరావు, పెయ్యల తిరుపతిస్వామి, దొడ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాలమహాసభ ఆద్వర్యంలో..

మాలమహాసభ ఆద్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి దుగ్గిరాల వంశీ వివేక్, తేళ్ళ సాంసన్, మన్నం కృపారావు, కె. సాయిరాం, కె. సునీల్, చప్పిడి వివేక్‌బాబు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్నదళితులు